RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

సోమవారం 04.03.2024 | సంపుటి : 10 సంచిక : 234 | పేజీలు : 12 వెల: రూ.4/-

Follow :

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర పెరగాలి

పార్ట్‌టైమ్ రాజకీయ నాయకుల వల్లే మన ప్రభ తగ్గుతూ వచ్చింది

ఒకప్పుడు దేశ రాజకీయాలను శాసించిన మన మహనీయులు

'గవర్నర్‌పేట్ టు గవర్నర్ హౌస్' పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్

హైదరాబాద్(జనంసాక్షి): జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర తగ్గిపోతోం దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పార్ట్ టైమ్ రాజకీయ నాయకులు రావడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని అభిప్రాయపడ్డారు. తమిళనాడు మాజీ గవర్నర్, మాజీ డీజీపీ పీఎస్ రామ్మోహన్ రావు రచించిన 'గవర్నర్‌పేట్ టు గవర్నర్ హౌస్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ పుస్త కం పొలిటికల్ సస్పెన్స్ థ్రిల్లర్ అవుతుందని భావిస్తున్నట్టు చెప్పారు." జాతీయ రాజకీయా ల్లో తెలుగువారి పాత్ర కాలక్రమేణా తగ్గుతూ వస్తోంది. ఇది అందరం నిశితంగా గమనిం చాల్సిన అంశం. నాడు సంజీవరెడ్డి, పీవీ నరసింహారావు, ఎన్టీఆర్ జాతీయ రాజకీ యాలను శాసించారు. ఇది తెలుగువారిగా మనందరికీ గర్వకారణం. ఆ తరం తర్వాత మళ్లీ జైపాల్‌రెడ్డి, వెంకయ్యనాయుడు ఒక స్థాయి వరకు నిలబెట్టే ప్రయత్నం చేశారు. ఎప్పుడైనా దిల్లీకి వెళ్తే .. ఎవరిని కలవాలో, ఎవరు మనవాళ్లు ఉన్నారో తెలియని పరి స్థితి. మన ప్రాంతానికి సంబంధించిన అంశాన్ని జాతీయ స్థాయిలో ప్రస్తావించాలన్నా మాట్లాడే నేతలే కనిపించడంలేదు. రాను రాను.. ఇది మన గుర్తింపు, గౌరవానికి సం బంధించిన అంశంగా మారుతుందేమో. ఫుల్ టైమ్ రాజకీయ నేతలు లేకపోవడమో.. పార్ట్‌టైమ్ పాలిటిక్స్, ఫుల్‌టైమ్ బిజి నెస్ చేసే వాళ్లు రాజకీ యాల్లోకి రావడం వల్ల జరుగుతుందో తెలియదు.

మిగతా 2లో..

'గవర్నర్‌పేట్ టు గవర్నర్ హౌస్' పుస్తకావిష్కరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

కాళేశ్వరంపై కమిటీ

రాష్ట్ర విజ్ఞప్తి మేరకు ఏర్పాటు చేసిన ఎన్‌డీఎస్‌ఏ

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్లు, నిర్మాణాల అధ్యయనం

- నేతృత్వం వహించనున్న కేంద్ర జల సంఘం మాజీ చైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్
- సభ్యులుగా మరో ఐదుగురు..నాలుగు నెలల్లో నివేదిక
- నీళ్ళు నింపాలనడం బాధ్యతారాహిత్యం: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్(జనంసాక్షి): మేడిగడ్డ సహా అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి, అధ్యయనం చేయడంతో పాటు పగుళ్లకు కారణాలు విశ్లేషించి, తగిన సిఫార్సులు చేసేందుకు జాతీయ డ్యాం సేఫ్టీ అథారిటీ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి కేంద్ర జల సంఘం మాజీ ఛైర్మన్ చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వం వహించనున్నారు. ఈ కమిటీని ఏర్పాటు చేస్తూ ఎన్‌డీఎస్‌ఏ ఆదేశాలు జారీ చేసింది. కమిటీలో మరో ఐదుగురిని సభ్యులుగా నియమించారు. సెంట్రల్ సాయిల్ అండ్ రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త యూసీ విద్యార్థి, సెంట్రల్ వాటర్ అండ్ పవర్

రీసెర్చ్ స్టేషన్ శాస్త్రవేత్త ఆర్ పాటిల్, కేంద్ర జల సంఘం డైరెక్టర్లు శివ కుమార్‌శర్మ, రాహుల్‌కుమార్ సింగ్ ఉన్నారు. ఎన్‌డీఎస్‌ఏ టెక్నికల్ డైరెక్టర్ అమితాబ్ మీనా కమిటీ సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు. మూడు ఆనకట్టలకు సంబంధించిన డిజైన్లు, నిర్మాణం పై సమగ్ర అధ్యయనం, తనిఖీల కోసం రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఎన్‌డీఎస్‌ఏ కమిటీని ఏర్పాటు చేసింది. మేడిగడ్డ, అన్నారం సుందిళ్ల ఆనకట్టలను సందర్శించి

మిగతా 2లో..

కులగణన చేయకపోవడం వల్లే నిరుద్యోగం పెరిగింది

73% ఉన్న బలహీన వర్గాలను నిర్లక్ష్యం చేస్తున్నారు

సీబీఐ, ఈడీ సంస్థలతో విపక్షాలకు బెదిరింపులు

కేంద్రంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫైర్

పట్నాలో 'ఇండియా' లోక్‌సభ ఎన్నికల శంఖారావం

పట్నా(జనంసాక్షి): కేంద్రంలో భాజపాను ఎదుర్కొనేందుకు ప్రయత్నిస్తోన్న విపక్షాల కూటమి 'ఇండియా' లోక్‌సభ ఎన్నికల శంఖారావం పూరించింది. బిహార్ రాజధాని పట్నాలో జరిగిన భారీ బహిరంగ సభకు విపక్ష పార్టీలకు చెందిన అగ్రనేతలు హాజరయ్యారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వీ, సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరి, సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజాతో సహా పలువురు భాగస్వామ్య పక్షాలకు చెందిన నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వంతోపాటు బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. భారత్ జోడో న్యాయ్ యాత్రకు విరామం ఇచ్చి పట్నా సభకు హాజరైన రాహుల్ గాంధీ పదిహేను నిమిషాల పాటు ప్రసంగించారు. కేవలం ఇద్దరు, ముగ్గురు సంపన్నుల కోసమే మోదీ ప్రభుత్వం పనిచే స్తోందని ఆరోపించిన ఆయన.. దేశ జనాభాలో 73 శాతం ఉన్న దళితులు, వెనకబడిన తరగతుల వారిని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడుతూ.. నీతీశ్ కుమార్ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆర్జేడీ నేత తేజస్వీపై ప్రశంసలు గుప్పించారు. ఉపముఖ్యమంత్రిగా ఉన్న 17

మిగతా 2లో..

పట్నా భారీ బహిరంగ సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఇండియా కూటమి నేతలు

త్వరలో 'కల్లుబార్లు'

ఏర్పాటు దిశగా రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణ : మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్(జనంసాక్షి): నేటికాలంలో అన్ని రకాల వ్యాపారాల తీరు మారుతోందని, వాటితో పాటు గీత కార్మికుల కులవృత్తిని ఆధునీకరించుకునే అవసరం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో "కల్లు బార్లు" ఏర్పాటు చేసుకునే దిశగా కార్యాచరణ రూపొందిస్తున్నామని, ప్రకృతిపరంగా వచ్చే పానీయాన్ని కల్తీ లేకుండా గౌరవప్రదంగా అమ్మే విధంగా చర్యలు చేపడతామన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి గౌడ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికి 90 రోజులైందని, ఇప్పటికే ఆరు గ్యారంటీలను అమలు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 20 కోట్ల మంది మహిళలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయణం చేశారన్నారు. ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే, కేంద్రంలోనూ మన రాష్ట్రం నుంచి పార్లమెంట్ సభ్యులు ఉండాల్సిన అవసరం ఉందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ

చంద్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ పాలనలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వివక్షకు గురయ్యిందని, జిల్లాలో పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని పేర్కొన్నారు. నేటికాలంలో అన్ని రకాల వ్యాపారాల తీరు మారుతోంది. వాటితో పాటు గీత కార్మికుల కులవృత్తిని ఆధునీకరించుకునే అవసరం ఉంది. రాబోయే రోజుల్లో "కల్లు బార్లు" ఏర్పాటు చేసుకునే దిశగా కార్యచరణ రూపొందిస్తున్నాము. ప్రకృతి పరంగా వచ్చే పానీయంను కల్తీ లేకుండా గౌరవప్రదంగా అమ్మే విధంగా

మిగతా 2లో..

పిల్లలు ఒత్తిడి వల్లే డ్రగ్స్‌కు బానిసవుతున్నారు

టీఎస్ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య

పాన్‌షాప్‌లో కూడా డ్రగ్స్ దొరికే పరిస్థితిరావడం ఆందోళనకరమని వ్యాఖ్య



హైదరాబాద్(జనంసాక్షి): తల్లిదండ్రులు తమ పిల్లలను ఇతరులతో పోల్చవద్దని, అలా చేయడం వల్ల వారు ఒత్తిడికి గురవుతున్నారని టీఎస్ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య అన్నారు. ఆ ఒత్తిడితోనే చాలా మంది మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నట్లు తెలిపారు. అది క్రమంగా వారిని డ్రగ్స్‌కు బానిసలుగా మారుస్తోందని చెప్పారు. డ్రగ్స్ ఫ్రీ హైదరాబాద్ పేరుతో యాంటీ నార్కోటిక్స్ ఫోరం, హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ హైదరాబాద్ పోలీసులు నిర్వహించిన సదస్సులో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సైబరాబాద్‌రాచకొండ కమిషనర్లు, టీఎస్ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రతినిధులు, తల్లిదండ్రులు, పలు విద్యాసంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మిగతా 2లో..

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

13 నుంచి 14 ఎంపీ సీట్లు గెలవడం ఖాయం : మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో 13 నుంచి 14 సీట్లు గెలవడం ఖాయమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శాసనసభ ఎన్నికల్లో నల్గొండ జిల్లాలో ఏ విధంగా అయితే 50 వేల మెజార్టీ ఇచ్చి ప్రజలు గెలిపించారో, ఇప్పుడూ అదే విధంగా ఎంపీ ఎన్నికల్లో కూడా భారీ మెజారిటీ ఇచ్చి గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మెజారిటీ దేశంలోనే భారీ మెజారిటీ ఉండేలా చూడాలని కోరారు. నల్గొండ పర్యటనలో భాగంగా కనగల్ మండలంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి

మిగతా 2లో..

సీఎం రేవంత్‌రెడ్డితో 'తెల్లం' మళ్లీ భేటీ

కుటుంబసమేతంగా కలిసిన భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే

కేసీఆర్ వద్దని ఆదేశించిన సీఎంను కలవడంపై సర్వత్రా చర్చలు

భద్రాచలం (జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ని కలవడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన సీఎంను కలిశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా

మిగతా 2లో..

ఉద్యమ స్ఫూర్తితో

ఉద్యమ జర్నలిస్టుల సంఘం ముందుకు..

యువ జర్నలిస్టులతో కలిసి హక్కులు, సంక్షేమం కోసం కృషి

టీయూజేఎస్ కోర్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు..

నూతన కార్యవర్గం ఏర్పాటు.. అధ్యక్షుడిగా ఎంఎం రహమాన్ ప్రధానకార్యదర్శిగా టి.రమేష్‌బాబు, చీఫ్ అడ్వైజర్‌గా ఎండి మునీర్, ఢిల్లీప్రతినిధిగాపి.సురేష్, మహిళావిభాగం రాష్ట్రకన్వీనర్‌గా బి.సుమబాల

12లో

మళ్లీ షెహబాజ్ షరీఫే..

పాకిస్థాన్ ప్రధానిగా వరుసగా రెండోసారి ఎన్నిక

ఇస్లామాబాద్(జనంసాక్షి): పాకిస్థాన్ ప్రధాన మంత్రిగా షెహబాజ్ షరీఫ్ వరుసగా రెండోసారి ఎన్నికయ్యారు. పీఎంఎల్-ఎన్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీల తరఫున అభ్యర్థిగా ఉన్న షెహబాజ్.. జాతీయ అసెంబ్లీలో ఆదివారం నిర్వహించిన ఓటింగ్‌లో మొత్తం 336 ఓట్లకుగానూ 201 ఓట్లు సాధించారు. పాకిస్థాన్ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ పార్టీ అభ్యర్థి ఒమర్

మిగతా 10లో..



కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ సమ్మతి

ఇంకా తన నిర్ణయాన్ని వెల్లడించని హమాస్

వాషింగ్టన్(జనంసాక్షి): ఇజ్రాయెల్ - హమాస్ యుద్ధం కారణంగా గాజాలో పరిస్థితులు రోజు రోజుకీ దిగజారుతున్నాయి. హమాస్ వద్ద బందీలుగా ఉన్నవారిని విడిపించాలని ఇజ్రాయెల్‌పై ఒత్తిడి

మిగతా 2లో..

తృణమూల్‌కు ఇంకా తలుపులు తెరిచే ఉన్నాయి

కాంగ్రెస్

పట్నా(జనంసాక్షి): పశ్చిమ బెంగాల్‌లోని మొత్తం 42 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయాలని తృణమూల్ కాంగ్రెస్ ఇప్పటికే నిర్ణయించింది. అయినప్పటికీ.. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీతో పొత్తుకు సిద్ధంగా ఉన్నామని ప్రతిపక్ష కూటమి 'ఇండియా'లోని ప్రధాన పార్టీ కాంగ్రెస్ ఆదివారం ప్రకటించడం గమనార్హం. "మేం తలుపులు ఇంకా మూసివేయలేదు. మొత్తం 42 స్థానాల్లో పోటీ చేస్తామని ఆమె (మమతా బెనర్జీ) ఏకపక్షంగా ప్రకటించారు. అది వారి నిర్ణయం.

మిగతా 10లో..

10 రోజులు.. 12 రాష్ట్రాలు

దేశంలో మోదీ సుడిగాలి పర్యటన • 29 కార్యక్రమాలకు హాజరుకానున్న ప్రధాని

దిల్లీ(జనంసాక్షి): సార్వత్రిక ఎన్నికల వేళ దేశ ప్రజలకు ప్రధాని మోదీ కీలక విజ్ఞప్తి చేశారు. దేశాభివృద్ధి కోసం కృషి చేస్తున్న భారతీయ జనతా పార్టీకి విరాళాలు ఇవ్వాలని కోరారు. తనవంతుగా రూ.2 వేలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు ఎక్స్(గతంలో ట్విటర్)లో సంబంధిత రశీదును పోస్టు చేశారు. "వికసిత్ భారత నిర్మాణం కోసం జరుగుతోన్న ప్రయత్నాలను బలోపేతం చేయడానికి భాజపాకు విరాళం ఇవ్వడం నాకు సంతోషంగా ఉంది. నమో యాప్ ద్వారా మీరు కూడా ముందుకు రావాలని కోరుతున్నా" అని ట్వీట్ చేశారు. దానికి 'డొనేషన్ ఫర్ నేషన్ బిల్డింగ్' హ్యాష్ ట్యాగ్‌ను జోడించారు. భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా మార్చి 1 నుంచి నిధుల సేకరణ

మిగతా 2లో..

వికసిత్ భారత్ కోసం విరాళాలు ఇవ్వండి'

ప్రజలకు ప్రధాని మోదీ విజ్ఞప్తి

నా వంతుగా రూ.2 వేలు ఇచ్చాను

సంబంధిత రశీదు ఎక్స్‌లో పోస్ట్ 2లో

ఇందిరమ్మ ఇళ్లపై స్పష్టత ఇవ్వండి

ఏ ప్రాతిపదికన కేటాయిస్తారో తెలపాలి:బండి సంజయ్

హుజురాబాద్(జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం తొలి విడతలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లను ఏ ప్రాతిపదికన ఇస్తారో ప్రజలకు చెప్పాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్

మిగతా 10లో..

పిల్లలు ఒత్తిడి వల్లే డ్రగ్స్‌కు బానిసవుతున్నారు

ఈ సందర్భంగా దేశంలో డ్రగ్స్ ప్రధాన సమస్యగా మారిందని టీఎస్ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య అన్నారు. ఒంటరితనం అనుభవించే వారే ఎక్కువగా మాదక ద్రవ్యాలకు బానిసవుతున్నారని వివరించారు. ప్రస్తుతం దేశంలో డ్రగ్స్ ప్రధాన సమస్యగా మారిందని అన్నారు. తల్లిదండ్రులు ఇద్దరూ ఉద్యోగాలు చేస్తారు, స్కూల్ నుంచి వచ్చిన పిల్లలను పట్టించుకునేది ఎవరని ప్రశ్నించారు. సెల్‌ఫోన్‌కో లేదా ఒంటరిగా ఫీల్ అయి డ్రగ్స్‌బారిన పడుతున్నారని అన్నారు. పోలీసులు చర్యలు తీసుకున్నా, తల్లిదండ్రులు వారి చిన్నారులను గమనించాలని సూచించారు. విద్యార్థి క్లాస్‌రూం తప్పించుకున్నప్పుడే పక్కదారి పడతాడు : మరోవైపు ముఖ్య అతిథిగా పాల్గొన్న బుర్రా వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలంటే చిన్నతనం నుంచే అవగాహన ముఖ్యమని అన్నారు. విద్యార్థి తన క్లాస్ రూమ్?ను తప్పించుకున్నప్పుడే పక్కదారి పడతాడని, బాల్యంలోనే పిల్లల భవిష్యత్ సక్రమంగా ఉంచాలని బుర్రా వెంకటేశం అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ విద్య, ఆరోగ్యం చాలా ముఖ్యమని తెలిపారు. మూడు కమిషనరేట్ల పరిధిలోని విద్యార్థులు, తల్లిదండ్రుల కోసం ఏర్పాటు చేశామని, ఎంతో మంది మేధావులను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించేది గురువులేనని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస రెడ్డి అన్నారు. పాన్ డబ్బాలో కూడా డ్రగ్స్‌దొరికేంత పరిస్థితి రావడం ఆందోళన కలిగిస్తుందని, సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని తెలిపారు.

10 రోజులు.. 12 రాష్ట్రాలు

- దేశంలో మోదీ సుడిగాలి పర్యటన

- 29 కార్యక్రమాలకు హాజరుకానున్న ప్రధాని

న్యూఢిల్లీ(జనంసాక్షి):లోక్‌సభ ఎన్నికల నగారా మోగడానికి ముందే ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేయనున్నారు. రానున్న 10 రోజుల్లో మొత్తం 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 29 కార్యక్రమాల్లో హాజరుకానున్నారు. సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అభివృద్ధి, సంక్షేమ అజెండాగా పలు రాష్ట్రాల్లో రూ. లక్షల కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. తెలంగాణ, తమిళనాడు, ఒడిశా, బంగాల్, బిహార్, జమ్మూకశ్మీర్, అసోం, అరుణాచల్‌ప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, దిల్లీల్లో ప్రధాని పర్యటించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రధాని మోదీ పది రోజుల షెడ్యూల్ ఇదే మార్చి 4 న తెలంగాణ అదిలాబాద్ లోని పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. అనంతరం తమిళనాడు కల్పకమ్‌లో ఉన్న భారతీయ నభికియా విద్యుత్ నిగం లిమిటెడ్ సందర్శించనున్నారు. ఆదిలాబాద్, చెన్నైల్లో బహిరంగ సభల్లో ప్రసంగిస్తారని అధికారులు తెలిపారు. 5న తెలంగాణలోని సంగారెడ్డిలో పలు ప్రాజెక్టులను ప్రారంభించి సభలో ప్రసంగిస్తారు. తర్వాత ఒడిశాకు వెళ్లి చండీఖోలేలో బహిరంగ సభలో మాట్లాడతారు. 6న కోల్‌కతాలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం బరాసత్‌లో జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. తర్వాత బిహార్‌కు వెళ్లి బెట్టియాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేస్తారు. 7న జమ్మూకశ్మీర్‌లో పర్యటించి సాయంత్రం తిరిగి దిల్లీకి చేరుకొని ఓ మీడియా ఈవెంట్‌లో పాల్గొంటారు. 8న దిల్లీలో తొలిసారిగా జరిగే నేషనల్ క్రియేటర్స్ అవార్డుల కార్యక్రమంలో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం అసోంలోని జోర్హాట్‌లో లెజెండరీ అహోం ఆర్మీ కమాండర్ లచిత్ బోర్ఫుకాన్ విగ్రహాన్ని మోదీ ఆవిష్కరించనున్నారు. ఆ తర్వాత జోర్హాట్‌లో బహుళ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తారు. అనంతరం అరుణాచల్ ప్రదేశ్‌లోని వెస్ట్ కమెంగ్‌లో సెలా టన్నెల్‌ను ప్రారంభించనున్నారు. అలాగే ఇటానగర్‌లో బహుళ అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత బంగాల్‌లోని సిలిగుడిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి బహిరంగ సభల్లో ప్రసంగిస్తారు. 10న : ఉత్తరప్రదేశ్‌లో పర్యటించి అజాంగఢ్‌లో పలు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తారు. 11న దిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వేలోని హరియాణా సెక్షన్‌ను ప్రారంభిస్తారు. అదే రోజు సాయంత్రం డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. 12న గుజరాత్‌లోని సబర్మతి, రాజస్థాన్‌లోని పోఖ్రాన్‌లలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. 13న గుజరాత్, అసోంలో మూడు ముఖ్యమైన సెమీకండక్టర్ల ప్రాజెక్టులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శంకుస్థాపన చేస్తారు.

హైతీలో జైలు గోడలను బద్దలు కొట్టిన ఖైదీలు

వందల మంది పరారు..!

పోర్ట్ అ ప్రిన్స్ (జనంసాక్షి): హైతీ రాజధాని పోర్ట్ అ ప్రిన్స్ రణరంగాన్ని తలపిస్తోంది. తీవ్రమైన నేరాలు చేసిన వారిని బంధించే జైలును బద్దలు కొట్టుకొని వందలమంది ఖైదీలు శనివారం తప్పించుకొన్నారు. ఈ విషయాన్ని ఆ దేశ పోలీస్ యూనియన్స్ సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేసింది. రాజధానిలో ఉన్న అందరు అధికారులు తక్షణమే కార్లు, ఆయుధాలు తీసుకొని జైలును అదుపు చేయడానికి రావాలని అభ్యర్థించింది. "దాడి చేసేవారు పూర్తిగా విజయం సాధిస్తే దాదాపు 3,000 మంది నేరగాళ్లు పట్టణంలోకి వస్తారు.. ఎవరినీ వదిలిపెట్టరు" అని దానిలో పేర్కొంది. కెన్యాతో ఓ రక్షణ ఒప్పందం చేసుకోవడానికి ప్రధాని ఏరియల్ హెన్రీ ఇటీవల కెన్యా పర్యటనకు వెళ్లిన సమయంలో దేశ రాజధానిలో నేరగాళ్ల ముఠాలు ఒక్కసారిగా రెచ్చిపోయాయి. పోలీస్ స్టేషన్లు, అంతర్జాతీయ విమానాశ్రయాలు, జైళ్లను వీరు లక్ష్యంగా చేసుకొని దాడులు మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో అమెరికా విమానయాన సంస్థలు సర్వీసులను రద్దు చేశాయి. ఇదే సమయంలో దేశంలోనే అత్యంత తీవ్రమైన నేరగాళ్లను ఉంచే పోర్ట్ అ ప్రిన్స్ జైలుపై దాడులు మొదలయ్యాయి. ఈ జైల్లో దేశాధ్యక్షుడి హంతకులతోపాటు.. 18మంది కొలంబియా వాసులు కూడా ఉన్నారు. దీని సామర్థ్యం 3,900 కాగా.. 11,778 మంది ఖైదీలు ఇక్కడ ఉన్నారు. ఈ నేపథ్యంలో జైలుపై శనివారం దుండగులు దాడి నిర్వహించారు. దీనిలో బాజ్-5 ముఠా హస్తం ఉన్నట్లు భావిస్తున్నారు. జైలుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు కెన్యాతో ఒప్పందం అమల్లోకి వస్తే.. ఆ దేశ దళాలు హైతీ రక్షణకు సాయం చేస్తాయి. దీనిపై ఓ నేరగాళ్ల ముఠా నాయకుడు జిమ్మీ చెరిజియర్ అలియాస్ బార్బెక్యూ ప్రధాని హెన్రీని పదవి నుంచి దిగిపోయేట్లు చేస్తామన్నారు. "పోలీసులు, సైన్యమే ప్రధానిని అరెస్టు చేయాలి" అని డిమాండ్ చేశాడు. జిమ్మీ గతంలో పోలీస్ అధికారిగా పనిచేశాడు. ఆ తర్వాత గ్యాంగులతో సంబంధాలు పెట్టుకొని నేరగాడిగా మారాడు. అతడిపై అమెరికా, ఐరాస ఆంక్షలు ఉన్నాయి.

సంపన్నులను దృష్టిలో ఉంచుకొనే 'రైల్వే' విధానాలు

- రాహుల్ ఆరోపణ

దిల్లీ(జనంసాక్షి): సంపన్నులను దృష్టిలో ఉంచుకొని భారతీయ రైల్వేలో విధానాలను కేంద్ర ప్రభుత్వం రూపొందిస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. వివిధ ఛార్జీల పేరుతో టికెట్టు ధరలను పెంచడమే కాకుండా.. ఏసీ బోగీలను గణనీయంగా పెంచుతూ సాధారణ ప్రయాణికులకు రైల్వేలను దూరం చేస్తున్నారని దుయ్యబట్టారు. భారతీయ రైల్వే విధానాలను వ్యతిరేకిస్తూ ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీ మండిపడ్డారు. 'డైనమిక్ ఛార్జీల పేరుతో దోచుకోవడం, పెరుగుతోన్న క్యాన్సలేషన్ రుసుం, ప్లాట్‌ఫామ్ టికెట్ల ధరల పెంపు, ఇతర పేర్లతో టికెట్లపై ఏటా 10శాతం పెంచుతున్నారు. పేదలు అడుగు పెట్టలేని ఉన్నత వర్గం రైలును చూపించి ప్రజలను మభ్యపెడుతున్నారు. వయోవృద్ధులకు ఇచ్చే మినహాయింపులను వెనక్కి తీసుకోవడం ద్వారా గడిచిన మూడేళ్లలో ప్రభుత్వం రూ.3700 కోట్ల ఆదాయం పొందింది. కార్మికులు, రైతులే కాకుండా విద్యార్థులు ప్రయాణించే జనరల్ బోగీలను తగ్గిస్తూ ఏసీ కోచ్‌లను గణనీయంగా పెంచుతున్నారు. పేదలు, మధ్యతరగతి ప్రయాణికులకు రైల్వేల్లో ప్రాధాన్యత లేకుండా పోయింది' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇటువంటి దోపిడీలను దాచేందుకే రైల్వేకు ప్రత్యేక బడ్జెట్‌కు ముగింపు పలికారని రాహుల్ గాంధీ ఆరోపించారు.

కాళేశ్వరంపై కమిటీ

స్టేక్ హోల్డర్స్‌తో చర్చించి నిర్మాణం ప్రాంత అంశాలు, హైడ్రాలిక్, స్ట్రక్చరల్, జియో టెక్నికల్‌అంశాలను పరిశీలించాలని కమిటీకి ఎన్?డీఎస్?ఏ సూచించింది. ప్రాజెక్టు డేటా, డ్రాయింగ్స్, డిజైన్ మెమోరండా, సైట్ ఇన్వెస్టిగేషన్‌రిపోర్ట్స్ బ్యారేజ్ ఇన్‌స్పెక్షన్ రిపోర్ట్స్ మెటీరియల్ నిర్మాణం, క్వాలిటీ కంట్రోల్ తదితర అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని తెలిపింది. ఇన్వెస్టిగేషన్స్, డిజైన్, నిర్మాణం, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్, నిర్వహణలో భాగస్వాములైన ప్రభుత్వ, సంస్థలు, ప్రైవేట్ ఏజెన్సీలు, స్టేక్ హోల్డర్స్?తో చర్చించాలని కమిటీకి సూచించింది. మూడు ఆనకట్టల డిజైన్లకు సంబంధించిన ఫిజికల్, మేథమెటికల్ మోడల్ స్టడీస్‌ను పరిశీలించాలని పేర్కొంది. మేడిగడ్డ ఆనకట్ట కుంగుబాటుతో ఇతర అంశాలకు కారణాలను కమిటీ పరిశీలించాలని ఎన్?డీఎస్?ఏ తెలిపింది. ఎగువన ఉన్న రెండు ఆనకట్టల్లో గమనించిన లోపాలకు గల కారణాలను కూడా పరిశీలించాలి. మూడు ఆనకట్టల విషయంలో తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణ, తీసుకోవాల్సిన చర్యలను కమిటీ సిఫార్సు చేయాల్సి ఉంటుంది. భవిష్యత్‌లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలను కూడా కమిటీ సూచించాల్సి ఉంటుంది. చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని కమిటీ నాలుగు నెలల లోపు నివేదిక ఇవ్వాలని ఎన్‌డీఎస్‌ఏ గడువు నిర్దేశించింది.

మేడిగడ్డపై మరింత లోతుగా విజిలెన్స్ విచారణ

మేడిగడ్డ బ్యారేజీకి సంబంధించి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ దర్యాప్తులో అనేక ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పని పూర్తైనట్లు ఇచ్చిన ధ్రువీకరణపత్రంలో పేర్కొన్న మెజర్‌మెంట్ బుక్ అసలు లేనే లేదని దర్యాప్తులో తేలింది. దీంతో తుది బిల్లుకు సంబంధించిన వివరాలు అందజేయాలని దర్యాప్తు సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తిరుపతిరావును కోరింది. ఈ మేరకు బదులిచ్చిన ఈఈ, పని పూర్తయినట్లు ఇచ్చిన ధ్రువీకరణ పత్రంలో పేర్కొన్న వివరాలు లేవని, పొరపాటున ఒక ఎం.బుక్ నంబరు బదులు మరో ఎం.బుక్ నంబరు వేశామని పేర్కొంటూ విజిలెన్స్ ఎస్పీకి లేఖరాశారు. ఈ ఘటన సందర్భంగా మరింత లోతుగా విచారణ చేయాలని దర్యాప్తు సంస్థ నిర్ణయించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 2019 జూన్‌లో సీఎం కేసీఆర్ మేడిగడ్డను ప్రారంభించారు. ఆ ఏడాది జనవరిలో కాళేశ్వరం మొదటి లింక్‌ను పరిశీలించిన ఆయన, బ్యారేజీకి సంబంధించిన అన్ని పనులను ఏప్రిల్ 15లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్ణీత లక్ష్యం మేరకు పని పూర్తిచేయడానికి రోజుకు పదివేల క్యూబిక్ మీటర్ల కాంక్రీటు పని చేయాలని నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీని ఆదేశించారు. బ్యారేజీ ఎగువన గైడ్‌బండ్స్, ఫ్లడ్‌బ్యాంక్స్ పనులను మార్చిలోగా పూర్తిచేయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన మినిట్స్‌ను అప్పటి సీఎం ఓఎస్డీ, ఆ ఏడాది జనవరి 6న సంబంధితవర్గాలకు పంపారు. ఆ మినిట్స్‌లో వివరాలు అలా ఉండగా 56/2018 బిల్లుతోనే పని పూర్తయినట్లు, ఎలా ధ్రువీకరణ పత్రం ఇచ్చారో తెలుసుకొనేందుకు దర్యాప్తు సంస్థసమాచారం కోరింది. ఆ ఎం.బుక్కే లేదని, టైపింగ్‌లో పొరపాటు జరిగిందని, వాస్తవానికి అది 65/2020 అని పేర్కొంటూ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తిరుపతిరావు విజిలెన్స్‌కు సమాధానమిచ్చారు. ఆ వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేయాలని, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్ణయించినట్లు సమాచారం. పని పూర్తయినట్లు ధ్రువీకరణ పత్రం ఇచ్చిన తర్వాత పలు పనులు పెండింగ్‌లో పని పూర్తయినట్లు ధ్రువీకరణ పత్రం ఇచ్చిన తర్వాత పలు పనులు పెండింగ్‌లోఉన్నట్లు నిర్మాణ సంస్థకు ఇంజినీర్లు లేఖలు రాసిన అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. పని పూర్తైనట్లు ఇచ్చిన ధ్రువీకరణ పత్రంలో ఏ పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయో ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నిస్తూ దర్యాప్తు సంస్థ అధికారుల వివరణ కోరినట్లు తెలిసిం ది.కాగా దెబ్బతిన మేడిగడ్డ బ్యారేజీ పూర్తి స్థాయిలో సరిచేయకముందే ప్రాజెక్టులో నీళ్లు నింపాలనడం హాస్యాస్పదంగా ఉందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఇది బీఆర్ఎస్ నేతల తెలివిలేని తనానికి నిదర్శనమని చురకలంటించారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు

కోమటిరెడ్డి పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ కుటుంబం లక్షాధికారులై రాష్ట్రాన్ని రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి మూడేళ్లకే కూలిపోయే విధంగా ప్రాజెక్టులను కట్టిందని మంత్రి ఆరోపించారు. కృష్ణా నదీ ఎండిపోయే విధంగా కేసీఆర్ చేశారని కేసీఆర్‌పై మండిపడ్డారు. డబ్బుల కోసం జగన్? కాళ్ల దగ్గర మోకరిల్లి కృష్ణా, సాగర్ నదులను తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. ప్రగతి భవన్‌లో జగన్‌కు బిర్యానీ పెట్టి, రోజా ఇంటికి వెళ్లి చేపల పులుసు తిని రాయలసీమను రతనాల సీమగా చేస్తానని చెప్పిన ఘనుడు కేసీఆర్ అని దుయ్యబట్టారు. కేటీఆర్ తండ్రి చాటు కుమారుడని, కానీ రేవంత్ రెడ్డి అలా కాదు కింది స్థాయి నుంచి గెలిసొచ్చిన నాయకుడని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. కేసీఆర్ అండతో కేటీఆర్ ఎమ్మెల్యే అయ్యారని, కానీ ఎలాంటి అండా లేకుండా గెలిచినోళ్లం తామని, అదే వారికి తమకు తేడా అంటూ కేటీఆర్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ రెండు పార్టీలు లేకుండా చేసి, 20 ఏళ్ల పాటు కాంగ్రెస్? పార్టీని అధికారంలో నిలిపి, ప్రజాపాలన వచ్చే విధంగా ఉంచాలని ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు."ఎంపీ ఎన్నికల్లో 13 నుంచి 14 స్థానాలు గెలవడం ఖాయం. భారీ మెజార్టీతో నల్గొండ, భువనగిరి ఎంపీ సీట్లు గెలుస్తున్నాం. కేఆర్ఎంబీతో పోరాటం చేసి కేసీఆర్? చేసుకున్న ఒప్పందాలను రద్దు చేస్తాం. కేసీఆర్ పదేళ్ల పాలనలో కూలిపోయే ప్రాజెక్టులే కనిపిస్తున్నాయి. కేసీఆర్ పాలనలో రూ.7 లక్షల కోట్ల అప్పులు కనిపిస్తున్నాయి. జగన్?తో కేసీఆర్? లాలూచీ పడి తెలంగాణకు అన్యాయం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ లేకుండా చేసి 20 ఏళ్లు కాంగ్రెస్ ఉండాలి. ప్రతిపక్షాల అసత్య ప్రచారం నమ్మవద్దు : ఇప్పటికే నాలుగు గ్యారంటీలు అమలు చేశామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ఈ నెల 11న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభిస్తామని తెలిపారు. నల్గొండలో తొలుత 2 వేల ఇళ్లు మంజూరు చేశామన్నారు. ప్రతిపక్షాలు చేసే అసత్య ప్రచారాలను నమ్మకండని విజ్ఞప్తి చేశారు. తెలంగాణను బీఆర్ఎస్ అప్పుల రాష్ట్రంగా మార్చిందని ఆవేదన చెందారు.

త్వరలో 'కల్లు బార్లు'

చర్యలు చేపడుతామన్నారు. రాబోయే ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక అర్హత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు లేదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. గడిచిన శాసనసభల్లో లక్ష కోట్లు అప్పు మాత్రమే ఉందని ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆయన మండిపడ్డారు. ఏడాదికి రూ.60 వేల కోట్ల రూపాయల వడ్డీతో కలుపుకొని, రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారని మంత్రి దుయ్యబట్టారు. "రాబోయే ఎంపీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక అర్హత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు లేదు. రూ.లక్ష కోట్ల అప్పు మాత్రమే ఉందని ప్రజలను తప్పుదోవ పట్టించారు. ఏడాదికి రూ.60 వేల కోట్ల వడ్డీతో కలుపుకొని రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు".

జాతీయ రాజకీయాల్లో తెలుగువారి పాత్ర పెరగాలి

ఈరోజు జరుగుతున్న పరిణామాలు మన గుర్తిం పునకు, దేశ రాజకీయాల్లో తెలుగు భాషకు, ఈ ప్రాంతం నుంచి వచ్చే నాయకులకు ఏ మాత్రం ప్రయోజనకరం కాదు. ఈ పరిణామాలను మేధావులు ప్రస్తావించాలి. మళ్లీ తెలుగువారంతా కలిసి రాణించాల్సిన అవసరముంది. కేంద్ర ప్రభుత్వం చెబుతోన్న 5 ట్రిలియన్ ఎకానమిలో తెలుగువారి పాత్ర ఎలా ఉండాలి. దేశ రాజకీయాల్లో మన నిర్ణయం, ప్రభావం ఉండాలి. దేశంలో హిందీ తర్వా త ఎక్కువ మంది మాట్లాడే భాష తెలుగు. జాతీయ స్థాయిలో మన భాష రెండో స్థానంలో ఉన్నప్పుడు.. రాజకీయాల్లో కూడా అదే విధంగా ప్రభావం చూపించాలి. అధికారిక నిర్ణయాల్లో మనం భాగస్వాములుగా ఉండాలి. గతంలో రాష్ట్రపతి పదవి ఉత్తర భారత దేశానికి ఇస్తే.. ప్రధాన మంత్రి పదవి దక్షిణాదికి ఉండేది. ఎప్పుడూ సమతూకం పాటించే వారు. కీలకమైన మొదటి అయిదు శాఖల్లో మూడింటికి కచ్చితంగా దక్షిణాది నుంచి ప్రాతినిధ్యం వహించే వారు. కానీ, ఇప్పుడు అలాంటి పరిస్థితి కనిపించడం లేదు. దీనికి కారణం, పరిష్కారాలపై అనుభవజ్ఞులు ఆలోచన చేయాల్సిన అవసరముంది. జాతీయ విషయాలు వచ్చినప్పుడు ఎలాంటి ఆలోచన చేయాలి, ప్రాంతీయ అంశాలు వచ్చినప్పుడు ఏ విధమైన నిర్ణయాలు తీసుకోవాలనే విచక్షణ ఉండాలి. పీవీ నరసింహారావుకు దేశ ప్రధానిగా అవకాశం వచ్చినప్పుడు నంద్యాలలో పోటీ చేస్తే.. ఆ నాడు తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్టీఆర్ పోటీ పెట్టలేదు. ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నించారు. మంచి సంప్రదాయాలను పాటించేందుకు, గౌరవించేందుకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రాష్ట్రాలుగా విడిపోయినా.. తెలుగువారిగా కలిసి ఉందాం. అభివృద్ధిని మన ప్రజలకు చేరవేయాల్సిన అవసరం ఉంది. అనుభవజ్ఞులైన అధికారుల సూచనలు, సలహాలు తీసుకుని ఈ ప్రభుత్వం ముందుకు సాగుతుంది" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

కాల్పుల విరమణకు ఇజ్రాయెల్ సమ్మతి

పెరుగుతోంది. ఈ క్రమంలో కాల్పుల విరమణ ఒప్పందానికి ఇజ్రాయెల్ అంగీకరించినట్లు అమెరికా ఉన్నతాధికారి తెలిపారు. అయితే, తన వైఖరిని హమాస్ ఇంకా స్పష్టం చేయలేదన్నారు. "బందీలను విడిచిపెట్టేందుకు అంగీకరిస్తే.. ఆరువారాల పాటు కాల్పుల విరమణ చేపట్టేందుకు ఇజ్రాయెల్ సిద్ధంగా ఉంది. ప్రస్తుతం బంతి హమాస్ కోర్టులో ఉంది. బందీల్లో వృద్ధులు, మహిళలు, గాయపడినవారు, అనారోగ్యంతో బాధపడే వారు ఉన్నారు. వాళ్లను విడిచిపెట్టేందుకు హమాస్ అంగీకరిస్తే కాల్పులు విరమణ తక్షణం అమల్లోకి వస్తుంది" అని తెలిపారు. మార్చి 10 నుంచి రంజాన్ నెల ప్రారంభం కానున్న నేపథ్యంలో అంతకుముందే.. ఇరువర్గాల మధ్య ఒప్పందం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరోవైపు యుద్ధం కారణంగా గాజాలో తీవ్ర ఆహార సంక్షోభం తలెత్తింది. మానవతా సాయం అందించే యూఎన్ ట్రక్కులపై దాడులు జరుగుతుండటంతో గాజావాసులకు ఉపశమనం కలిగించేందుకు అమెరికా రంగంలోకి దిగింది. శనివారం మూడు సైనిక రవాణా విమానాల సాయంతో 38 వేల ఆహార పొట్లాలను జారవిడిచింది. ఈ క్రమంలోనే జోర్డాన్ సమన్వయంతో ఆహార పొట్లాల పంపిణీ ప్రారంభించారు. ఇది నిరంతర ప్రక్రియ అని వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

వికసిత్ భారత్ కోసం విరాళాలు ఇవ్వండి

కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాని షేర్ చేసిన రశీదు ప్రకారం.. పార్టీకి అందించే విరాళాలకు ఐటీ నుంచి మినహాయింపు లభిస్తుంది. రాజకీయ పార్టీలకు విరాళాలు ఇచ్చేందుకు ప్రవేశపెట్టిన ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టు గత నెలలో తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో నమో యాప్ ద్వారా నిధుల సమీకరణ చేపట్టాలని భాజపా నిర్ణయించింది. ఎన్నికల సంఘం (ఇఆ), అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రీఫామ్స్ లు వెల్లడించిన వివరాల ప్రకారం ఎన్నికల బాండ్ల రూపంలో భాజపా సుమారు రూ.6,565 కోట్ల విరాళాలు పొందింది. 2022-23 మధ్య కాలంలో ఈ పార్టీకి రూ.2,360 కోట్లు లభించగా.. వాటిలో ఎన్నికల బాండ్ల ద్వారా సుమారు రూ.1,300 కోట్లు వచ్చాయి. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి రూ.452 కోట్లు రాగా.. వాటిలో ఎన్నికల బాండ్ల ద్వారా రూ.171 కోట్లు లభించాయి.

సీఎం రేవంత్‌తో 'తెల్లం' మళ్లీ భేటీ

వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ గెలవగా, భద్రాచలం ఒక్క సీటు మాత్రం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గెలిచారు. ఆయన ఎన్నికల ముందు వరకు కాంగ్రెస్‌లో ఉండి ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడంతో ఆ తర్వాత బీఆర్ఎస్‌తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం జరిగిన శాసనసభ ఎన్నికలో భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యపై సుమారు 5 వేల ఓట్ల మెజారిటీతో తెల్లం వెంకట్రావు గెలుపొందారు. ఇప్పుడు సీఎం రేవంత్?ను ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కలవడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. పార్టీ మారతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఎమ్మెల్యే మాత్రం నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసమే సీఎంను కలిసినట్లు చెప్పుకొచ్చారు. అయితే భద్రాచలం నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కొన్నాళ్లుగా పార్టీ వ్యవహారాల్లో చురుగ్గా పాల్గొనడం లేదు. ఈయన మంత్రి పొంగులేటి శ్రీనివాస్? రెడ్డికి అత్యంత సన్నిహితుడని రాష్ట్రవ్యాప్తంగా పేరుంది. ఇప్పుడు అదే మంత్రిని వెంటబెట్టుకుని సీఎంను కలవడం ప్రాధాన్యం సంతరించుకుంది. పార్లమెంటు ఎన్నికలకు ముందు తెల్లం వెంకట్రావు బీఆర్ఎస్‌కు షాక్ ఇస్తారా? అనే ప్రశ్న అందరి మదిని తొలచివేస్తోంది. అయితే ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సీఎం రేవంత్ రెడ్డిని కలవడం ఇది రెండోసారి. కీలకమైన పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎ్సకు ముఖ్య నేతలు పార్టీ మారడం ఆందోళనకరమైన విషయమే. ఇప్పటికే ముగ్గురు ఎంపీల్లో వెంకటేశ్ నేత కాంగ్రెస్ కండువా కప్పుకోగా, రాములు, బీబీ పాటిల్ బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరితో పాటు కొందరు మాజీలు సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, సునీత మహేందర్ రెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పలువురు కార్పొరేటర్లు బీఆర్ఎస్‌కు బాయ్ చెప్పి కాంగ్రెస్‌లో చేరారు.

కులగణన చేయకపోవడం వల్లే నిరుద్యోగం పెరిగింది

నెలల కాలంలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు సృష్టించారని అన్నారు. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రధాన ప్రత్యర్థి నీతీశ్‌పై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. వచ్చే ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చిన ఆయన.. కేంద్రంలో మోదీని అధికారం నుంచి దించేందుకు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. యూపీ, బిహార్‌లలో కలిసి 120 ఎంపీ స్థానాలున్నాయని.. ఈ రెండు రాష్ట్రాల్లో భాజపా ఓటమి చెందితే ఆ పార్టీ కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ అన్నార

కండీషన్ల పేరుతో ఆరు గ్యారంటీల్లో కోత

- కాంగ్రెస్ దోఖాబాజీ పార్టీ
- రెండోసారి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించిన మోదీకి రుణపడి ఉంటా
- ప్రజాహిత యాత్రలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్

హుజూరాబాద్, మార్చి 3 (జనంసాక్షి) : కండీషన్ల పేరుతో ఆరు గ్యారంటీల్లో కోత పెట్టడం సరికాదని, ఎన్నికల ముందు ఈ కండీషన్లను ఎందుకు పెట్టలేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ప్రశ్నించారు. ఆదివారం హుజూరాబాద్ పట్టణంతో పాటు గ్రామాలలో ప్రజాహిత యాత్ర కొనసాగింది. శనివారం రాత్రి పాపయ్యపల్లి క్రాస్ రోడ్డులోని విశేష ఫంక్షన్హాల్లో బస చేసిన బండి సంజయ్ ఉదయం హుజూరాబాద్లో యాత్రను ప్రారంభించారు. ఆయనకు బీజేపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పూలవర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు పట్టి నుదుటన దిలకం దిద్ది స్వాగతించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన భారీ గజమాలతో బండి సంజయ్ని సన్మానించారు. అడుగడుగునా ప్రజలకు అభివాదం తెలుపుతూ, పలుకరిస్తూ, సమస్యలను తెలుసుకుంటూ ప్రజాహిత యాత్రను ముందుకు సాగించారు. యువత బండి సంజయ్ సెల్ఫీలు దిగుతూ ఉత్సాహంగా యాత్రలో కలిసి నడిచారు. ఈ సందర్భంగా బండి సంజయ్ విలేకరులతో మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ దోఖాబాజీ పార్టీ అని, వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఓట్లు దండుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వాటికి కోతలు పెడుతూ ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. లక్షలాది కుటుంబాలు పదేండ్లు ఇండ్లు కోసం అల్లాడుతుంటే నియోజకవర్గానికి 3వేల 500 ఇండ్లు ఇస్తామనడం ఎంత వరకు సమంజసమని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ తీరును చూస్తుంటే వెయ్యి మందిని పెండ్లికి పిలిచి అందులో 10 మందికి మాత్రమే అరిటాకులో అన్నం పెట్టినట్లుగా ఉందని విమర్శించారు. తెలంగాణలో ఉద్యోగులకు జీతాలే ఇవ్వలేని పరిస్థితి ఉందని, ఇలంటి పరిస్థితిలో ఆరు గ్యారంటీలను అమలు చేయాలంటే రూ.5 లక్షల కోట్లు అవసరమని, ఆ నిధులు ఎక్కడి నుండి తెస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. నరేంద్రమోదీ లేని భారత్ను ప్రజలెవరూ ఊహించుకోవడం లేదని, మోదీని మూడోసారి ప్రధానిగా చేసేందుకు ప్రజలంతా సిద్ధమయ్యారన్నారు. ఎన్నికలకు ముందు ఎలాంటి కండిషన్లు లేకుండా అర్హులైన వారందరికీ 6 గ్యారంటీలను వంద రోజుల్లోనే అమలు చేస్తామని ప్రకటించారని అన్నారు. వరాష్ట్రంలో 90 లక్షల తెల్ల రేషన్ కార్డులుంటే అందులో 40 లక్షల మందికి మాత్రమే 5 వందలకే గ్యాస్ సిలిండర్, 2 వందల యూనిట్లు ఉచిత కరెంట్ను అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. మిగిలిన 50 లక్షల మందికి కోత పెడుతున్నారని, ఇప్పుడేమో నియోజకవర్గానికి 3 వేల 500 మందికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని, కొత్తవి కట్టిస్తామంటున్నారన్నారు. శిథిలావస్థలో ఉన్న పాత ఇండ్లు ఇస్తరా..? రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల కుటుంబాలు ఇండ్ల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తూ దరఖాస్తుల మీద దరఖాస్తులు పెట్టి కార్యాలయాల చుట్టు ఇన్నాళ్లు కాళు అరిగేలా తిరిగారని, ఇప్పుడేమో 3వేల 500 మందికే ఇస్తామంటే మిగిలిన వాళ్ల సంగతేంది...? ప్రశ్నించా ఎన్నికలప్పుడు ఈ కండిషన్లు ఎందుకు పెట్టలే...ఇవేనా 6 గ్యారంటీలంటే ఈ హామీలను చూస్తుంటే 6 గ్యారంటీలు కాదు కాంగ్రెస్ 6 మోసాలని ప్రజలకు అర్థమవుతుందన్నారు. ఒక్క మహాలక్ష్మి పథకానికి రూ.50 వేల కోట్లకుపైగా కావాలి నిధులు ఎక్కడి నుండి తెస్తారో చెప్పాలన్నారు. తనను రెండోసారి ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి, అమిత్ షా, జేపి నడ్డాలకు, నాపై విశ్వాసంతో టికెట్ ఇచ్చిన పార్టీ నేతలకు బండి సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజల రుణం మర్చిపోలేనని, నా జీవితం మీకే అంకితమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, పైల వెంకటరెడ్డి, గంగిశెట్టి ప్రభాకర్, వడ్నాల విజయ్, నల్ల సుమన్, రావుల వేణు, అంకతి వాసు, తదితరులు పాల్గొన్నారు.

ఏ అండ్ డబ్ల్యూఎంఏ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు గెలుచుకున్న కె ఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ విద్యార్థి

హైదరాబాద్, మార్చి 3 (జనంసాక్షి) : కె ఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీకి చెందిన కాషిఫ్ టాంజిల్, ఎయిర్ అండ్ వేస్ట్ మేనేజ్మెంట్ అసోసియేషన్(ఏ అండ్ డబ్ల్యూఎంఏ)- 2023 విద్యార్థి అవార్డు అవార్డు గెలుచుకున్నారు. కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ సివిల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అనుమేరీ ఇలియాస్ విద్యార్థికి శిక్షణ ఇచ్చారు. గాలి నాణ్యత ,వ్యర్థాల నిర్వహణ , ఎన్విరాన్మెంటల్ మేనేజ్మెంట్/పాలసీ/లా, సస్టైనబిలిటీలో కోర్సులు, పరిశోధనలను అభ్యసించడానికి అంకితమైన అత్యుత్తమ విద్యార్థులకు ఈ గుర్తింపు ఇస్తారు.

కాషిఫ్ సాధించిన విజయాలకు నిదర్శనంగా, ఫారెక్స్ ద్వారా కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ పరిశోధన, అభివృద్ధి ఖాతాలో 1,500 డాలర్లు జమ చేసింది. ఈ కార్యకలాపాలలో అతని భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి అతనికి ఉచితంగా ఒక సంవత్సరం విద్యార్థి సభ్యత్వం మంజూరు చేసింది. ఈ సంవత్సరం జూన్ నెలలో జరిగే స్టూడెంట్ అవార్డ్స్ వేడుక, రిసెప్షన్లో ఫ్లోరిడాలోని ఓర్లాండోలో జరిగే 116వ వార్షిక కాన్ఫరెన్స్, ఎగ్జిబిషన్లో కాషిఫ్ను సన్మానించనున్నారు. ఈ సందర్భంగా కెఎల్ డీమ్డ్ టు బి యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ జి.పి.సారథి వర్మ మాట్లాడుతూ "కాషిఫ్ తాంజిల్ ఈ విజయం సాధించినందుకు మేము సంతోషిస్తున్నాము. మేము ప్రతి విద్యార్థిని అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. వారి నైపుణ్యాలను, వారెంచుకున్న రంగంలో నైపుణ్యం సాధించే సహజ సామర్థ్యాన్ని పెంపొందించడంలో శిక్షణ ఇస్తున్నాం. భూసారానికి సంబంధించిన సమస్యలను అధ్యయనం చేయాలనే తన ప్రతిపాదన ద్వారా, సమకాలీన పర్యావరణ సవాళ్లను పరిష్కరించడంలో అతని చురుకైన ప్రమేయం ద్వారా, అతను స్థిరమైన భవిష్యత్తు కోసం పరిష్కారాలను కనుగొనేందుకు ముందుకొచ్చారు' అని అన్నారు.

విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదవాలి

- వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి మార్చి 3 (జనం సాక్షి) : విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదవాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆకాక్షించారు. రుద్రంగి మండల కేంద్రంలో ఆదివారం స్థానిక కృష్ణవేణి హై స్కూల్లో ఫేర్వెల్ పార్టీ జరగగా అట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రానున్న పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు విద్యార్థులకు కలిగేందుకు గ్రామానికి చేరుకోవాలని అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపర్లను అలరించాయి కార్యక్రమంలో జడ్పిటిసి గట్ల మీనయ్య పాఠశాల ప్రిన్సిపాల్ హరినాథ్ రాజ్ కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు డైరెక్టర్లు ఎర్రం రంగ నరసయ్య పడాల సురేష్ మాజీ సర్పంచ్ ప్రబలతా మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివరాహస్వామిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ దంపతులు

కమాన్పూర్, మార్చి 3 (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆదివరాహ స్వామిని ఆదివారం పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పూజారులు అడిషనల్ కలెక్టర్ దంపతులను స్వామి వారి చిత్రపటం, శాలువాతో సత్కరించారు. ఆయన వెంట డిప్యూటీ తాసిల్దార్ సుదాటి కోటేశ్వరరావు, ఆర్ ఐ సామ్మాని, వ్యాపారవేత్త కోలేటి వేణు తదితరులు ఉన్నారు.

జర్నలిస్టుల ఇంటిస్థలాల, పక్కాగృహాల సమస్యను తప్పకుండా పరిష్కరిస్తాం

- ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్

డోర్నకల్/సీరోల్, మార్చి 3 (జనంసాక్షి) : జర్నలిస్టుల ఇంటి స్థలాలు, పక్కా గృహాల సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ తెలిపారు.మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం కొత్తూరు(సి)స్టేజీ వద్ద టియుడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో లక్ష్మీనరసింహా పంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పాల్గొన్నారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) స్టేట్ డైరీ ని ఆవిష్కరించారు. ముందుగా జర్నలిస్టులందరూ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ను శాలువాతో ఘన సన్మానం చేశారు.జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్ట్ ల ఇంటిస్థలాల సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వవిప్ డాక్టర్ రామచంద్రునాయక్ ను, రాష్ట్రప్రభుత్వాన్ని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇంటి స్థలాల, పక్క గృహాలు సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కురవి ఎస్సై గోపి, టీయూడబ్ల్యూజే (ఐజేయు) వివిధ మండలాల సీనియర్ జర్నలిస్టులు సురేష్, సహదేవ్, పూర్ణచందర్, జన్న లచ్చయ్య,వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాల అమలులో 5 శాతం వికలాంగులకు కేటాయించాలి

- వికలాంగుల ఉద్యోగ నియామకాల్లో శారీరక వికలాంగుల రోస్టర్ 10లోపు తగ్గించాలి
- ఎన్పీఆర్డీ జిల్లా సదస్సులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య

కొమురంభీం, మార్చి 3 (జనంసాక్షి) : ప్రభుత్వ పథకాల అమలులో 5 శాతం వికలాంగులకు కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్పీఆర్డీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య డిమాండ్ చేశారు. కొమరం బీం ఆసిఫాబాద్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో వికలాంగుల చట్టాలు... సంక్షేమ పథకాలు అంశం పై జిల్లా సదస్సు బాలభారతి స్కూల్ ఆవరణలో జిల్లా గౌరవ అధ్యక్షులు ముంజం ఆనంద్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు ముంజం ఆనంద్ కుమార్ హాజరై మాట్లాడారు. గ్రామపంచాయతీ, అంగన్వాడీ, ఆశా వర్కర్ల ద్వారా వికలాంగుల వివరాలను గ్రామ స్థాయిలో సేకరిస్తే వికలాంగుల సమగ్ర సమాచారం సేకరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం లెక్కల ప్రకారం 10.48లక్షల మంది వికలాంగులు ఉన్నారు. తెలంగాణ దిశబ్లైడ్ స్టడీ ఇండియా రిపోర్ట్ ప్రకారం 43.02 లక్షల మంది ఒక్కటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారు ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 12.2శాతం వికలాంగులున్నారు. రాజకీయ పార్టీలు వికలాంగుల సంక్షేమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నవి.రాష్ట్ర ప్రభుత్వం కులాలకు ఇస్తున్న ప్రాధాన్యత సమాజంలో అత్యంత వెనుకబడిన వికలాంగులకు ఇవ్వడం లేదు. రాజకీయ పార్టీలు సకాలంగుల సంక్షేమం కోసం అనేక కొత్త పథకాలు ప్రకటిస్తున్నారని కానీ వికలాంగుల కోసం ఎలాంటి పథకాలు ప్రవేశపెట్టడం లేదని ప్రశ్నించారు. పెన్షన్ 6000 పెంపు, ఉచిత విద్యుత్ ప్రయాణ సౌకర్యం, శరీరక వికలాంగుల రోస్టర్ 10 లోపు తగ్గించాలని,2016 ఆర్పీడబ్ల్యూడీ చట్టం అమలు కోసం, నామినేటెడ్ పదవులలో రిజర్వేషన్స్ అమలు కోసం అసెంబ్లీలో చట్టం చేయలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్డీ జిల్లా నాయకులు ప్రదీప్ మండల్,పి రాజేష్,రాజయ్య, అశోక్ కుమార్, జాకీర్, అశోక్, లక్ష్మి బి, ఎన్.లక్ష్మి, సంతోష్, ప్రమీల, ఉప్పరి వెంకటేష్, సప్తగిరి రెడ్డి, రమేష్, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

'శంకర్'కు బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డు

గోదావరిఖని, మార్చి 3, (జనంసాక్షి) : రామగుండం నగరపాలక సంస్థ పరిధి జవహర్నగర్కు చెందిన న్యాయవాది, కార్పొరేషన్ లీగల్సెల్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, చైతన్య మానవ వేదిక స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కొప్పుల శంకర్'కు బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డు-2024 తీసుకున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా 'చైతన్య మానవ వేదిక' స్వచ్ఛంద సంస్థ ద్వారా పలు సేవలు అందించినందుకుగానూ శంకర్కు బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డు-2024 దక్కింది.సంస్థ ద్వారా శంకర్ చేసిన సేవలను గుర్తించిన 'బహుజన సాహిత్య అకాడమీ' వారు అవార్డుకు శంకర్ను ఎంపిక చేశారు.ప్రతిష్టాత్మకమైన ఈ అవార్డును బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతులమీదుగా శంకర్ అందుకున్నారు.శంకర్కు అవార్డు రావడం పట్ల సంస్థ సభ్యులు మాదాసు శ్రీనివాస్, ముప్కె రవికుమార్, నూతి సురేష్కుమార్, వంశీ, బర్ల రమేశ్బాబు, మిత్రులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

తండ్రికి తగ్గ తనయుడు శ్రీధర్ బాబు

- తండ్రిని మించిన తనయుడు కావాలి
- శ్రీపాదరావు జయంతి వేడుకల్లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

మంథని, (జనంసాక్షి) : తండ్రికి తగ్గ తనయుడు శ్రీధర్ బాబు అని తండ్రిని మించిన తనయుడు కావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆకాంక్షించారు. శనివారం హైదరాబాదులోని రవీంద్ర భారతి లో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ శ్రీపాదరావు 87వ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడుతూ..శ్రీపాద రావుతో చట్ట సభల్లో పాల్గొన్నానని తెలిపారు. ఆయన కుమారుడు శ్రీధర్ బాబు తో చట్ట సభల్లో పాల్గొన్నానని, ఇద్దరితో చట్ట సభల్లో పాల్గొన్న ఏకైక వ్యక్తిని నేనని ఆయన వ్యాఖ్యానించారు. శ్రీ పాద రావు అజాత శత్రువు అని, ముఖ్యమంత్రిగా కావాల్సిన వ్యక్తి శ్రీపాద రావు అని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు. పేద ప్రజల పక్షపాతి శ్రీపాద రావు అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా నిలుస్తున్న వ్యక్తి శ్రీపాద రావు కొడుకు శ్రీధర్ బాబు అన్నారు. శ్రీపాద రావు విగ్రహాన్ని ట్యాంక్ బండ్ మీద ఏర్పాటు చేయాలని, ఆ దిశగా ప్రభుత్వం ఆలోచన చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా కోరారు.

ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభివృద్ధికి సహకరించాలి

- సీఎం రేవంత్ రెడ్డిని కోరిన మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) : ఉమ్మడి కరీంనగర్ జిల్లా సంక్షేమం, అభివృద్ధికి తమకు సహకారాన్ని అందించాలని ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. శనివారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన స్వర్గీయ శ్రీపాదరావు 87వ జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీపాద రావు తనయుడు మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సర్పంచ్ గా బ్యాంకు చైర్మన్గా ఎమ్మెల్యేగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా తన తండ్రి శ్రీపాద రావు ఉమ్మడి ఏపీ ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. మంథని నియోజక వర్గం పరిధిలోని మారుమూల గ్రామాల్లో కరెంటు సౌకర్యాన్ని ఏర్పాటు చేసి వారికి వెలుగులు తీసుకురావడంతో పాటు పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యను చేరువ చేశారని అన్నారు. తండ్రి ఆశయ సాధన కోసమే రాజకీయాల్లోకి వచ్చానని.. తన తండ్రి చేసిన సేవలను గుర్తించి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించేందుకు అనుమతులు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రభుత్వ పరిపాలనలో మంత్రి శ్రీధర్ బాబుది కీలక పాత్ర

- ఆయన అనుభవం ఎంతో ఉపయోగకరం
- శ్రీపాద రావు జయంతి వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి

మంథని, (జనంసాక్షి) : తాను ముఖ్యమంత్రి అయినప్పటికిని గతంలో తనకు మంత్రిగా, ముఖ్యమంత్రిగా చేసిన అనుభవం లేదని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు కీలక శాఖలకు మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్నటువంటి , విద్యావంతుడు ప్రస్తుత ఐటి ,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు సేవలను తాము పూర్తిస్థాయిలో వినియోగించుకుంటున్నట్లు, మంత్రి శ్రీధర్ బాబు అన్ని తానై ప్రభుత్వ పరిపాలనలో తనదైన పాత్ర పోషిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన శ్రీపాదరావు 87వ జయంతి ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీపాదరావు వారసుడిగా మంత్రి శ్రీధర్ బాబు తన సత్తా నిరూపించుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శ్రీధర్ బాబు ప్రభుత్వ పరిపాలనలో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. శ్రీధర్ బాబుకు భాష మీద, భావం మీద మంచి పట్టు ఉందని కొనియాడారు. సీనియర్ గా శ్రీధర్ బాబు ప్రభుత్వంలో ఎన్నో సలహాలు, సూచనలు అందిస్తున్నారని తెలిపారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలి

- ముకాస రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 3 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కార్పొరేషన్ ను ప్రభుత్వము వెంటనే ఏర్పాటు చేయాలని ఆదివారం వేములవాడ రాజన్న ఆలయంలో కోడెల మొక్కులు చెల్లించారు. స్వామివారిని దర్శనం చేసుకొని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను కలిసి పార్లమెంట్ ఎన్నికల ముందు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందన్నారు. అనంతరం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ, ఆంధ్ర విడిపోయిన నుండి పది సంవత్సరాల కాలంలో మున్నూరు కాపులు అభివృద్ధి కోసం పేద పిల్లలు విద్యా ఉపాధి అవకాశాలు ప్రతి జిల్లా కేంద్రంలో బాల బాలికల హాస్టల్స్ బిల్డింగ్స్ నిర్మాణం, హైదరాబాదులో కోకాపేటలో హాస్టల్స్ బిల్డింగ్ నిర్మాణం కొరకు గత ప్రభుత్వనికి ఎన్నో వినతిపత్రం సమర్పించగా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తారని హామీ అమలు కాలేదు అన్నారు. మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రతి జిల్లా కేంద్రంలో రెండు ఎకరాల భూమి ఐదు కోట్ల రూపాయలు బిల్డింగ్ నిర్మాణం కొరకు కోకాపేటలో రూ 20 కోట్లతో హాస్టల్స్ బిల్డింగ్ కొరకు 10 సంవత్సరాల నుంచి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎన్నో వినతి పత్రాలు ఇచ్చినమని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని మీటింగ్లలో మా కార్పొరేషన్ ఇవ్వాలని అడిగిన గత ప్రభుత్వంలో మా మున్నూరు కాపు ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు,ఎమ్మెల్సీలు ఎంతోమంది ఉన్నా మున్నూరు కాపు కార్పొరేషన్ సాధించుకోలేకపోయమన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా గత రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్నానని కులం కోసం రాష్ట్రంలో మున్నూరు కాపులు అందరూ జిల్లా కమిటీలు, మండల కమిటీలు, గ్రామ కమిటీలు వేయడం జరిగిందన్నారు. రాజకీయంగా మేము వెనుకబడిపోయమని,గత ప్రభుత్వంలో 9 మంది ఎమ్మెల్యేలు ఉంటే ఈసారి నాలుగు కు పడిపోయమన్నరు. రానున్న పార్లమెంట్ ఎన్నికల లోపు తెలంగాణలో ఉన్న 33 జిల్లాల అధ్యక్షులు, రాష్ట్ర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 33 జిల్లాల కేంద్రంలో కార్పొరేషన్ సాధించుకోవడం కోసం ప్రెస్ మీట్ లో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రాలు అందజేస్తామని, త్వరలో మున్నూరు కాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని,మంత్రులను, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అందరినీ కలుస్తామన్నారు ఈ కార్యక్రమంలో ఎండి ఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎడ్ల రవి, మున్నూరుకాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్, మున్నూరుకాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్,ఆర్ వి మహేందర్ కుమార్ తో పలువురు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
04 మార్చి 2024

ఐక్యరాజ్యసమితి పర్యావరణ సమావేశం - 6 తీర్మానాలు

ఐక్యరాజ్యసమితి పర్యావరణ సమావేశం – యునైటెడ్ నేషన్స్ ఎన్విరాన్‌మెంట్ అసెంబ్లీ (యు.యన్.ఇ.ఎ) యొక్క ఆరవ సెషన్ 26 ఫిబ్రవరి నుండి 1 మార్చి 2024 వరకు కెన్యాలోని నైరోబీలోని ఐక్యరాజ్యసమితి పర్యావరణ కార్యక్రమం (యుయన్ఇపి) ప్రధాన కార్యాలయంలో జరిగింది. యు.యన్.ఇ.ఎ పర్యావరణంపై ప్రపంచంలోని అత్యున్నత స్థాయి నిర్ణయం తీసుకునే సంస్థ. ఐక్యరాజ్యసమితి సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కాన్ఫరెన్స్ ఫలితంగా జూన్ 2012లో స్థాపించబడింది. 23 ఫిబ్రవరి 2013 నాటి పాలక మండలి నిర్ణయం 27/ 2లోని 10వ పేరా ప్రకారం అసెంబ్లీకి ముందుగా 19 నుండి 23 ఫిబ్రవరి 2024 వరకు జరిగే ఓపెన్–ఎండ్ శాశ్వత ప్రతినిధుల కమిటీ యొక్క ఆరవ సమావేశం మొరాకో శక్తి పరివర్తన మరియు సుస్థిర అభివృద్ధి శాఖా మంత్రి లీలా బెనాలి అధ్యక్షతన జరిగింది. ఇందులో 2014 నుండి వాయు కాలుష్యం, జీవవైవిధ్యం మరియు ఆరోగ్యం, అభివృద్ధికి ఫైనాన్సింగ్, ప్లాస్టిక్ కాలుష్యం, సముద్రపు చెత్త, పర్యావరణ విద్య, నీటి నిర్వహణ, వంటి కీలకమైన ముఖ్యమైన సమస్యలకు ప్రకృతి ఆధారిత పరిష్కారాలు మరియు వాతావరణ మార్పు, రసాయనాలు మరియు వ్యర్థాల కోసం సైన్స్–విధాన ప్యానెల్, కాలుష్యం నిరోధించడానికి, అక్రమ వన్యప్రాణుల వ్యాపారం మరియు సాయుధ పోరాటం మరియు విపత్తులు, ఖనిజాలు మరియు లోహాల నిర్వహణ, సుస్థిరమైన మరియు స్థితిస్థాపకంగా ప్రభావితమైన ప్రాంతాల్లో పర్యావరణాన్ని రక్షించడంపై మౌలిక సదుపాయాలు వంటి 90 తీర్మానాలు గురించి ఐదు సెషన్‌లలో చర్చించారు. యు.యన్.ఇ.ఎ–6 వాతావరణ మార్పు, ప్రకృతి మరియు జీవవైవిధ్య నష్టం, కాలుష్యం మరియు వ్యర్థాల సంక్షోభాన్ని పరిష్కరించడంపై దృష్టిపెట్టింది. 190 దేశాలకు చెందిన సుమారు 5,600 మందికి పైగా వహిస్తున్న ప్రతినిధులు యు యన్ ఎన్విరాన్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రధాన కార్యాలయంలో జరిగిన అసెంబ్లీలో పాల్గొన్నారు. వారు వాతావరణ మార్పు, జీవవైవిధ్య నష్టం మరియు కాలుష్యాన్ని పరిష్కరించడానికి సమర్థవంతమైన స్థిరమైన బహుపాక్షిక చర్యలపై దృష్టి పెట్టారు.

ఈ 6వ సెషన్‌లో తీసుకున్న తీర్మానాలు : నీటి వనరులపై రిజల్యూషన్: వ్యవసాయ మరియు పారిశ్రామిక అవసరాల కోసం నీటి వనరులను నిర్వహించడంలో సమగ్ర వ్యూహాన్ని ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో అమలు ప్రయత్నాలను బలోపేతం చేయవలసిన అవసరాన్ని నొక్కి చెబుతుంది.

వాయు కాలుష్యంపై తీర్మానం: జాతీయ వాయు నాణ్యత పర్యవేక్షణ మరియు సామర్థ్యాన్ని పెంపొందించడం, గాలి నాణ్యతను మెరుగుపరచడానికి కార్యాచరణ ప్రణాళికలు మరియు విధానాలను అభివృద్ధి చేయడం మరియు అమలు చేయడంలో సమన్వయాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

భూమి క్షీణతపై తీర్మానం: సభ్య దేశాలను భూ పరిరక్షణ మరియు స్థిరమైన భూ నిర్వహణ పద్ధతులను ముందుకు తీసుకెళ్లాలని కోరింది. భూమి క్షీణత తటస్థతను సాధించడానికి మరియు కరువును తట్టుకునే శక్తిని పెంచడానికి కృషి చేస్తుంది. సముద్రం మరియు సముద్రాల పాలనపై తీర్మానం సముద్ర శాస్త్రం మరియు విధానానికి మధ్య అంతర్ముఖాన్ని బలోపేతం చేయడంతోపాటు సుస్థిర అభివృద్ధి లక్ష్యం14ను సమర్థవంతంగా నెరవేర్చడానికి అన్ని వాటాదారుల మధ్య సముద్ర విషయాలపై సహకారం మరియు సమన్వయాన్ని కొనసాగించడం వంటి కీలకమైన అవసరాన్ని నొక్కి చెప్పింది.

జనకమోహన్‌రావు దుంగ
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

శిథిలావస్థకు చేరువలో మండల విద్యా వనరుల కేంద్రాలు

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రములలోని మండల విద్యా వనరుల కేంద్రాలు శిథిలావస్థకు చేరువలో వున్నాయి.ప్రతీ ఏటా విద్యా వనరుల కేంద్రంలకు నిధులు మంజూరు అయినా వాటిని మరమ్మత్తులు చేయడం లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తువున్నారని ఆరోపణలు వస్తున్నాయి.ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని మండల విద్యా వనరుల కేంద్రం శిథిలావస్థకు చేరువలో ఉంది. మండల విద్యావనుల కేంద్రం పై భాగము పెచ్చులు గుడి సలాకులు సైతం బహిర్గతం కావడం వల్ల నిత్యం మండల విద్యావనముల కేంద్రానికి వచ్చే ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ విద్యా వనరుల కేంద్రం ఎప్పుడు కూలిపోతుందో అనేటువంటి ఆందోళనల మధ్య మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పని చేస్తున్నారు. జయశంకర్ జిల్లాలోని రేగొండ మండలం అతిపెద్ద మండలం. ఈ మండలంలో అనేక ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలు అధిక సంఖ్యలో ఉన్నాయి. నిత్యం ఏదో ఒక పని మీద ఉపాధ్యాయులు మండల విద్యా వనరుల కేంద్రానికి తరచుగా వస్తుంటారు. గత కొన్ని సంవత్సరాలు నుండి పై భాగంలో పెచ్చులూడి అవి కింద పడడం వల్ల సలాకలు బయటికి కనిపిస్తున్నాయి. ప్రతి ఏటా మండల విద్యావనుల కేంద్రం నిర్వహణకు మెయింటెనెన్స్ ఖర్చుల కింద రాష్ట్ర ప్రభుత్వము నుండి నిధులు విడుదలైన వాటితో మరమత్తు చేయించడం లేదనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఎంఆర్సి శిథిలావస్థకు చేరుకోవడం వల్ల ఉపాధ్యాయులకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు కూడా రేగొండ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నారు. ఇకనైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి రేగొండ మండల విద్యావనముల కేంద్రాన్ని మరమ్మతులు చేయాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

- కామిడి సతీశ్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా.9848445134.

దేశంలో మీడియా వక్రీకరణల నష్టం!

మీడియా వక్రీకరణల నష్టం ఈ సమాజంలో భారీగా జరుగుతున్నది. వాస్తవాలను క్రాస్ చెక్ చేసుకోకుండా చేస్తున్న వార్త కదనాలు సమాజంను తప్పుదారి పట్టిస్తున్నాయి.కలతలు సృష్టిస్తున్నాయి. నేల మీద నిజాలు తగ్గి, అబద్దాలు అందలం ఎక్కే పరిస్థితి వచ్చింది!అవే హెడ్ లైన్లుగా మారాయి.ఒక సామెత ఉంది రోగి కోరింది. వైద్యుడు ఇచ్చిన మందు ఒకటే నట, అలాగే పీఎం మోడీ కోరేది, అతని అనుకూల మీడియా చేసేది అతని కోరిక మేరకే" వసుధైక కుటుంబం"అలాగే విశ్వ మానవ కళ్యాణం, సర్వే జనాః సుఖినోభవంతు ఇవి మన పెద్దలు చెప్పిన మాటలు. వేదాలను ప్రామాణికాలుగా తీసుకునే హిందుత్వవాదులు ఆ వేద ఋషులు చెప్పిన ఈ మాటలను మాత్రం పట్టించుకోరు లేదా తుంగలోతొక్కుతారు. ఎంత గొప్ప మాటలు (వసుధైక కుటుంబం) భూమి మొత్తం ఒకే కుటుంబంగా ఉండాలని చెప్పిన మాట, విశ్వ మానవ కళ్యాణం అని కాంక్షించటం. ఇంత ఉదాత్తమైన అంశాలను ఆచరణలో ఎందుకు కోల్పోయాము ప్రశ్నించే వారు లేరు వారిని.



రాజస్థాన్ లోని కోట సమీపంలో ఒక పాఠశాలలో 40 శాతం ముస్లింలు,60 శాతం హిందువుల పిల్లలు కులమతాలకు అతీతంగా చదువుతున్నారు. దశాబ్దాలుగా అక్కడ ఎలాంటి బేధభిప్రాయాలు లేవు. ఇటీవల అక్కడి ముగ్గురు టీచర్లను 400 కిలోమీటర్ ల దూరం పనిష్మెంట్ గా బదిలీ చేసారు. ఆ ముగ్గురు తమకు కావాలని హిందూ, ముస్లిం విద్యార్థులు, టీచర్స్, పేరెంట్స్, ఆందోళన చేసారు. తహసీల్దార్ ఆఫీస్ ముందు ధర్నా కు దిగారు. మీర్జా ముజహిద్, షబానా, ఫెరోజ్ అనే ఈ టీచర్ ల మీద పాఠశాలలో అందరిని నమాజ్ చదివిస్తున్నారని ఆరోపరణ లు చేసి, కొందరు మతోన్మాదులు పిర్యాదులు చేశారు, లవ్ జిహద్ అంటూ తప్పుడు పిర్యాదులు చేయగా, ఇక విద్వేశాలను వ్యాప్తి చేయడానికే తాము ఉన్నామనే విధంగా కొన్ని జాతీయ ఛానల్స్ ఈ అబద్దపు విషయాన్ని ప్రచారం చేశారు. బ్రేకింగ్ లు పెట్టారు. ఇంకేముంది రాష్ట్ర విద్యా శాఖ మంత్రి రంగ ప్రవేశం చేసి ఆ ముగ్గురు టీచర్లను ఎలాంటి విచారణ లేకుండా బదిలీ చేసి, ఇంకా చర్యలు తీసుకుంటామని ప్రకటన చేసాడు. ఆ టీచర్ ల మీద ఆరోపణలు మొత్తం అబద్దం అని విద్యార్థులు, తల్లి, తండ్రులు, తోటి టీచర్లు చెబుతున్నప్పటికీ పట్టించుకోవడం లేదు. దేశంలో అసలు ఏం జరుగుతున్నది. 20 కోట్ల జనాభా ఉన్న ఒక వర్గం ప్రజలను టార్గెట్ చేసుకుని, ఒక పథకం ప్రకారం చేస్తున్న దాడులు ఏమిటి? వంద ఇండ్లు ఉన్నకాడ ఒకే ఒక్క సామాజివర్గం కు చెందిన ఒక వ్యక్తి ఇంటిని బుల్డోజర్ పెట్టి కూల్చేస్తారు. ఉత్తరఖాండ్ లో తాజాగా ఈ సంఘటన జరుగుతుంది. దేశం లోని చాలా చోట్ల ఈ బుల్ డోజర్ ల నీతి ఒక వైపు కొనసాగుతున్నది. మహిళల మీద దాష్టి కాల కు కారణం అయిన, బీజేపీ కి చెందిన ఎంపీ బ్రిజ్ భూషణ్, కుల్ దీప్ సింగర్ మీద చర్యలు ఉండవు. మహిళల మీద అత్యాచారం ఆరోపణలు ఉన్న వారికి మద్దతుగా జమ్మూ కాశ్మీర్ లో ర్యాలీ తీస్తే, అందులో ఇద్దరు మంత్రులు పాల్గొంటారు. ఒక సామాజిక వర్గం కు చెందిన వారిని ఒక కేంద్ర మంత్రి గోలి మారో సాలోంకు అంటాడు, లఖిమ్ పూర్ ఖేరిలో నలుగురు రైతులను, ఒక జర్నలిస్టును, తన వాహనం తో, కొడుకు ద్వారా తొక్కించి, ఢీ కొట్టించి చంపించిన కేంద్ర మంత్రి మీద చర్యలు ఉండవు! ఇలా చాలా ఉదాహరణలు ఉన్నాయి. కేవలం అధికారం కోసం, రెచ్చగొట్టే, మనుషుల మధ్యన విభేదాలు సృష్టించే,మాటలు,విద్వేష ఉపన్యాసాలు మాత్రమే స్టోరీలు, వార్తలు అనుకునే వారు, తమ విధానాలను మార్చుకోవాలి. కేవలం పీఎం నరేంద్ర మోడీ ర్యాలీలకు, సభలకు మాత్రమే జనం వస్తున్నారని, అబ్ కి బార్ 400 పార్ అంటూ చెప్పే వారు, రాసే, చూయించే వారికి, బీహార్ లో ప్రస్తుతం అక్కడి మాజీ డిప్యూటీ సీఎం, ఆర్జెడి నేత తేజస్వి యాదవ్ యాత్ర లకు, సభలకు వస్తున్న జనం కనపడడం లేదు. ఆ యువత కేరింతలు కనబడడం లేదు. ఏడాదిన్నర కాలంలో దేశంలో ఎక్కడ లేని విధంగా తేజస్వి యాదవ్ డిప్యూటీ సీఎం గా ఉండి, పది లక్షల ఉద్యోగాల హామీ ఇచ్చి,4.5 లక్షల ఉద్యోగాలు కల్పించి, సంచలనం సృష్టించాడు. అక్కడి సీఎం నితీష్ కుమార్ బీజేపీ వైపు పల్టీ కొట్టడం వల్ల డిప్యూటీ సీఎం పదవి నుంచి తేజస్వి దూరం అయినప్పటికీ, జనం విశ్వాసం ను పొందుతున్నాడు,జనం లో తిరుగుతున్నాడు.ఆయన పట్ల యూత్ లో ఎంత విశ్వాసం ఉన్నదో, ఆయన విశ్వాస యాత్ర రెస్పాన్స్ చాలా స్పష్టం చేస్తున్నది. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఈ విషయం రుజువు కూడ కానున్నది. అటు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ న్యాయ యాత్ర కు వస్తున్న జనం మొత్తంగా యూపీ లో మాజీ సీఎం అఖిలేష్ యాదవ్, రాహుల్ గాంధీ జోడి, ఢిల్లీలో అక్కడి సీఎం కేజీరీ వాల్ కాంగ్రెస్ మధ్యన దోస్తానా ఇప్పుడు బీజేపీ కి కొంత ఇబ్బంది కరమే అనక తప్పదు. దేశంలో ఇంత జరుగుతున్నా ప్రభుత్వ చంకలో, ఒడిలో మీడియా కు మాత్రం అబ్ కి బార్ బీజేపీ కో 400 పార్, పీఎం మోడీ సర్కార్ ఒక్కటే కనిపిస్తున్నది. వారి విద్వేశ, ఏక పక్ష కార్యక్రమం ల ను తొలగించాలని సుధీర్ చౌదరి, అమన్, లాంటి నలుగురు యాంకర్లకు ఎన్డిఎస్ఎస్ఎ ఫైన్ లు వేసినా, హెచ్చరికలు చేసినా, వారికి, వారి లాంటి ఇతరులకు, ఛానల్స్ కు బుద్ధి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు!మదర్ అఫ్ డెమోక్రసీ ని, ఫాదర్ అఫ్ పవర్ అణిచి వేస్తున్న పరిస్థిని అర్థం చేసుకోవాలి!అప్పుడు గాని మూడేండ్లుగా ఎలాంటి కారణం లేకుండా జైలులో ఉన్న ఓమర్ ఖాలిద్ లాంటి యువ మేధావుల ఆరాటం, పోరాటం గురించి అర్థం అవుతుంది!షాహిన్ బాగ్ లో జరిగిన ఆందోళన గురించి,మనకు బుక్కెడు బువ్వ పెడుతున్న రైతుల బతుకు పోరాటం, స్టాన్ స్వామి చావు గురించి,మన సీనియర్ జర్నలిస్టులు, మన తెలంగాణ లో మార్కండేయలు, కందుకూరి రమేష్ బాబ, లాంటి వారికి ఇటీవల ఇచ్చిన ఇజ్జత్ దావ, నోటీసుల గురించి, వేణుగోపాల్ ఇంటిలో సోదాల గురించి అర్థం అవుతుంది.సోయి వస్తుంది.అందుకే కనీసం అర్థం అయ్యో వారు అయినా కలవాలి! మాట్లాడుకోవాలి! అభిప్రాయాలు పంచుకోవాలి! ఫర్దర్ నిర్ణయాలు చేసుకోవాలి! హక్కుల కోసం రోడ్డెక్కాలి!ఎంతకాలం నీది ఆ సంగం, నాది ఈ సంగం అంటూ దూరం ఉంటాం! ఛలో గలేమిలో! ఖందేసే, ఖన్దా మిలావో, హాత్ సే హాత్ జోడో!ఆజావో ఖేలా అప్నా షురూ కరెంగే!సచ్చే ఖలం కి పెహ్ చాన్ కో దిఖానా హై! హమ్ సబ్ ఏక్ హై! సబ్ కో బతాన హై! ఆవాజ్ దేనా హై! గూంజ్ సునానా హై!

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

నిరంతరం అభ్యసించు

ప్రపంచమే ఉత్తమ గ్రంథం
కాలమే ఉత్తమ గురువు
ప్రకృతే పాఠ్య /విద్యా ప్రణాళిక
జ్ఞానం సూర్యుడిలా ప్రకాశించడానికి
అజ్ఞానం మేఘంలా విచ్చుకోవడానికి
వ్యక్తిత్వం సమగ్రంగా వికసించడానికి
సాటి మనిషి పట్ల సోదర భావం ప్రగాఢంగా అల్లుకోవడానికి
సంఘ జీవనం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లడానికి
"సాధన, అభ్యాసం" "తపస్సులా" నిరంతరం సాగాలి..!
ఊపిరి పోసుకున్న దశ నుంచి ఊపిరి వదిలే వరకు
ప్రతి మనిషి నిత్య విద్యార్థి కావాలి నిరంతరం "అభ్యాసం" చేయాలి
శిల శిల్పంగా మారినట్లు ,మోడు పుష్పించినట్లు..!
మనిషి,మనీషిగా "పరివర్తన" చెందాలి..
ప్రకృతే విలువైన పాఠశాల..!
కొండలు, కోనలు,చెట్టూ , పుట్టా, నదీ ,నదాలు అద్భుతమైన పాఠాలు..!
"అధ్యయనమే అజ్ఞానాంధకారాన్ని తొలగించగలదు"..!
అనంతమైన విశ్వ రహస్యాల్ని తెలుసుకోవడానికి ఉపకరించేది "అభ్యసనమే"..
నిన్ను నీవు దర్శించుకోవాలంటే..!
నువ్వొక జ్ఞాని లా మారాలంటే "అభ్యసనం" ఆవశ్యకం..!
కిరాతుడు వాల్మీకిగా, వేమన యోగిగా, సిద్ధార్థుడు బుద్ధుడిగా, పరివర్తన చెందినట్లు..!
"నిరంతరం అభ్యసించు"...!

డాక్టర్ మహమ్మద్ హసన్
సహాయ ఆచార్యులు
సెల్ :9908059234

ఆమె గొప్పేంటి?

ఆమెకు విలువ
ఇస్తున్నారంటే..
ఆమె కట్టుకున్నోడి లక్షల
జీతాన్ని చూసి....
అంతే తప్ప ఆమె దగ్గర
చెప్పుకోడానికి ఇసుకంత
కూడా ఏమి లేదు
నిన్ను దూరం పెడ్తున్నారంటే
నువ్వు కట్టుకున్నోడి జీతం
చిల్లర పైసలని....
ఎక్కిన విమానం..
దిగిన కారు...
కొట్టుకున్న సెంటు...
పట్టుకున్న పర్సు...
కట్టుకున్న
పీతాంబరం...
పెట్టుకున్న పచ్చల
హారం..
అన్ని మధ్యలో వచ్చినవే..
తంతే పోయి పూల బుట్టల
పడ్డ జీవితం ఆమెది....
ఒక మగాడు పక్కన ఉంటేనే
వచ్చే దర్బం ఆమెది...
ఎదుటి వాళ్ళ తప్పులు
లెక్కపెట్టడం లో ఆమె డిగ్రీలు
చేసింది....
ఒక ఆడదాని దుఃఖం ఆమె
ఇంటి చీపిరికి తెలిసినంతగ
కూడా తనకి తెలియదు...
తన చెమటతో నాలుగు
పైసలు సంపాదించలేని
ఆమె...
మా లాంటి ఆడవాళ్ళ
ముందర ఎప్పుడూ
తక్కవే...

తుమ్మల కల్పన రెడ్డి
9640462142

కార్మికుల భద్రతే జాతీయ భద్రత

ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారతదేశము కూడా వి ముందువరులో ఉంటుంది. దీనికి కారణం ఇప్పటికీ భారతదేశంలో 44 శాతం మంది ప్రజలు వ్యవసాయ రంగం మీద ఆధారపడి ఉండటం. 25 శాతం మంది ప్రజలు పరిశ్రమలలో పనిచేస్తున్నారు 33 శాతం మంది ప్రజలు సేవారంగంలో పనిచేస్తున్నారు. వీరిలో దాదాపుగా 92 శాతం మంది ప్రజలు అసంఘటిత రంగంలో పనిచేయటం ఈ అసాంఘిక తరంగంలో పనిచేసేటువంటి వారికి ఎలాంటి భద్రతా సౌకర్యాలు లేకపోవడం ఆలోచించగలిగిన విషయం. మార్చి 4 జాతీయ భద్రత దినోత్సవ దినోత్సవం సందర్భంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వివిధ రంగాలలో పనిచేసే కార్మికులు వారికి కావాల్సిన భద్రత సౌకర్యాలు దానిలో ప్రభుత్వం పాత్ర గురించి అవగాహన కల్పించాల్సిన అవసరము ప్రభుత్వాలకి పారిశ్రామికవేత్తలకి ఎంతైనా ఉంది.



ప్రతి సంవత్సరం మార్చి 4న జాతీయ భద్రతా దినోత్సవం జరుపుకుంటాం. జాతీయ భద్రతా దినోత్సవం లో భాగంగా కర్మాగారాల్లో పని చేసేటటువంటి కార్మికులకు కావలసిన భద్రత ఏర్పాటను చేయటం వారికి భద్రత మీద అవగాహన కల్పించాల్సిన అవసరము ఆయా పారిశ్రామిక వేతలకి మరియు ప్రభుత్వానికి ఉంది. 1966 లో భారత ప్రభుత్వం కార్మికుల భద్రత గురించి చర్చించడానికి జాతీయ భద్రతా మండలిని ఏర్పాటు చేసింది. 1972 నుండి ప్రతి సంవత్సరం మార్చి 4న జాతీయ భద్రతా దినోత్సవం జరుపుకోవడం మొదలుపెట్టారు. ఈ దినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యం పని ప్రదేశాలలో భద్రత, ఆరోగ్యం మరియు పర్యావరణం పట్ల అవగాహన పెంచడం. పని ప్రదేశాలలో ప్రమాదాలను నివారించడం.ప్రతి సంవత్సరం వేలాది మంది కార్మికులు పని ప్రదేశాలలో ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ దినోత్సవం ద్వారా కార్మికులలో భద్రతా చైతన్యం పెంచి ప్రమాదాలను నివారించవచ్చు.ఆరోగ్యకరమైన పని వాతావరణం. ఈ దినోత్సవం ద్వారా పని వాతావరణాన్ని ఆరోగ్యకరంగా ఉంచడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.పర్యావరణ పరిరక్షణ. పరిశ్రమల వల్ల పర్యావరణానికి హాని కలిగే అవకాశం ఉంది. ఈ దినోత్సవం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.సమావేశాలు, సెమినార్లు.భద్రత, ఆరోగ్యం మరియు పప్రదర్శనలు. భద్రతా పరికరాల ప్రదర్శనలు నిర్వహించబడతాయయి అవగాహన కార్యక్రమాలు. ప్రజలలో భద్రత, ఆరోగ్యం మరియు పర్యావరణం పట్ల అవగాహన పెంచడానికి ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహించబడతాయి. జాతీయ భద్రతా దినోత్సవం ఒక ముఖ్యమైన దినోత్సవం. ఈ దినోత్సవం ద్వారా పని ప్రదేశాలలో భద్రత, ఆరోగ్యం మరియు పర్యావరణం పట్ల అవగాహన పెంచడం ద్వారా మనం ఒక సురక్షితమైన మరియు ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చు. జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ భద్రత, ఆరోగ్యం మరియు పర్యావరణం పట్ల తమ బాధ్యతను గుర్తుంచుకోవాలని అవసరం ఎంతైనా ఉంది.

పారిశ్రామిక భద్రతా స్థితి మరియు చట్టాలులిభారత దేశంలో కార్మిక భద్రతకు సంబంధించి అనేక చట్టాలు నిబంధనలో ఉన్నాయి కర్మాగారాల చట్టం 1948 గనుల చట్టం 1952 మరియు విద్యుత్ చట్టం 2023 వంటివి కొన్ని ముఖ్యమైనవిగా చెప్పుకోవచ్చు ఈ చట్టాలు ఉన్నప్పటికీ వాటి అమలు సరిగ్గా జరగటం లేదు తనిఖీలు సరిగ్గా లేకపోవడం అధికారులు అలసత్వం కారణంగా చాలా పరిశ్రమలలో భద్రతా నిబంధనలో పాటించడం లేదు దీని కారణంగా భారతదేశ వ్యాప్తంగా పరిశ్రమలలో అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నయి. అగ్ని ప్రమాదాలు విద్యుత్ ప్రమాదాలు మరియు విషపూరితమైన వాయువులు లీకేజీలు వంటివి కొన్ని ముఖ్యమైన ప్రమాదాలు జరుగుతున్నాయి దీనివల్ల దేశంలో అనేకమంది గాయాల పాలవుతున్నారు మరణాలు కూడా సంభవిస్తున్నాయి ఈ ఈ ప్రమాదాల్లో దాదాపు భారతదేశంలో 40000 కి పైగా పారిశ్రామిక ప్రమాదాలు జరుగుతున్నాయి వాటిలో 2500 మంది కార్మికులు మరణిస్తున్నట్లు అంచనా. కాలం చెల్లిన యంత్రాలతో పనిచేయటం భద్రతా పరికరాలు లేకపోవడం కార్మికులకు భద్రతకు సంబంధించిన శిక్షణ లేకపోవడం పరిశ్రమకు సంబంధించిన అధికారుల నిర్లక్ష్యం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి.

పరిశ్రమలలో భద్రతా చట్టాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ప్రభుత్వాల మీద ఉంది అదేవిధంగా పనిచేస్తున్నటువంటి పరిసర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి కార్మికులకు అవగాహన కల్పించాల్సిన అవసరము పారిశ్రామికవేత్తలకి ప్రభుత్వానికి ఉంది. కార్మికులకు పనిచేయటానికి కావలసిన ఆధునిక యంత్రాలను అందుబాటులో ఉంచాల్సిన అవసరం పారిశ్రామికవేత్తల మీద ఉంది. భారతదేశంలో పారిశ్రామిక భద్రత ఒక ముఖ్యమైన సమస్య ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వము పరిశ్రమ యజమానులు మరియు కార్మికులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా పరిశ్రమలు తోడ్పడాల్సినటువంటి అవసరం ఉంది పరిశ్రమల అభివృద్ధికి కావాల్సినటువంటి ఎక్కువ గనులను త్రవ్వడం వల్ల కూడా ప్రకృతి పరమైనటువంటి వైపరీత్యాలు భూకంపాలు రావడం జరుగుతుంది. అంతేకాకుండా గాలి నీరు కలుస్తానికి గురవుతున్న దీనివల్ల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. కాబట్టి జాతీయ భద్రత దినోత్సవం అంటే కర్మాగారాల్లో పని చేసేటప్పుడు కార్మికులు మాత్రమే కాదు వారి పరిసర ప్రాంతాలను కూడా పరిరక్షించాల్సినటువంటి అవసరము ఆవశ్యకత పరిశ్రమలపై ప్రభుత్వాలు పై ఉంది కాబట్టి ప్రజలలో భద్రత పరమైనటువంటి చైతన్యం తీసుకొచ్చి దేశభద్రత ఏ కాదు పారిశ్రామిక భద్రత కార్మికుల భద్రత ప్రజల భద్రత కూడా చాలా అవసరం దేశ అభివృద్ధిలో అని ప్రజలకు తెలియజేసి పాలకులు వీటి మీద అవగాహన కల్పించాల్సినటువంటి అవసరం ఎంతో ఉంది. పనిలో పరిశ్రమలో భద్రతా చర్యలను చేపడతాము దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం.

(మార్చి 4 జాతీయ భద్రతా దినోత్సవం సందర్భంగా..)

పట్టేటి రాజశేఖర్
ఫౌండర్ అండ్ చైర్మన్ ఆఫ్
ఎల్సాస్ ఫౌండేషన్
9441714481

ప్రభుత్వాల నిర్లక్ష్యం..

పార్ట్ టైం అధ్యాపకులకు శాపం

20 సంవత్సరాలుగా ప్రభుత్వాలు ఉన్నత విద్యపై నిర్లక్ష్యం, ఉదాసీన వైఖరిని అవలంబిస్తున్నాయి. తెలంగాణ ఉద్యమ కాలంలో ఉద్యమ కేంద్రాలుగా బాసిల్లిన విశ్వవిద్యాలయాలు గత పదేళ్లుగా ప్రభుత్వ ఆలన, పాలన లేక నిర్వీర్యమైనాయి. ప్రైవేట్ విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు నిధుల కేటాయింపులు, విధుల కేటాయింపులలో కూడా కోత విధించారు. దీంతో స్వయం ప్రతిపత్తి కలిగిన విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం వైపు చూడాల్సిన దుస్థితి ఏర్పడింది ఏ విద్యాసంస్థలో కూడా నాలుగు, ఐదు రకాల ఉపాధ్యాయులు ఉండరు. కానీ నేడు తెలంగాణలోని విశ్వవిద్యాలయాలలో రెగ్యులర్, టైం స్కేల్, కాంట్రాక్ట్, పార్ట్ టైం, లంసం పేరుతో ఉపాధ్యాయుల విభజన చేసిన ఘనత ప్రభుత్వాలకే దక్కుతుంది. గత 20 సంవత్సరాలుగా విశ్వవిద్యాలయాలలో శాశ్వత నియామకాలు లేకపోవడంతో ఇన్ని రకాల నియామకాలు చేయవలసి వచ్చింది. ఈ నియామకాలకు రాష్ట్రవ్యాప్తంగా ఒకే రకమైన నియమ నిబంధనలు లేకపోవడం కడు శోచనీయం. అంతేకాక 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న పార్ట్ టైం ఉపాధ్యాయులను పట్టించుకోకపోవ డమే నేటి సమస్యలకు మూలం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ప్రభుత్వం 16 బోధన తరగతులు కలిగిన పార్ట్ టైం అధ్యాపకులకు కాంట్రాక్ట్ అధ్యాపకులుగా పదోన్నతి కలిగించి, వారికి నెల నెల జీతం వచ్చేలా ఒక నిబంధనలు విధించారు. కొంతకాలం ఈ నియమం అమలులో ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఈ నిబంధనను తీసి వేస్తూ, తమ అనుమతి లేనిదే విశ్వవిద్యాలయాలలో ఎలాంటి నియామకాలు చేపట్టరాదని గత ప్రభుత్వం ఒక నిబంధన విధించింది. ఈ నిబంధనలే విశ్వవిద్యాలయాల పాలిట శాపంగా మారి, విశ్వవిద్యాలయ అధికారులకు సంకెళ్లు వేసినట్లు అయింది. దీంతో విశ్వవిద్యాలయ అధికారులు తమ పాలనకు అనుకూలంగా, విశ్వవిద్యాలయ అభివృద్ధికి తగిన విధంగా నియామకాలు చేసే అధికారాన్ని కోల్పోయారు. విశ్వవిద్యాలయాల అధికారులు ప్రతి చిన్న పనికి ప్రభుత్వం వద్దకు వెళ్లి , ప్రభుత్వాన్ని ఒప్పించి నిర్వహించ వలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రభుత్వం, విశ్వవిద్యాలయ అధికారుల మధ్యలో పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలు అగమ్య గోచరంగా మారాయి. మూడు, నాలుగు నెలలకు ఒకసారి బిల్లులు ఇవ్వడంతో, వారు కుట

మహిళల ఆర్థిక సాధికారతకు

హెూప్ ఫౌండేషన్ పెద్దపీట

చైర్మన్ కొండా విజయ్ కుమార్

శేరిలింగంపల్లి, మార్చి 3 (జనం సాక్షి) : నిరుపేద జీవితాన్ని గడుపుతూ స్వయం శక్తితో ఆర్థికంగా నిలదొప్పుకోవాలనుకునే మహిళలకు హెూప్ ఫౌండేషన్ సహకరించడానికి ఎప్పుడూ ముందు వరుసలో ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయకుమార్ అన్నారు. ఈ మేరకు ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొండా విజయ్ కుమార్ చందానగర్ డివిజన్ పరిధి కూడా కాలనీకి చెందిన నాలుగో కుటుంబాలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కీలకమైన కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తుంటారని, ఆర్థికంగా ఆ కుటుంబం బాగుండాలంటే తప్పకుండా కుటుంబంలోని మహిళా పాత్ర క్రియాశీలంగా ఉండాల్సి ందేనని విజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. మహిళలు ఆర్థిక సారధికార తను సాధించిన రోజున కుటుంబ వ్యవస్థ, సమాజమనుగడ నిర్మాణాత్మ కంగా ముందుకు తాగుతాయని కొండా విజయ్ తెలిపారు. అందుకే హుడా కాలనీ పరిధిలోని 4 కుటుంబాలు, తద్వారా మరికొన్ని కుటుంబాలు కుటుంబ పోషణతోపాటు ఆర్థిక స్వావలంబనను అలవర్చుకోవడానికి కుట్టు మిషన్లను అందజేయడం జరిగిందన్నారు. లయన్స్ క్లబ్ హైద్రాబాద్ హెూప్, హెూప్ ఫౌండేషన్‌లు స్వయం ఉపాది కల్పించడంలో భాగంగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తమ క్లబ్ ద్వారా ఇప్పటివరకు ఏన్నో కుటుంబాలకు కుట్టు మిషన్లను అందచేసినట్లు విజయ్ కుమార్ తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగించనున్నామని, వేసవి కాలంలో పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఆధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, చంద్రశేఖర్, సాయి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు

బైండ్ల కులస్తుల రాజకీయంగా ముందుకు సాగాలి

బైండ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్

వికారాబాద్ రూరల్ మార్చి 3 (జనం సాక్షి)

బైండ్ల కులాస్తులు రాజకీయంగా అన్ని రంగాల్లో ముందుకు సాగాలని వికారాబాద్ జిల్లా బండ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం రోజు రైల్వే కమిటీ నిలయంలో జరిగిన రాష్ట్ర బైండ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. వికారాబాద్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బైండ్ల సంఘం అధ్యక్షులు రాంచందర్ ఉపాధ్యక్షులు రాములు కంది, రామచందర్ ప్రధాన కార్యదర్శ బైండ్ల యాదగిరి, కిష్టయ్య పల్లి, ప్రధాన కార్యదర్శి బి యాదగిరి కుల్కచర్ల పటాన్ చెరువు కుమార్, ముఖ్య అతిథులుగా కార్యదర్శులు అన్నారం శ్రీను, సునీల్ అక్నాపూర్ సంగారెడ్డి రంగారెడ్డి వికారాబాద్ జిల్లాల నుండి పలు గ్రామల బైండ్ల కుల సంఘ నాయకులు, వికారాబాద్ జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న వికారాబాద్ జిల్లా అధ్యక్షునిగా లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి రాములు ఉపాధ్యక్షులు బైండ్ల నర్సింలు, సలహాదారులుగా బిచ్చన్నా నస్కల్ టీచర్, కోశాధికారిగా శీను, తదితరులు పాల్గొన్నారు

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మహిళలకు సముచిత స్థానం

బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 03 (జనం సాక్షి) :

భారతదేశంలో, భారతీయ సమాజంలో మహిళలు అన్ని రంగాలలో దూసుకెళ్తూ పురుషులతో సమానంగా రాణిస్తున్నారని తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ఏం రవి కుమార్ యాదవ్ అన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి గచ్చిబౌలి స్టేడియం ఆవరణలో ఆదివారం భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నేతృత్వంలో 'నారీశక్తి వందన్ 3 కె రన్' పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి తదితరులతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి ఎంతో ఉత్సాహంగా 3 కె రన్ ను పూర్తి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి తో కలిసి ఆయన మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న ధ్రుడ సంకల్పంతో భారత ప్రధాని

నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం వారికి అనేక అంశాలలో ప్రాధాన్యతనిస్తూ సమన్యాయం కల్పించడం జరుగుతుందన్నారు. దేశంలోని మహిళలు అన్ని రంగాల్లో పోటీ పడి రాణించాలన్నదే భారతీయ జనతా పార్టీ అభిమతమన్నారు. ప్రతి మహిళా ఒక శక్తియని, వారికి అన్ని చోట్ల ప్రాధాన్యతను ఇవ్వాలని, పురుషులతో పాటు సమాన హక్కులు కల్పించి సమన్యాయం చేయాలన్నారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో మహిళలకి 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం ప్రతి మహిళకు దక్కిన అరుదైన గౌరవం అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి గీత, మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్పందన, జిల్లా నాయకలు వరలక్ష్మి, విద్యా పాండే, మాధవీలత, శివా సింగ్, గోపాల్, రన్ కి విచ్చేసిన నారీమణులు తదితరులు పాల్గొన్నారు.

భార్యతో గొడవపడి భర్త అదృశ్యం

జవహర్ నగర్, మార్చి 3, జనంసాక్షి :

భార్యతో గొడవ పడి భర్త అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ నాగరాజ్ కథనం ప్రకారం..జవహర్ నగర్ బాలాజీనగర్ లోని వెంకటేశ్వరకాలనీలో కేతావత్ రవి, భార్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి నివాస ముంటున్నాడు. ఈ నెల 2న భార్యభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో కేతావత్ రవి(36) ఇంట్లో చెప్పకుండ బయటకు వెళ్ళి ఇంత వరకు తిరిగి రాలేదు. దీంతో రవి ఆచూకి కోసం చుట్టుప్రక్కల, బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానంలో బిజెపి జెండా ఎగరవేస్తాం..

చర్లపల్లి డివిజన్ బిజెపి.

కాప్రా, మార్చి 3 (జనం సాక్షి)

మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను ఆదివారం శామీర్పేటలోని ఆయన నివాసంలో ఉప్పల్ నియోజక వర్గంలోని చర్లపల్లి డివిజన్ బిజెపి అధ్యక్షుడు డి నాదం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా రానున్న సార్వత్రిక ఎన్నికలలో మల్కాజ్గిరి పార్లమెంటు స్థానం లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను గెలిపించి, నరేంద్ర మోధిని మూడోసారి ప్రధానమంత్రిని చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు మెంబర్ మచ్చ లక్ష్మణ్ గౌడ్, భారతీయ జనతా యువ మోర్చా జిల్లా అధ్యక్షులు చల్ల ప్రభాకర్, మహిళా మోర్చా అసెంబ్లీ కో కన్వీనర్ నాగమణి, డివిజన్ ప్రధాన కార్యదర్శి దూడల రామకృష్ణ గౌడ్, డివిజన్ యువ మోర్చా అధ్యక్షులు వరగంధం రాంబాబులు కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

తూంకుంట మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు కృషి

కమిషనర్ వెంకట్ గోపాల్

శామీర్ పేట్ మార్చి 03 (జనం సాక్షి):

తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ దేవరయాంజల్‌లోని 8,10,11,13,16 వార్డులో పర్యటించి స్థానిక సమస్యలపై మరియు జరుగు తున్న అభివృద్ధి పనులను సమీక్ష చేసి సదరు కాంట్రాక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , ప్రైమరీ మరియు అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్స్‌కు సంబందించిన సమస్యలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సింగాయిపల్లి లోని సైనిక్ కాలనీలో డ్రైనేజీ సమస్యపై స్థానిక పరిశీలన, వైకుంఠ దామము యొక్క పెండింగ్ పనులు చేపట్టడం కొరకు సంబంధిత అధికారులకు సూచనలు అందజేశారు.వార్డులలో డ్రైనేజీ సమస్య రోడ్ల సమస్య ఎలక్ట్రికల్ సమస్యలపై సమీక్షించారు. వర్షాకాలంలో గత అను భవాలు దృష్టిలో ఉంచుకొని డ్రైనేజీ సమస్యలను వెంటనే చేపట్టి అట్టి ఇబ్బందులను అధిగమించడానికి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. 10 వ వార్డులో కరెంటు స్థంబాల పై చెట్ల కొమ్మలు వల్ల విద్యుత్ సరఫరాలో

అంతరాయం ఉన్నదని పురపాలక సంఘ పరిధిలోని అన్ని వార్డులో క్షేత్ర స్థాయి పరిశీలన చేసి ప్రజలకు కావాల్సిన మౌళిక వసతులు మున్సిపాలిటీ నుండి కల్పిస్తామని మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ తెలియజేశారు.

వ్యాపారస్తులందరూ దుకాణాలకు ప్రమాద భీమా చేయించుకోవాలి

ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

తాండూరు మార్చి 3(జనం సాక్షి)

వ్యాపారస్తు లందరూ తమతమ దుకాణాలకు ప్రమాద భీమా చేయించుకోవాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని మార్వాడీ బజార్‌లో శనివారం రాత్రి ప్రమాదవశాత్తు దగ్ధమైన ఎలక్ట్రానిక్ షాపును ఆదివారం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం పరంగా అండగా ఉంటామని అలాగే వ్యాపారస్తులందరూ కూడా ప్రమాద భీమా చేయించుకోవాలని ఇలాంటి అనుకొని సంఘటనలు జరిగినప్పుడు నష్టపోయినదానికి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందే అవకాశం ఉందని అన్నారు.

అర్ధరాత్రి పిస్తా హౌస్‌లో భోజనం లేదన్నందుకు వీరంగం సృష్టించిన ఆరుగురు దుండగులు

రాజేంద్రనగర్, మార్చి 3 (జనం సాక్షి)

రాజేంద్రనగర్‌లోని ఉప్పరపల్లి పిస్తా హౌస్, మండి హెూటల్లో అర్ధరాత్రి భోజనం లేదని చెప్పడంతో హెూటల్‌లో కొందరు దుండగులు వీరంగం సృష్టించారు. హెూటల్ యాజమాన్యంలో కస్టమర్ ఫిర్యాదు మేరకు అత్తాపూర్ ఇన్స్పెక్టర్ వెంకట్రాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం అర్ధరాత్రి 12 తర్వాత ఆరుగురు వ్యక్తులు హెూటల్లోకి ప్రవేశించి భోజనం వడ్డించాలని కోరారు. అర్ధరాత్రి కావడంతో భోజనం అయిపోయిందని యాజమాన్యం తెలపడంతో కోపోద్రిక్తులైన ఆరుగురు దుండగులు ఆగకుండా విచక్షణారహితంగా కేకలు వేస్తూ హెూటల్లో భయాందోళలన కరమైన వాతావరణం సృష్టించి హెూటల్ లోని వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు అక్కడే టేబుల్ లపై భోజనం చేస్తున్న కస్టమర్లపై, యాజమాన్య సిబ్బందిపై దాడి చేయడంతో పాటు పిడుగులు గుద్దారు. అనంతరం అక్కడి నుంచి నిష్క్రమిస్తూ పలు ద్విచక్ర వాహనాలను ధ్వంసం చేస్తూ అక్కడి నుంచి పారిపోయారు. ఈ ఘటనపై అత్తాపూర్ ఇన్స్పెక్టర్ వెంకట్రాంరెడ్డిని వివరణ కోరగా నిందితులను పట్టుకునేందుకు ఇప్పటికే సిసి పుట్టేజిల ఆధారంగా పోలీసు బృందాలు రంగంలోకి దిగి గాలిస్తున్నాయని, గతంలో వీరు రౌడీషీటర్ల లేక వేరే ఇతర నేరాలకు పాల్పడిన ఘటనలు ఉన్నాయా అనే కోణంలో క్షుణ్ణంగా విచారణ చేపడుతున్నామని ఇన్స్పెక్టర్ తెలిపారు.

ఇష్టానుసారంగా హెూటల్ నిర్వహణ

నిబంధనల ప్రకారం 11 గంటలకే మూసివేయాల్సిన హెూటల్స్ అర్ధరాత్రి వరకు హెూటల్ నిర్వహించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పోలీసు ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ప్రజల దప్పికను తీర్చడం మహా గొప్ప పుణ్య కార్యం

జంషర్ట్ పూర్ సర్పంచ్ నూరోద్దీన్

వికారాబాద్ రూరల్ మార్చి 3 (జనం సాక్షి)

దాహంతో అల్లాడుతున్న ప్రజల దప్పిక తీర్చడం మహా గొప్ప పరిణామం అని జంషెడ్పూర్ గ్రామ సర్పంచ్ మహమ్మద్ నూరుద్దీన్ పేర్కొన్నారు. ఆదివారం వికారాబాద్ నియోజకవర్గంలోని జంషెడ్పూర్ గ్రామంలో టిప్పు సుల్తాన్ సోషల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా అల్లా చూపిన మార్గంలో నడుస్తూ పుణ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనోళ్ళు పొందాలని ఆయన అన్నారు. యువకులు సొంత నిధులతో ఇలాంటి కార్యక్రమాలు చేయడం శుభ పరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిప్పు సుల్తాన్ సోషల్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఫసియుద్దీన్, కాంగ్రెస్ డిఆర్ఎస్ టిప్పు సుల్తాన్, సోషల్ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి 50,000 విరాళాన్ని అందించిన క్రైమ్ కానిస్టేబుల్

ఇబ్రహీంపట్నం, మార్చి 03 (జనం సాక్షి)

మంచాల మండల కేంద్రంలో నిర్మిస్తున్న శ్రీ హరిహర మహా క్షేత్రా ఆలయ పునర్నిర్మాణానికి సహకారం అందించాలని ఆలయ నిర్వహకులు కోరగా తక్షణమే స్పందించిన మంచాల గ్రామానికి చెందిన మీర్పేట్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ బ్రాంచ్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అశ్వాల శివరాజు తనవంతుగా 50వేల రూపాయలను ఆలయ నిర్వహకులకు ఆదివారం అందించారు. దేవాలయాలు మన సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని, మన సనాతన ధర్మాన్ని దైవభక్తిని ఇనుమాడింప చేయడంలో దేవాలయాల ప్రాముఖ్యత ఎంతైనా ఉందన్నారు.

మల్కాజ్గిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపిస్తాం

అల్వాల్, మార్చి 03 (జనం సాక్షి)

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను ఎంపిక చేసినందుకు బిజెపి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతూ అల్వాల్ సర్కిల్ బిజెపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ సుపరిపాలన ప్రజలు మూడవసారి విజయ దంతాన్ని మోవించబోతున్నారని వారు సంతోష వ్యక్తం చేశారు. మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి ఈటెల రాజేందర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి నియోజకవర్గం కో కన్వీనర్ మల్లికార్జున గౌడ్, దండుగుల వెంకటేష్, డివిజన్ అధ్యక్షులు కార్తీక్ గౌడ్, రవి, కిరణ్, అజయ్, మాణిక్య రెడ్డి, లక్ష్మణ్, మల్లికార్జున యాదవ్, అజిత్ సాయి, బన్సీలాల్, వినయ్, శంకర్, రామ్ సింగ్, సుజాత, కరుణశ్రీ, పద్మిని, అరుణ, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
04 మార్చి 2024

3 వేల కొత్త బస్సులు కొంటాం..!

3 వేల మంది ఆర్టీసీ ఉద్యోగుల నియామకం చేస్తాం

- రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- ఉచిత మహిళా ప్రయాణికులతో ముచ్చటించిన మంత్రి
- బస్సులో ప్రయాణిస్తూ షాద్ నగర్ చేరుకున్న మంత్రికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే శంకర్

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. పాలమూరు జిల్లాలో గౌడ సంఘ సమావేశానికి రానున్న సందర్భంగా ఆయన మార్గమధ్యలో కాన్వాయ్ ఆపి నారాయణపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఎక్కారు. బస్సులో ప్రయాణిస్తూ బస్సులోని ప్రయాణికులతో మాట్లాడారు. బస్సులో ఆయన కూర్చోకుండా నిల్చుండే ప్రయాణికులతో ఉచిత ప్రయాణం గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళ ప్రయాణికులతో వారి క్షేమ సమాచారం అడిగి తెలుసుకోవడంతో పాటు ఉచిత ప్రయాణం ఎలా ఉందని అందరిని అడిగారు. ఉచిత ప్రయాణం పట్ల మహిళా ప్రయాణికులు ఎంతో సంతోషం వ్యక్తం చేయడంతో ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గత ప్రభుత్వం ప్రభుత్వ ఖజానాను ఖాళీ చేసిందని, అయినప్పటికీ మహిళా ప్రయాణికులకు ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత ప్రయాణాన్ని కల్పిస్తున్నామని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం అన్నారు. ఓ మహిళా ప్రయాణికురాలు బస్సులో సీట్లు సరిపోవడం లేదని మంత్రికి తెలిపారు . దీంతో మంత్రి వెంటనే స్పందించి కొత్తగా 3 వేల బస్సులు కొంటున్నామని , అప్పుడు సీట్ల కొరత ఉండదని సూచించారు. మంత్రి ఆర్టీసీ కండక్టర్ తో మాట్లాడగా సిబ్బంది కొరత ఉందని కండక్టర్ మంత్రి దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే ఆర్టీసీలో 3 వేల మంది సిబ్బందిని రిక్రూట్మెంట్ చేస్తామని దీంతో ఉద్యోగుల సమస్య తీరుతుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే మరో రెండు గ్యారెంటీలను ప్రజలకు అందించేందుకు కసరట్టు చేస్తుందన్నారు. 500 రూపాయలకే వంటగది సిలిండర్ , 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఇల్లు లేని నేర్పేదలకు స్థలం ఉంటే ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలను అందజేస్తుందని మంత్రి బస్సులోని ప్రయాణికులకు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని మంత్రి బస్సులోని ప్రయాణికుల కోరారు. ఎంపీలను షాద్ నగర్ శివారులో హోటల్ 44 దాబా వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డిలు బస్సు దిగారు. బస్సు దిగగానే వారికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాం సుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

రెండు చుక్కలు వేయిద్దాం

పోలియోపై విజయం సాధ్దిదాం

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్

వనపర్తి బ్యూరో మార్చి03 (జనం సాక్షి)

రెండు చుక్కలు వేయిద్దాం పోలియోపై విజయసాధ్దిదామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయ చంద్ర మోహన్ పిలుపు నిచ్చారు. ఆదివారం పోలియో దినోత్సవం సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభు త్వ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమానికి వైద్య ఆరోగ్యశాఖ జిల్లా అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ ముఖ్యఅతిథిగా హాజరై పోలియో చుక్కల కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలందరికి రెండు పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వ్యాధిని సంపూర్ణంగా నిర్మూలించి విజయం సాధించాలన్నారు. సోమవారం, మంగళవారం డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మైబైల్ బృందాలా ద్వారా కార్మిక పిల్లలకు పోలియో చుక్కలు కార్యక్రమం నిర్వహిసస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిణి డాక్టర్ పరిమళ, మాస్ మీడియా ఇన్ఛార్జ్ చంద్రయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మధు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నేతలు

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవిఎస్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 6 (బుధవారం) కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలమూరు ప్రజా దీవెన భారీ బహిరంగ సభకు (పాలమూరు న్యాయ యాత్ర ముగింపు సమావేశం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నందున బహిరంగ సభ ప్రాంగణంలోని ఏర్పాట్లను సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి (జిఎంఆర్), మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ తదితరులు పరిశీలించారు.

ఫసల్ భీమా అమలు నిర్ణయం హర్షణీయం

విండో డైరెక్టర్ మల్లేష్

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఫసల్ భీమా యోజన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం సిఎం.రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం హర్షణీయం అని నారాయణపేట సింగిల్ విండో డైరెక్టర్ మల్లేష్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం ఫసల్ భీమా యోజనతో రైతులు పంట నష్టపోతే భీమా కింద మేలు చేకూరేదని అన్నారు. అలాంటి పథకాన్ని గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొక్కి పెట్టి రైతులకు న్యాయం చేసిందని తెలిపారు. కానీ రైతులపై చిత్త శుద్ది ఉన్న సిఎం.రేవంత్ రెడ్డి ఫసల్ భీమా యోజనను అమలు చేయడానికి నిర్ణయం తీసుకోవడంతో రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

డిఎస్పీ ఎన్ లింగయ్య

నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):

వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి.ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని రాజీమార్గమే రాజమార్గమని డీఎస్పీ ఎన్ లింగయ్య అన్నారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఈ నెల 16 వ తేదవరకు నారాయణపేట, కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" నిర్వహించడం జరుగుతుందని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు.యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని డీఎస్పీ గారు అన్నారు.కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు. దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్ ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని దిని సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ తెలిపారు.

పార్లమెంటు ఎలక్షన్‌లో గెలుపు దిశగానే పార్టీలో చేరికలు

- పార్టీకి కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని పార్టీ కాపాడుకుంటుంది
- అనవసరమైన సమావేశాలతో, మాటలతో పార్టీ ప్రతిష్టను దెబ్బ తీయొద్దు
- వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్.రాజేంద్రప్రసాద్

వనపర్తి బ్యూరో మార్చి 03(జనం సాక్షి)

పార్లమెంటు ఎలక్షన్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగానే పార్టీలో చేరికలు ఉంటాయని, పార్టీకి కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని పార్టీ కాపాడుకుంటుందని,అనవసరమైన సమావేశాలతో, మాటలతో పార్టీ ప్రతిష్టను దెబ్బ తీయొద్దు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్. రాజేంద్రప్రసాద్ అన్నారు. ఆదివారం నాడు వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పటిష్ట పరచడం కోసమే చేరికలు జరుగుతున్నాయని,పార్టీ అగ్ర నాయకత్వం,పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకే చేరికలు జరుగుతున్నాయని పార్లమెంట్ ఎలక్షన్లలో భాగంగా ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడమే లక్ష్యమని తెలిపారు, తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి దీపా దాస్ మున్షి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎవరికి అనుకూలమైన వారు ఆ స్థాయిలలో చేరికలను జరిపించాలని చెప్పిన మాటను గుర్తు చేస్తూ నిన్న వనపర్తి పట్టణ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశం హాస్యాస్పదంగా ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరు ఏ స్థాయిలో పనిచేశారో, ఎంత క్రమశిక్షణగా ఉన్నారు వనపర్తి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి తెలుసని ఎవరో చెప్పిన మాటలకు సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ పరువు తీయొద్దని సూచించారు నియోజకవర్గం లో పార్టీ అభివృద్ధికి ఎక్కడన్నా ఏమైనా చిన్న చిన్న మనస్పర్ధలు ఉంటే పార్టీ అధిష్ఠానానికి తెలియజేసి ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకుందామని తెలిపారు, డాక్టర్ జి చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు, ఏఐసీసీ కార్యదర్శి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పై తప్పుడు ఆరోపణలు చేయవద్దని హితువు పలికారు. మాజీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ముందు నుంచి వచ్చిన వారు కాంగ్రెస్ పార్టీ ఫలాలను అన్నిటిని అనుభవించారని, కొందరు ఆ పార్టీలో వెళ్లి మళ్లీ ఈ పార్టీలోకి వచ్చి గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తూ పార్టీ ప్రతిష్టను దిగజారుస్తున్నారని అటువంటి వారి మాటలను పరిగణంలోకి తీసుకోమని మీకు చేతనైతే పార్టీకి ఓటు బ్యాంకును పెంచే విధంగా చేరికలు జరిపించాలని తెలిపారు గతంలో కాంగ్రెస్ పార్టీ చరిత్ర చూసుకుంటే అనేక పార్టీలతో కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకుందని కాంగ్రెస్ పార్టీని అవమానించిన వారిని కూడా మళ్లీ కాంగ్రెస్ పార్టీలో జాయిన్ చేసుకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఒక పెద్ద పార్టీ అని పెద్ద పెద్ద ఆలోచనలు కలిగిన పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు, మాజీ పట్టణ అధ్యక్షులు అడ్వకేట్ కిరణ్ కుమార్, జిల్లా బీసీ సెల్ చైర్మన్ కోట్ల రవి, కాంగ్రెస్ పార్టీ ఫిషర్మెంట్ చైర్మన్ నందిమల్ల యాదయ్య ముదిరాజ్ పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, టిపిసిసి ఎస్టీ సెల్ కార్యదర్శి దేవజ్ నాయక్, మాజీ సింగర్ చైర్మన్ ఐ సత్య రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు, యువజన కాంగ్రెస్ నాయకులు ఎం.డీ బాబా, అబ్దుల్లా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జాన్ ఎండి ఇర్షాద్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చంద్రశేఖర్, జానంపేట నాగరాజు, నరసింహ, సందీప్, హరిబాబు, రవి, వెంకటేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సందడి చేసిన పూర్వ విద్యార్థులు

మక్తల్, మార్చి 3 (జనం సాక్షి):

వారంతా చిన్ననాటి స్నేహితులు..ఒకేచోట చదువుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు బ్రహ్మయ్య, సత్య నారాయరెడ్డి, భాస్కర్ సింగ్, రామిరెడ్డి, చెన్నయ్య, దశరథరాంలను పూలమాల, శాలువ, మేమొంటోలతో ఘనంగా సన్మానించారు. 68 మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొంది.ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ఉపాధ్యాయులు బ్రహ్మయ్య, రామ్ రెడ్డి, భాస్కర్ సింగ్, సత్యనారాయణ రెడ్డి, చెన్నయ్య,ప్రస్తుత ఇన్చార్జి హెచ్ఎం రాజేష్,పూర్వపు విద్యార్థులు ఎం శంకర్, వై రాఘవేందర్ రెడ్డి, డి సుదర్శన్, ఎండి రఫీ, హనుమంత్ రెడ్డి, కే వీరేందర్, జి వేణు కుమార్, కే మహేష్, బాలరాజు, సుమలత, రాధా, అమృత కల, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

వనపర్తి బ్యూరో మార్చి03 (జనం సాక్షి)

మహబూబ్ నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు ఉన్నందున జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రేపటి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ నేడోక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసిన విషయాన్ని గమనించి ప్రజలు వ్యయ ప్రయాసలకు ఓర్చి కలెక్టరేట్‌కు రావద్దని జిల్లా ప్రజలను కోరారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు రామాంజనేయులు, నర్సింహ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

జిల్లా వ్యాప్తంగా ఆదివారం అమలవుతున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని రాష్ట్ర పరిశీలకులు రామాంజనేయులు, నరసింహారెడ్డి మహబూబ్ నగర్ జిల్లాలోని పలు పోలియో కేంద్రాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో 2011 నుండి ఇప్పటి వరకు పోలియో కేసులు నమోదు కాలేదని మన పక్క దేశాలలో పోలియో కేసులు నమోదయ్యాయి కాబట్టి పాజిటివ్ ఉన్న దేశాల నుండి మళ్ళీ పోలియో మహమ్మారి మనదేశంలోకి వచ్చే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తగా ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల మేరకు పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. హై రిస్క్ ఏరియాలు అయిన ఇటుక బట్టిలు, నిర్మాణ ప్రాంతాలు, వలస ప్రాంతాలు, సంచార జాతుల నివాసాలలో ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వాలని, అన్ని ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి 0-5 సంవత్సరాల వయస్సులోపు ఉన్న ఏ ఒక్క చిన్నారిని వదిలిపెట్టకుండా ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ , జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శంకర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీధర్ రెడ్డి, పిఓ టిబి డాక్టర్ రఫీక్, వైద్య అధికారులు డా.శివకాంత్, డా., అస్గర్ అలీ, ఆరోగ్య విద్యా బోధకులు రాజగోపాల్ ఆచారి, నాగరాజు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంపూర్ణ ఆరోగ్య మండలంగా తీర్చిదిద్దుదాం..!

మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ

వీపనగండ్ల, మార్చి 3 (జనం సాక్షి).

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని సామాజిక ఆరోగ్య మండల కేంద్రంలో డాక్టర్ వంశీకృష్ణ చిన్నారులకు ఆదివారం ఉదయం పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ.. ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు రెండు పోలియో చుక్కలు వేయించి పోలియో నివారణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని తల్లిదండ్రులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమ వర్ధన్, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

లాబర్తి సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మహబూబ్ నగర్‌లోని 17వ వార్డు దొడ్లోనిపల్లి లో ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల వివరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోతో ముద్రించిన క్యాలెండర్లను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు జి నారాయణ యాదవ్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కృష్ణ వర్ధన్ రెడ్డి, శక్తి కేంద్రం సభ్యులు రమేష్ దతేష్, శీను తదితరులు పాల్గొన్నారు .

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

ఘనంగా జయ సృష్టి వేడుకలు

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

ముఖ్యఅతిథిగా హాజరైన ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
విద్యార్థులు చదువుతోపాటు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని ట్రైనీ ఐపీఎస్ రాజేష్ మీనా అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జయ ఉన్నత పాఠశాలలో జయసృష్టి 2024 వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనడం వల్ల వారిలో దాగి ఉన్న శాస్త్రీయ అవగాహన, సృజనాత్మక, అంతర్గత నైపుణ్యాలు మెరుగుపడతాయని అన్నారు. కష్టపడి చదివిన విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. జాతీయ సంస్థలలో జయ విద్యార్థులు ప్రవేశం పొందడం పట్ల విద్యార్థులను, ఉపాధ్యాయులను, యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జయ సృష్టి నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో కొత్త ఆలోచనలకు రూపం కల్పిస్తున్నామని అన్నారు. విద్యార్థులు 796 నమూనాలను ప్రదర్శించారు. ఇందులో అయోధ్య రామ మందిరం నమూనా అందరిని ఆకట్టుకుంది. చంద్రయాన్, పిరియాడిక్ టేబుల్ 3డి నమూనా, బయాలజీ వర్కింగ్ మోడల్స్, మెడికల్ క్యాంప్, డెవిల్ హౌస్, స్పేస్ రూమ్ తదితర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానిటరీ అధికారి జనార్ధన్, పాఠశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి

ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

భైంసా మార్చ్ 03 జనంసాక్షి :
నిర్మల్ జిల్లా,భైంసా పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో పల్స్ పోలియో చుక్కల కార్యక్రమన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలియో చుక్కలు వేసే విషయంలో నిర్లక్ష్యం వద్దని పోలియో నివారణ రాష్ట్ర వైద్య సిబ్బందికి సూచించారు. పోలియో చుక్కల విషయంలో ఏ ఒక్క ఇంటినీ విస్మరించకూడదని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది తమకు అప్పగించిన గ్రామాలు, వార్డులలోని ఇళ్లలో తిరుగుతూ చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ అబ్దుల్ రజాక్, జడ్పిటిసి సోలంకే భీమ్ రావ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గంగాధర్, పట్టణ అధ్యక్షులు మల్లేష్ , కౌన్సిలర్లు తోట విజయ్ , గౌతమ్ పింగ్లె రావుల సువర్ణ పోశెట్టి , అనిత బాలాజి సుత్రవే బీజేపీ నేత తూమొల్ల దత్తు , సుదర్శన్, వద్నపు శ్రీనివాస్, ఫేరోజ్ భాయ్,గాలి రాజు, బిజెపి నాయకులు కార్యకర్తలు ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

పోలియో రహిత జిల్లాగా జనగామను తీర్చిదిద్దుటకు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ రిజ్వాన్ భాష షేక్

స్టేషన్ ఘన్పూర్ , మార్చి 03, (జనంసాక్షి) :
జనగామ జిల్లాను పోలియో రహిత జిల్లాగా మార్చుట కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. పల్స్ పోలియో సందర్భంగా ఆది వారం నాడు,స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంకేంద్రంలో ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో తన కుమారుడు అర్జాన్ ఫాజ్ కు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆయన సతీమణి డాక్టర్ అమ్రీన్ తో కలిసి మొదటిసారిగా పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 100 శాతం పల్స్ పోలియోకు చర్యలు, అందరూ బాధ్యతాయుతంగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. జిల్లాలో 293 పల్స్ పోలియో సెంటర్స్ ,76హై రిస్క్ ప్రాంతాలు, 16 మొబైల్ టీమ్స్ ,29 రూట్లలో 1172 మంది వైద్య సిబ్బందితో పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. జనగామ జిల్లాను పోలియో రహిత జిల్లాగా మార్చుటకు ప్రభుత్వ ఆదేశా ల మేరకు పక్కా ప్రణాళికతో వైద్యసిబ్బందికి తగు సూ చనలు జారీచేసి చర్యలు తీసుకున్నామని అన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేయించుకొని వారినీ గుర్తించి ఇంటింటికి తిరిగి చుక్కలు వేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో పోస్టింగ్ వచ్చాక మొదటిసారి తన కుమారుడికి పోలియోచుక్కలు వేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అప్పుడే పుట్టిన పాప నుండి ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ విధిగా బాధ్యతయుతంగా ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. జిల్లాలో ఈరోజు నుండి మూడు రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వెంకటేశ్వర్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ సుగుణాకర్ రాజు,రవీందర్ గౌడ్,సుధీర్ కుమా ర్, సంధ్య, జనార్ధన్,స్థానికఎంపీటీసీలు నరసింహులు, రాజు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా వైద్యాధికారి: ఆలెం అప్పయ్య

ములుగు ప్రతినిధి,మార్చి 03(జనంసాక్షి):
పల్స్ పోలియో కార్యక్రమం లో, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, ప్రభుత్వ జిల్లా ప్రధాన ఆసుపత్రి యందు ఏర్పాటుచేసిన పల్స్ పోలియో బూతు యందు జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య పిల్లలకు పోలియోచుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా వైద్యాధికారి తో పాటు జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ స్వర్ణలత వెలీన, జిల్లా పిల్లల సంరక్షణ అధికారి ఓంకార్ మరియు జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి జిల్లా వైద్యాధికారి అప్పయ్య మాట్లాడుతూ జిల్లాలో 0 – 5 సంవత్సరాల పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఇటుక బట్టీలు, గోదావరి పరిసర ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులు, కాటన్ మిల్స్ పనిచేస్తున్న కార్మికులు, ఇతర పర్యాటకులు నివసించుతున్న ప్రాంతాలలో మొబైల్ టీములు మొబైల్ టీం ల, ద్వారా అక్కడి పిల్లలకు పోలియో చుక్కలు వేస్తున్నామని తెలిపారు. అంతేగాక బస్టాండ్ల వద్ద కూడా ట్రాసిట్, బూతులను ఏర్పాటు చేసి బస్సులలో ప్రయాణం చేస్తున్న పిల్లల కు, కూడా పోలియో చుక్కలు వేస్తున్నామని తెలిపారు. సోమ, మంగళవారాలలో కూడా ఈ కార్యక్రమము లో పనిచేస్తున్న సిబ్బంది ఇంటింటి సందర్శన చేసి మిస్సయిన పిల్లలకు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామాలలోని యూత్ క్లబ్బుల వారు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి 100కు 100% పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.

మధిరను వ్యవసాయ ,పారిశ్రామిక ప్రాంతంగా

తీర్చిదిద్దటానికి చర్యలు

ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

మధిర ఆర్సి, మార్చి3(జనంసాక్షి) :
మధిర నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి రహదారుల నిర్మాణం పూర్తి చేసి, వ్యవసాయ ప్రాంతమే కాక, పారిశ్రామిక ప్రాంతంగా తీర్చిదిద్దుటకు చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఆదివారం ఉపముఖ్యమంత్రి ఎర్రుపాలెం, మధిర మండలాల్లో పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెం గ్రామం వద్ద పిడబ్ల్యూడి రోడ్ నుండి బుచ్చిరెడ్డిపాలెం వరకు రూ. 6.50 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, భీమవరం గ్రామం వద్ద భీమవరం నుండి గోసవీడు వరకు రూ. 15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంఖుస్థాపన, భవానిపురం గ్రామం వద్ద భవానిపురం నుండి కాచవరం వరకు రూ. 16 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, మధిర మండలం రొంపిమల్ల వద్ద రొంపిమల్ల నుండి యెండుపల్లి వరకు రూ. 2.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్ పనులకు, జాలిముడి గ్రామం వద్ద ఆర్ అండ్ బి రోడ్ నుండి జాలిముడి ప్రాజెక్టు వరకు రూ. 52 లక్షల వ్యయంతో నిర్మించనున్న బి.టి. రోడ్ నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మధిర నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, వ్యవసాయమే కాక పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనే సత్సంకల్పంతో యెండపల్లి గుట్ట ను పారిశ్రామిక వాడగా తీర్చిదిద్దాలనే చర్యలు చేపట్టామన్నారు. గుట్టను సర్వే చేసి, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి, యూనిట్ల స్థాపనకు సహాయం అందించనున్నట్లు తెలిపారు. కొద్ది రోజుల్లో పారిశ్రామిక వాడకు భూమి పూజ చేయనున్నట్లు ఆయన అన్నారు. రొంపిమల్ల గ్రామంలో వందశాతం దళితబంధు అమలు చేశారని, మంజూరు పోగా మిగులు మొత్తం జమకు, ఇప్పటికి తీసుకున్న డబ్బుతో చేసిన వ్యాపారం, లాభాలు, లబ్దిదారులు ఏ స్థాయిలో ఉన్నారో పరిశీలించి చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. జాలిముడి ప్రాజెక్టు ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నట్లు ఆయన అన్నారు. రెండు మండలాలకు త్రాగు, సాగునీరు అందిస్తూ నీటి వనరులు ఎక్కువగా వున్న ప్రాంతంలో పర్యాటక అభివృద్ధి తో, ఈ ప్రాంత పేద, మధ్య తరగతి ప్రజలకు ఒక ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి, వారు సేదదీరే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యం వచ్చినట్లు, ప్రజలకు మంచి పాలన చేసి, పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో 6 గ్యారంటీల అమలుకు మాట ఇచ్చినట్లు, ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి తీరుతామన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే రెండు హామీలు అమలు చేశామని, టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద రూ. 10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం గృహజ్యోతి అమలుకు స్వీకారం చుట్టామన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు గత 10 సంవత్సరాలుగా వడ్డీ లేని రుణాలు లేవని, ప్రభుత్వం ఏర్పడిన డిసంబర్ 7 నుండే వడ్డీ లేని రుణాలు అందజేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకుంటారని, దీంతో కుటుంబం, గ్రామం, రాష్ట్రం నిలద్రొక్కుకుంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసినట్లు, ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా, ఎటువంటి లీకులు లేకుండా కట్టుదిట్టంగా చేపట్టుటకు చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర నెలల్లోనే 25 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టి, ఉత్తర్వులు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పండగ వాతావరణంలో అందజేసినట్లు ఆయన అన్నారు. కాంపిటేటివ్ పరీక్షలకు హైదరాబాద్ వెళ్లి, ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా, ప్రతి నియోజకవర్గంలో ఒక అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు ఉపముఖ్యమంత్రి అన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్లైన్ ద్వారా తరగతులతో మంచి కోచింగ్ అందిస్తామని ఆయన తెలిపారు. ఇందుకోసం హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవనంలో స్టూడియో నిర్మించి, టెక్నాలజీ సహాయంతో ఆన్లైన్ తరగతులు ముందస్తుగా షెడ్యూల్ తెలియజేసి చేపడతామన్నారు. పిల్లల చదువు కోసం ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఏర్పాటుచేస్తామన్నారు. విద్య, వైద్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఆయన తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు, ఒకే ప్రాంగణంలో ఒకే కాంపౌండ్ లో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూళ్ల భవనాలు నిర్మించనున్నట్లు ఆయన అన్నారు. పనులన్నింటికి నిధుల కేటాయింపు ఇప్పటికే చేసినట్లు, ప్రకటించే పథకాల అమలుకు ముందుగానే నిధుల కేటాయింపులు చేస్తున్నట్లు ఆయన అన్నారు. 2018-19 నుండి ప్రభుత్వ ఉద్యోగులకు ఫస్ట్ న జీతాలు లేవని, ప్రభుత్వం మార్చి 1 న సంపూర్ణంగా ఉద్యోగులందరికి ఫస్ట్ నే జీతాలు అందజేసినట్లు తెలిపారు. 3,69,200 మంది రెగ్యులర్, 2,88,000 మంది పెన్షనర్లకు మార్చి 1నే జీతాలు ఇచ్చామన్నారు. రాష్ట్ర ఉద్యోగులను ప్రభుత్వం అర్థం చేసుకుందని, ఉద్యోగులు, ప్రభుత్వం ప్రజల కోసం చేసే కార్యక్రమాలు అలసత్వం లేకుండా అందించాలని, ప్రజలకు జవాబుదారితనంగా పనిచేయాలని ఉపముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, పీఆర్ ఇ ఇ వెంకట్ రెడ్డి, ఎఫ్డిఓ బాబు, ఎర్రుపాలెం ఎంపిపి మెండెం లలిత, ఎంపిడివో సురేందర్, తహసీల్దార్ ఉష శారదా, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

గృహ జ్యోతి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి

వరంగల్ ప్రతినిధి: మార్చి 3 (జనం సాక్షి)
గృహజ్యోతి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ పథకాన్ని 200 యూనిట్ల వరకు లబ్ధిదారులకు ఆదివారం గీసుకొండ మండల కేంద్రంలో పరకాల ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి జీరో విద్యుత్ బిల్లులు విద్యుత్ వినియోగదారులకు అందించి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలులోకి తీసుకొస్తున్నారు. ఈ క్రమంలోనే ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిధి పెంపును అమలు చేస్తున్న ప్రభుత్వం.. ఇప్పుడు మరో రెండు పథకాల అమలు చేశామని త్వరలో ప్రాధాన్యత క్రమంలో మిగిలిన అన్ని హామీలను అమలు చేసి తీరుతావని అన్నారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ ఎంపీపీ బి, సౌజన్య స్థానిక ప్రజా పతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో

బిఆర్ఎస్ పార్టీ ఖాళీ..?

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్న విషయం ఆదివారం హాట్ టాపిక్ గా మారింది. నియోజకవర్గానికి చెందిన సుమారు 12 నుంచి 15 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. అంతేకాకుండా నగర మేయర్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు విస్తృత ప్రచారం జరుగుతుంది. అయితే వీరంతామంత్రి కొండా సురేఖ- మాజీ ఎమ్మెల్సీ మురళీధర్ రావు ఆధ్వర్యంలో సీఎం రేవంత్ సమక్షంలో సోమవారం కార్పొరేటర్లు, మేయర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న సమాచారం. ఇప్పటికే వీరంతా హైదరాబాదులో మకాం వేసినట్లు తెలుస్తోంది. దీంతో వరంగల్ తూర్పు నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కనుమరుగయ్యే అవకాశం ఉంది. అయితే మేయర్ కాంగ్రెస్ పార్టీలో చేరితే తాము చేరబోము అని కొందరు కార్పొరేటర్లు అంటున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి కాంగ్రెస్ను కాంగ్రెస్ నాయకులు ఇబ్బందులకు గురి చేసిన వారే కాంగ్రెస్ పార్టీలో చేరితే తమ పరిస్థితి ఏంటి అని కొందరు సీనియర్ కాంగ్రెస్ నాయకులు , కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన వారు తమ తమ ఆవేదన, అభిప్రాయాన్ని వెల్లడిస్తున్నారు. ఏదిఏమైనా పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న వేళ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్పొరేట ర్లు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడంలో ఉత్సాహాన్ని చూపు తుండడం భవిష్యత్తులో కాంగ్రెస్కు మరింత బలాన్ని చేకూర్చినట్లు అవుతుంది.

పోలియో రహిత సమాజమే లక్ష్యం

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి మార్చి 03 (జనంసాక్షి) :
పోలియో రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సూచించారు. పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన పోలియో చుక్కల శిబిరంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పోలియో నివారణ కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాచా నిర్మాణం కోసం పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. మండలంలో నిర్వహించిన చుక్కల మందు కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. గ్రామాల్లో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు చుక్కల మందు వేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుధీర్, పల్స్ పోలియో ప్రోగ్రాం అధికారి రవీందర్, వైద్యాధికారులు రవి రాథోడ్, స్ఫూర్తి స్పందన, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్సై లు మోడం సాయి ప్రసన్న కుమార్, లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, సి హెచ్ ఓ రమాదేవి, పిహెచ్ఎన్ డెబోరా,ఏ హెల్త్ సూపర్వైజర్ చందర్, హెల్త్ అసిస్టెంట్ రాపోలు వేణు కుమార్, ఏఎన్ఎం స్రవంతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సలేంద్ర సంపత్, బండిపెల్లి మనమ్మ, పెనుగొండ రమేష్ తో పాటు గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
పోలియో రహిత సమాజ నిర్మాణంలో మేము సైతం ముందుంటామని లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షుడు వీరమనేని సోమేశ్వరరావు అన్నారు. ఆదివారం నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమంలో లయన్స్ క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు. ప్రభుత్వం చేసే కార్యక్రమాల్లో లయన్స్ క్లబ్ భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్ రాపాక విజయ్, లైన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి కార్యదర్శి గజ్జి సంతోష్, కోశాధికారి జోడు యాకన్న, లయన్స్ క్లబ్ బాధ్యులు అబ్బాస్ అలీ, రాపాక రమేష్, పన్నీరు సారంగపాణి, డాక్టర్ చిదురాల మహేందర్, నంగునూరి రవీందర్, కూరపాటి సుదర్శన్, దేవసాని కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల ధ్వంసం పై చర్యలేవి..?

ఇష్టా రీతిలో రైతుల తవ్వకాలు

శవాసనం లో ఆర్&బీ అధికారులు

రేగొండ, మార్చ్ 03 (జనంసాక్షి):
కొంత మంది తమ సొంత అవసరాల కోసం ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నా సంబంధిత శాఖ అధికారులు సంబంధం లేకుండా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే అర కోరగా ఉన్న ప్రభుత్వ సౌకర్యాలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కొందరు మాత్రం తమ మూర?పు చర్యలతో మరింత దిగజారుస్తున్నారు. విషయం లోకి వెళ్తే రేగొండ మండల కేంద్రము నుండి పెద్దంపల్లిని కలుపుతూ భాగిర్తిపేటకు వెళ్ళే రోడ్డు ఇరుకుగా,గుంతలమయంగా ఉన్న మూలంగా ప్రజలు తీవ్ర ఎబ్బందులు పడుతున్నారు. ఇది చాల దన్నట్టు పెద్దంపల్లి గ్రామ రైతులు కొందరు తమ వ్యక్తిగత అవసరాల కోసం ఎలాంటి అనుమతులు లేకుండా రోడ్లను విచ్ఛిన్నం చేస్తున్నారు. మరలా వారి అవసరాలు తీరినాక తమ బాధ్యతగా మరమ్మత్తు చేస్తారా అంటే ప్రసక్తే లేదు. ఈ చర్యలతో నిత్యం రాకపోకలు సాగించే భాగిర్తిపేట, దుంపిల్లపల్లి, గూడేపల్లి గ్రామాల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత ఆర్&బీ అధికారులు చోద్యం చూడటం సిగ్గుచేటని, ఇప్పటికైనా వారు శవాసనం వీడి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
04 మార్చి 2024
తెలంగాణ

పదేండ్ల తర్వాత పేదోళ్ల కండ్లలో ఆనందం చూస్తున్నం

● నల్గొండ జిల్లాలో విస్తృతంగా పర్యటిస్తున్నమంత్రి ● యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల పోస్టర్‌ను విడుదల చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ, మార్చి 03 (జనంసాక్షి):
గృహజ్యోతి లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమాన్ని వివరించిన కోమటిరెడ్డి నల్గొండ జిల్లాలో గృహ జ్యోతి లబ్ధిదారులు 1 లక్ష 82 వేలు,రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలను 90 రోజుల్లోనే అమలు చేస్తున్నాం. మార్చి 11 నుండి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వనున్నాం,బైక్ పై నల్గొండ పట్టణంలో వివిధ కార్యక్రమాలకు అటెండ్ అయిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ పర్యటనతో కాంగ్రెస్ క్యాడర్ లోజోష్, గృహజ్యోతి ఫేమస్ కేసిఆర్ 24 గంటల కరెంట్ బోగస్ అన్నారు. నల్గొండ జిల్లాలో పర్యటించిన మంత్రి కోమటిరెడ్డి నల్గొండ పట్టణం, తిప్పర్తి, కనగల్ మండలాల్లో ఉచిత విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి నిర్వహించారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇంటిని నిర్మించి పేదలకు పంచలేదని, ఒక్క రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. కానీ మేం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే 4 గ్యారెంటీలను అమలు చేస్తున్నాం, మరో వారంలో ఐదో గ్యారెంటీ అమలు చేయబోతున్నాం. ఇప్పటికే 25 వేలమంది నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చాం. గ్రూప్-1 నోటిఫికేషన్ ఇచ్చాం, మెగా డీఎస్సీ ఇచ్చాం. 200 లోపు యూనిట్లు వాడుకునే పేదలందరికి జీరో బిల్లులు ఇచ్చి మా పరిపాలన సమర్ధతను నిరూపించుకున్నామని మంత్రి చెప్పారు. అంతేకాదు.. రాబోయే రెండేండ్లలో ఎస్ఎల్బీసీని పూర్తి చేసి నల్గొండ జిల్లాకు త్రాగు, సాగునీటి కష్టాలు లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు.అంతకు ముందు నల్గొండ పట్టణంలోని మాన్యం చెల్క, హైదర్ ఖాన్ గూడా, రహమత్ నగర్ లో జీరో విద్యుత్తు బిల్లుల వినియోగదారుల ఇంటికి వెళ్లిన మంత్రి. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకం గురించి అడిగి తెలుసుకున్నారు. మంత్రి రాకతో ఆనందం వ్యక్తంచేసిన లబ్ధిదారులు గత ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న కష్టాలను ఏకరువుపెట్టారు. గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్తు, బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు మహిళల కష్టాలను తీర్చుతున్నాయని తమ ఆనందాన్ని మంత్రితో పంచుకున్నారు. గృహజ్యోతి లబ్దిదారులైన వి. కోటమ్మ, షబానాలను.. ఇంతకు ముందు కరెంటు బిల్లు ఎంత వచ్చేదని మంత్రి కోమటిరెడ్డి అడగగా.. గతంలో తాము రూ. 700 నుంచి రూ. 1000 రూపాయల దాక కరెంటు బిల్లులు చెల్లించేవారమని ఇప్పుడు ఒక్క రూపాయి కట్టాల్సిన

అవసరం లేకపోవడం సంతోషం కలిగిస్తుందని మంత్రికి వివరించారు. అంతేకాదు.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలు మహిళల కష్టాలను తీర్చుతున్నాయని వారు హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఏంటో ప్రత్యక్షంగా చూస్తున్నామని లబ్ధిదారులు తమ సంబరాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి తెలియజేశారు.అనంతరం తిప్పర్తి, కనగల్ లో మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్చి 1 నుండి అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం కింద జీరో విద్యుత్ బిల్లులు రావడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని 90 రోజుల్లోనే అమలు చేస్తున్నామని తెలిపారు. ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు వాడుకుంటున్న అర్హులైన పేద వారికి విద్యుత్ బిల్లుల మాఫీ చేశామని, 500 రూపాయలకు ఎల్పీజీ సిలిండర్ వంటివి ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్చి 11 నుండి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని యుద్ధప్రతిపాదికన చేపట్టనున్నామని ఆయన తెలిపారు. సొంత స్థలం ఉన్న అర్హులకు 5 లక్షల రూపాయలు ఇవ్వబోతున్నాం. ఇంటి స్థలం లేని వారికి ప్రభుత్వమే మామిళ్ళ గూడెంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతీ నియోజకవర్గానికి మూడు నుంచి ఐదువేల ఇండ్లను నిర్మిస్తామని చెప్పారు. వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని మంత్రి తెలిపారు. కనగల్ లో జరిగిన సమావేశంలో.. మీరు పండగలకు, పెండ్లిళ్లకు పోయినప్పుడు బస్సుల్లో టికెట్ తీసుకుంటున్నారా అని మహిళల్ని అడగగా... లేదని వారు బదులిచ్చారు. రాష్ట్రంలో మహిళలంతా ఎలాంటి ఛార్జీలు చెల్లించకుండా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నారని, ఉచిత విద్యుత్తు ద్వారా ఇంటి ఖర్చుల భారాన్ని తగ్గించామని, రూ. 500 గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా వంటింటి కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం పంచుకుంటుందని మంత్రి తెలిపారు. 3 నెలల్లో మాన్యం చెల్కలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు కొత్త భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు ఇస్తున్నామని, ఇవేకాదు, రాబోయే రోజుల్లో ప్రతీ ఇంటికి సంక్షేమాన్ని చేర్చుతామని తేల్చిచెప్పారు. ప్రతిపక్షాలకు ఇవేవి మింగుడు పడటం లేదని.. లేనిపోని ఆరోపణలు చేస్తూ కాలం వెల్లదీస్తున్నాయని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ అందించే ఉచిత విద్యుత్తు వెలుగుల్లోని ఆత్మీయతను ప్రతిపక్ష పార్టీలు జీర్ణించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, తెలంగాణ తల్లి సోనియమ్మ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని ఆయన తేల్చిచెప్పారు. రాబోయే ఇరవై యేండ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని అన్నారు.అంతకు ముందు నల్గొండలోని ఆర్య సమాజ్ ఆవరణలో నల్గొండ జిల్లా ఆర్య సమాజ్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంత్రిని సమాజ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

నేడు,రేపు ఖమ్మం జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మం ఆర్సి మార్చ్ 3 (జనంసాక్షి) :
తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఈనెల 4,5వ తేదీల్లో ఖమ్మంజిల్లాలో పర్యటించనున్నారు.

ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఈనెల 4వ తేదీన ఖమ్మం బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన వరలక్ష్మి షోరూం ప్రారంభోత్సవ వేడుకలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. సత్తుపల్లిలోని ఎం.ఆర్ గార్డెన్స్ లో జరిగే జిల్లా, నియోజకవర్గస్థాయి అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొంటారన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం రెండు గంటల నుంచి అక్కడే జరిగే సత్తుపల్లి మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశంలోనూ పాల్గొంటారని పేర్కొన్నారు. సాయంత్రం ఐదుగంటలకు వైరా నియోజకవర్గంలో జరిగే పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.
ఐదవ తేదీన నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెంలో వెటర్నరీ ఆసుపత్రి నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తారన్నారు, తిరుమలపురంలో గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. అక్కడే గృహజ్యోతి పథకాన్ని ప్రారంభిస్తారని పేర్కొన్నారు. రామచంద్రపురంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. నేలకొండపల్లిలో గ్రంథాలయ నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తారని తెలిపారు. అక్కడే నూతనంగా నిర్మించిన మోడల్ డిగ్రీ కళాశాల భవనాన్ని ప్రారంభిస్తాని తెలిపారు. అనంతరం సాయంత్రం నాలుగుగంటలకు డోర్నకల్ నియోజకవర్గంలో జరిగే పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు. కావున ఆయా నియోజకవర్గాల్లో జరిగే కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై మంత్రి పొంగులేటి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

పల్స్ పోలియోలో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలు

వేసిన జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్

ఖమ్మం బ్యూరో,మార్చ్ 3 (జనంసాక్షి):
పోలీయో రహిత సమాజానికై పుట్టిన బిడ్డ మొదలుకొని ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికి పోలియో చుక్కలు వేయించాలని జిల్లా కలెక్టర్ వి. పి. గౌతమ్ అన్నారు. ఆదివారం ఖమ్మం నగరం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కేంద్రంనందు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్స్ పోలియోలో కార్యక్రమంలో భాగంగా 0-5 ఏండ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలతో పాటు ఇతర ప్రాంతాలలో తగిన ఏర్పాట్లు చేసినట్లు. ఇందు కోసం జిల్లా వ్యాప్తంగా హెల్త్ సెంటర్లు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, లైబ్రరీలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పోలియో చుక్కలు పంపిణికై జిల్లా వ్యాప్తంగా 1.30 లక్షల మంది చిన్నారులు ఉన్నట్లు వైద్య, ఆరోగ్య శాఖ ద్వారా గుర్తించడం జరిగిందని, వారందరికీ పోలియో చుక్కలు అందించేందుకు వైద్య ఆరోగ్య, సంక్షేమ, మున్సిపాలిటీ ఇతర శాఖల సిబ్బందిని సమకూర్చడం జరిగిందని, రెండు రోజుల పాటు (సోమవారం, మంగళవారం) సిబ్బంది ఇంటింటికీ తిరిగి, ఇంకా ఎవరైనా పోలియో చుక్కలు వేసుకోనివారు ఉంటే గుర్తించి పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. మూడు రోజులపాటు జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు. వైద్యారోగ్యశాఖతో పాటు ఐసీడీఎస్, విద్య, పురపాలక, సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ అధికారి డాక్టర్ ప్రమీల, డాక్టర్ లక్ష్మి లోహిత, ఆరోగ్య పర్యవేక్షకులు తాళ్లూరి శ్రీకాంత్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా డిప్యూటీ సీఎం భట్టికి బ్రహ్మరథం

మధిర ఆర్‌సి,మార్చ్3(జనంసాక్షి)
అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు మధిరకు బయలుదేరిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాజుల పాలెం గ్రామం నుంచి మధిర వరకు అడుగడుగున ప్రజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు బ్రహ్మరథం పట్టారు. దారి పొడవున బంతిపూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు అదేవిధంగా పూలమాలలు వేసి శాలువాలు కప్పి సత్కారం చేశారు. బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసిన గ్రామాల్లో మేళ తాళాలతో స్వాగతం పలికారు. సాంప్రదాయ దుస్తులను ధరించి లంబాడి మహిళలు చేసిన నృత్యాలు ఈ కార్యక్రమంలో పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. బీటీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమాలను ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం తలపించే విధంగా నిర్వహించారు. భట్టి విక్రమార్క తో సెల్ఫీలు తీసుకోవడానికి ఆయా గ్రామాల్లోని యువత మహిళలు ఎగబడినారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం, ఎర్రుపాలెం మండలం అయ్యవారి గూడెం నుంచి బుచ్చిరెడ్డిపాలెం వరకు అయ్యవారి గూడెంలో 6.50 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డు, భీమవరం నుంచి గోసు వీడు గ్రామం వరకు 16 కోట్ల రూపాయలతో ఫ్లైఓవర్, బీటీ రోడ్డు నిర్మాణానికి భీమవరం గ్రామంలో, భవాణిపురం నుంచి కాచవరం గ్రామం వరకు 16 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయనున్న బీటీ రోడ్డుకు భవానిపురం గ్రామంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేశారు.

బిఆర్ఎస్ నాయకుల విమర్శలను చూస్తుంటే జాలేస్తున్నది

ప్రజల కోసం పని చేసే నిబద్ధత ప్రభుత్వానికి ఉంది - డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కామెంట్స్

మధిర ఆర్సి,మార్చ్ 3 (జనంసాక్షి):
ఖమ్మం జిల్లా, మధిర మండలం రొంపిమల్ల గ్రామంలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కామెంట్స్.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 10 సంవత్సరాల అధికారం లో ఉండి అమలు చేయని గత బి ఆర్ ఎస్ పాలకులు మూడు నెలలు పూర్తికాని కాంగ్రెస్ ప్రభుత్వం పై గ్యారంటీలు అమలు చేయడం లేదని విమర్శలు చేయడం విడ్డూరం.బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను చూస్తుంటే జాలేస్తున్నదిప్రజల కోసం పని చేసే నిబద్ధత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంది.కాంగ్రెస్ ప్రకటించిన గ్యారంటీల అమల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు రవాణా పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయలకు పెంచడం, మహిళలకు 500 రూపాయలకే సిలిండర్ ఇవ్వడం, అర్హులైన లబ్ధిదారులకు 200 ల యూనిట్ల వరకు ఉచితంగా గృహ విద్యుత్ అందిస్తున్నాంకాంగ్రెస్ పార్టీ చేయగలిగిన వాటికే మాట ఇస్తుంది మాట ఇస్తే అమలు చేసి తీరుతుంది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు నెలల లోపునే రాష్ట్రంలో 25వేల ఉద్యోగాలను భర్తీ చేసాం10 సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక గ్రూప్ -1 నోటిఫికేషన్ వేయలేదుకాంగ్రెస్ అధికారంలోకి రాగానే టీఎస్పీఎస్సీ ప్రక్షాళన చేసాం. పరీక్షలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించబోతున్నాం.పేద బడుగు బలహీన పేద మధ్యతరగతి నిరుద్యోగ యువతీ యువకులు పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి నిష్ణాతులైన ఫ్యాకల్టీతో జ్యోతిరావు పూలే ప్రజా భవన్ నుంచి ఉచితంగా కోచింగ్ ఇప్పించనున్నాం .ఇందిరమ్మ రాజ్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో విద్యకు పెద్దపీట వేసింది ,.రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవనాల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేశాం ..అద్దె భవనాలు అర కొర వసతుల మధ్యన ప్రస్తుతం రెసిడెన్షియల్ పాఠశాల భవనాలు కొన్ని భయంకరంగా ఉన్నాయి. .ఎస్సీ ఎస్టీ బీసీ గురుకుల పాఠశాలలు ఒకే చోట నిర్మాణం చేయబోతున్నాం. కామన్ ప్లేగ్రౌండ్, ల్యాబ్స్ తదితర సౌకర్యాలు కల్పిస్తాం . ప్రపంచ స్థాయిలో పోటీపడే విధంగా విద్యను అందించడమే లక్ష్యంగా విద్యా వ్యవస్థను తీర్చిదిద్దుతున్నాం. .వడ్డీ లేని రుణాలను నిలిపివేసి గత ప్రభుత్వం మహిళలను మోసం చేసింది .డ్వాక్రా మహిళా సంఘ సభ్యులకు త్వరలోనే వడ్డీ లేని రుణాలను ఇవ్వబోతున్నాంరాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నది .సంపద సృష్టించడం, సృష్టించిన సంపదను ప్రజలకు పంచడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం . మధిర మండలం ఎండపల్లి గుట్టల వద్ద ఉన్న భూములను పారిశ్రామిక వాడగా మార్చబోతున్నాం. .ఎండపల్లి లో ఏర్పాటు చేసే పారిశ్రామిక వాడలో పరిశ్రమలు పెట్టడానికి వచ్చేటువంటి పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తాంఎండపల్లి పారిశ్రామిక వాడ అభివృద్ధిలో భాగంగా రొంపిమల్ల నుంచి ఎండపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 2.80 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేశాముత్వరలో ఎండపల్లి పారిశ్రామిక వాడకు భూమి పూజ చేస్తాం. జాలిముడి ప్రాజెక్టు ఎడమ, కుడి కాలువల ద్వారా రెండు మండలాలకు త్రాగు సాగునీరు అందిస్తున్నాం.పేద మధ్య తరగతి ప్రజలు వీకెండ్ సెలవుల్లో ఉల్లాసంగా, ఉత్సాహంగా గడపడానికి జాలుముడి ప్రాజెక్టుని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం .జాలముడి ప్రాజెక్టు వద్ద బీటీ రోడ్ నిర్మాణానికి 52 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడంతో పాటు పనులను ప్రారంభం చేయడం జరిగింది.

ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు తప్పకుండా

పోలియో చుక్కలు వేయించాలి

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండటౌన్, మార్చి 03(జనంసాక్షి):
5 సంవత్సరాల లోపు పిల్లలు పోలియో వ్యాధి దారిన పడకుండా ప్రతి ఒక్కరికి పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా ఆదివారం అయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మాన్యం చెల్క అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో 5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పోలియో వ్యాధి బారినపడిన పిల్లలకు అంగవైకల్యం సంభవిస్తుందని అందువల్ల అంగవైకల్యం బారిన పడకుండా పిల్లలను రక్షించుకునేందుకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ఐదు సంవత్సరాలలోపు చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు.
పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లాలో సుమారు 1,61,925 మంది ఐదు సంవత్సరాలు లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగిందని, ఇందుకుగాను 981 పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా, 3,924 మంది ఉద్యోగులను పోలియో చుక్కలు వేసేందుకు నియమించడం జరిగిందని, నూటికి నూరు శాతం 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని మురికివాడలు, గ్రామీణ ప్రాంతాలు, ఫ్యాక్టరీలు, రైల్వే స్టేషన్లు,బస్టాండ్ల వద్ద చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని కోరారు.అంతకుముందు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి చిన్నారులకు పోలియో చుక్కలను వేశారు.ఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ,మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ వేణుగోపాల్ రెడ్డి,జిల్లా ఇమ్యునైజెషన్ అధికారి డాక్టర్ జమీర్, జిజిహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ నిత్యానంద, ఎం సి హెచ్ పి ఓ డాక్టర్ అరుంధతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల నిండు జీవితానికి.. రెండు చుక్కలు

47వ వార్డులో కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి ఆర్డీఆర్

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
చిన్నారుల నిండు జీవితానికి రెండు చుక్కలు మేలని, తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కల మందును తప్పక వేయించాలని మాజీమంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని 47వ వార్డులో పోలియో చుక్కల పంపిణీ కార్యక్రమాన్ని డాక్టర్ శివప్రసాద్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు.నిర్లక్ష్యం చేయకుండా పోలియో రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, కుమ్మరికుంట్ల వేణుగోపాల్,చెంచల శ్రీనివాస్,నాగుల వాసు,నేరేళ్ల వేణు, పోలగాని ఉపేందర్,కొండా రాజేష్,రెడ్డిపల్లి శివ,పర్వతం ఉపేంద్ర చారి, ఏఎన్ఎం విజయ,ఆశ కార్యకర్త పారిజాత, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టాటా ఆదాయం..
5 రోజుల్లో 20 వేల కోట్లు

స్టాక్ మార్కెట్‌లో రతన్ టాటా కంపెనీలు ప్రకంపనలు సృష్టించాయి. దీని కారణంగా వారి మార్కెట్ నిరంతరం పెరుగుతోంది. విశేషమేమిటంటే దేశంలోని అతిపెద్ద ఐటీ కంపెనీల్లో ఒకటైన టీసీఎస్ మార్కెట్ క్యాప్ అత్యధికంగా పెరిగింది.

టీసీఎస్ మార్కెట్ క్యాప్ రూ.15 లక్షల కోట్లకు చేరుకుంది. తర్వాత స్టాక్ క్షీణించింది. ప్రస్తుతం టీసీఎస్ మార్కెట్ క్యాప్ ఇప్పటికీ రూ.15 లక్షల కోట్ల కంటే తక్కువగానే ఉంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. రాబోయే రోజుల్లో టీసీఎస్ షేర్లు మరింత పెరిగే అవకాశం ఉంది. మరోవైపు ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ నష్టాలను చవిచూడాల్సి వచ్చింది. దేశంలోని అతిపెద్ద బీమా కంపెనీ మార్కెట్ క్యాప్‌లో గరిష్ట నష్టాన్ని చవిచూసింది. అయితే, స్టాక్ మార్కెట్‌లోని టాప్ 10 కంపెనీలలో 7 కంపెనీల మార్కెట్ క్యాప్ గత వారం ఏకంగా రూ.65, 302.5 కోట్లు పెరిగింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఐసీఐసీఐ బ్యాంకులు అత్యధికంగా లాభ పడ్డాయి. మరోవైపు రిలయన్స్, ఎల్ఐసీ సహా మూడు కంపెనీల మార్కెట్ క్యాప్‌లో రూ.32600 కోట్లకు పైగా క్షీణత నమోదైంది. ఎల్ఐసీ, ఆ తర్వాత ఇన్ఫోసిస్ ఎక్కువగా నష్టపోయాయి. అయితే, గత వారం 30 షేర్ల టీసీఎస్ సెన్సెక్స్ 663.35 పాయింట్లు లేదా 0.90 శాతం లాభపడింది. అదే సమయంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 165.7 పాయింట్లు లేదా 0.74 శాతం పెరిగింది. ప్రైమరీ సైట్‌లో పెద్ద అంతరాయం లేదా వైఫల్యాన్ని ఎదుర్కోవడానికి వారి సంసిద్ధతను పరిశీలించడానికి శనివారం ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్స్ విభాగాలలో ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహించాయి.

ఏయే కంపెనీలకు ఎంత మార్కెట్ వృద్ధి, ఎంత నష్టం సంభవించింది?

వారంలో టీసీఎస్ మార్కెట్ క్యాప్ రూ.19,881.39 కోట్లు పెరిగి మొత్తం మార్కెట్ క్యాప్ రూ.14,85,912.36 కోట్లకు పెరిగింది.

ఐసిఐసిఐ బ్యాంక్ వారంలో రూ.15,672.82 కోట్లు పెరిగి దాని మార్కెట్ క్యాప్ రూ.7,60,481.54 కోట్లకు చేరుకుంది.

దేశంలో అతిపెద్ద రుణదాత ఎస్‌బీఐ మార్కెట్ విలువ రూ.12,182.1 కోట్లు పెరిగి రూ.6,89,917.13 కోట్లకు చేరుకుంది.



దేశంలోని అతిపెద్ద ప్రైవేట్ రుణదాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మార్కెట్ క్యాప్ రూ.7,178.03 కోట్లు పెరిగి రూ.10,86,464.53 కోట్లకు చేరుకుంది.

దేశంలోని అతిపెద్ద ఎఫ్ఎంసిజి కంపెనీ హిందుస్థాన్ యూనిలీవర్ వాల్యుయేషన్ రూ.5,051.63 కోట్లు పెరిగి రూ.5,67,626.01 కోట్లకు చేరుకుంది.

సుపిల్ భారతీ మిట్టల్ టెలికాం కంపెనీ భారతీ ఎయిర్‌టెల్ వాల్యుయేషన్ రూ.4,525.14 కోట్లు పెరిగి రూ.6,38,721.77 కోట్లకు చేరుకుంది.

ఐదు రోజుల్లో ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.811.39 కోట్లు పెరిగి రూ.5,14,451.76 కోట్లకు చేరుకుంది.

దేశంలోని అతిపెద్ద బీమా కంపెనీ ఎల్ఐసీ మార్కెట్ క్యాప్ రూ.19,892.12 కోట్లు తగ్గి రూ.6,54,763.76 కోట్లకు చేరుకుంది.

దేశంలోని అతిపెద్ద ఐటీ కంపెనీల్లో ఒకటైన ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాప్ రూ.9,048.17 కోట్లు క్షీణించి రూ.6,86,997.15 కోట్లకు చేరుకుంది.

రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాపిటలైజేషన్‌లో అత్యల్పంగా రూ.3,720.44 కోట్లు క్షీణించగా, దాని మార్కెట్ క్యాప్ రూ.20,16,750.44 కోట్లకు పడిపోయింది.

యూపీఐ చెల్లింపుల వ్యాపారంలోకి ఫ్లిప్‌కార్ట్..

దేశంలోని అతిపెద్ద డిజిటల్ చెల్లింపుల స్టార్టప్ కంపెనీల్లో ఒకటిగా ఫోన్ పే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే దీనిలో మెజారిటీ వాటాలను వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫ్లిప్‌కార్ట్ కలిగి ఉన్న సంగతి తెలిసిందే.

భారతదేశంలో అద్భుతమైన విజయాన్ని సాధించిన యూపీఐ చెల్లింపుల సేవల వ్యాపారంలోకి తాజాగా ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ అడుగుపెడుతోంది. థర్డ్ పార్టీ యాప్స్ పై ఆధారపడటాన్ని తగ్గించే క్రమంలో కంపెనీ తన యాప్ లోపల, బయట డిజిటల్ చెల్లింపులను అందించేందుకు సిద్ధమౌతోంది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ చెల్లింపుల కోసం యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సేవను అందుబాటులోకి తెచ్చింది.

తాజా చర్య వల్ల కంపెనీ వద్ద ఉన్న కస్టమర్లకు తోడుగా డిజిటల్ చెల్లింపులను వినియోగించుకుంటున్న దేశంలోని 50 కోట్ల మంది వినియోగదారులను, విక్రేతలను టార్గెట్ చేస్తోంది. ఇప్పటికే పోటీదారుగా ఉన్న అమెజాన్ యూపీఐ చెల్లింపుల వ్యాపారంలో ఉన్న సంగతి తెలిసిందే. పేటీఎం క్రైసిస్ తర్వాత ఫోన్ పే, గూగుల్ పేలతో పోటీ పడేందుకు సరైన సమయంలో మార్కెట్లోకి అడుగుపెడుతోంది. ఇకపై కస్టమర్లు ఫ్లిప్‌కార్ట్ యాప్‌లో కొత్తగా యూపీఐని సృష్టించి.. వ్యాపారులతో పాటు వ్యక్తులకు సైతం చెల్లింపులు చేయవచ్చని కంపెనీ వెల్లడించింది.

దీనికోసం కంపెనీ యాక్సిస్ బ్యాంక్‌తో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. అయితే యూపీఐ చెల్లింపు సేవలను మ్నెదటగా ఆండ్రాయిడ్ వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కంపెనీ తాజాగా ప్రకటించింది. ఫ్లిప్‌కార్ట్‌లో ప్రారంభించబడిన యూపీఐ చెల్లింపుల సేవలు.. త్వరలోనే మైంత్రా, ఫ్లిప్‌కార్ట్ హెూల్‌సేల్, ఫ్లిప్‌కార్ట్ హెల్త్ంద, క్లియర్‌ట్రిప్‌తో సహా ఇతర ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ కంపెనీల్లోకి విస్తరించబడుతుందని కంపెనీ ప్రకటించింది. ఇటీవలి కాలంలో దేశంలోని ఈ కామర్స్ సంస్థలు తమ కస్టమర్ల సౌలభ్యం కోసం సొంతంగా యూపీఐ చెల్లింపుల వ్యాపారంలోకి దిగుతున్న సంగతి తెలిసిందే. ఫుడ్ డెలివరీ మేజర్ జొమాటో తన యూపీఐ సేవను ప్రారంభించగా, ప్రత్యర్థులు అమెజాన్, టాటా న్యూ కొంతకాలంగా అదే ఆఫర్‌ను అందిస్తున్నాయి. అలాగే వాట్సాప్, మేక్ మై ట్రిప్ కంపెనీలు సైతం వాటి సొంత యూపీఐ చెల్లింపు హ్యాండిల్స్‌ను కలిగి ఉన్నాయి. ఫిబ్రవరిలో యూపీఐ లావాదేవీలు మొత్తం రూ.18.3 లక్షల కోట్లుగా నమోదయ్యాయి.



ఒక్క షేర్ కొంటే 7 షేర్లు..ఫ్రీ..



డిసెంబర్ త్రైమాసికంలో దేశంలోని కార్పొరేట్ కంపెనీలు తన ఫలితాలను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కొన్ని సంస్థలు తమ పెట్టుబడిదారులకు ఉచితంగా బోనస్ షేర్లను అందిస్తున్నాయి. ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నది బోనస్ షేర్లను ఇన్వెస్టర్లకు అందించటంతో పాటు స్టాక్ స్ప్లిట్ చేస్తున్న సన్‌షైన్ క్యాపిటల్ లిమిటెడ్ కంపెనీ గురించే. వాస్తవానికి కంపెనీ బోర్డు వీటికి సంబంధించిన నిర్ణయం తీసుకుంది. దీనికోసం రికార్డు తేదీని వచ్చేవారంగా నిర్ణయించింది. ప్రస్తుతం కంపెనీ ఒక్కో షేరు ధర రూ.300 కంటే తక్కువగా ఉంది.

ప్రస్తుతం సన్‌షైన్ క్యాపిటల్ లిమిటెడ్ కంపెనీ షేర్లు ఫేస్ వ్యాల్యూ ఒక్కొక్కటి రూ.10గా ఉంది. ప్రస్తుతం కంపెనీ ఒక్కో షేరును 10 ముక్కలుగా విభజిస్తోంది. దీంతో కంపెనీ షేర్ ముఖ విలువ రూ.1కి తగ్గనుంది. అలాగే కంపెనీ రూ.1 ముఖ విలువతో ఒక షేరుపై 7 బోనస్ షేర్లను అందిస్తోంది. స్టాక్ స్ప్లిట్, బోనస్ ఇష్యూకి రికార్డ్ తేదీని మార్చి 8, 2024గా కంపెనీ నిర్ణయించింది. దీంతో చాలా మంది రిటైల్ ఇన్వెస్టర్లు ప్రస్తుతం కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు ఎగబడుతున్నారు. ప్రత్యేకంగా జరిగిన ట్రేడింగ్ సెషన్లో కంపెనీ షేర్లు 2 శాతం మేర లాభపడ్డాయి. దీంతో కంపెనీ షేర్లు రూ.278.60 స్థాయికి చేరుకున్నాయి. గత నెల రోజుల్లో కంపెనీ షేర్ల ధరలు 48 శాతానికి పైగా పెరిగాయి. అదే సమయంలో 6 నెలల పాటు స్టాక్‌ను కలిగి ఉన్న పెట్టుబడిదారులు ఇప్పటివరకు 552 శాతం లాభం పొందారు. స్టాక్ మార్కెట్‌లో కంపెనీ 52 వారాల గరిష్ఠ స్థాయి రూ.278.60.. 52 వారాల కనిష్ట స్థాయి రూ.34.49గా ఉంది. కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.362.76 కోట్లుగా ఉంది. కంపెనీ మొదటిసారిగా బోనస్ షేర్లను పంపిణీ చేయబోతోంది.

పేటీఎం బ్యాంకు కార్యకలాపాల
నిలిపివేతకు డెడ్‌లైన్ మార్చి 15

ర్‌బీఐ ఆంక్షల డెడ్‌లైన్ సమీపిస్తున్న వేళ పేటీఎం మాతృసంస్థ వన్97కమ్యూనికేషన్స్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్‌తో అంతర్గతంగా కుదుర్చుకున్న ఒప్పందాలను రద్దు చేసుకునేందుకు నిర్ణయించినట్టు శుక్రవారం వెల్లడించింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ కార్యక్రమాలన్నిటినీ మార్చి 15 లోపు ముగించాలన్న ఆర్‌బీఐ డెడ్‌లైన్ మేరకు సంస్థ ఈ నిర్ణయం తీసుకుంది. పేటీఎం పేమెంట్స్ బ్యాంకుపై ఆర్‌బీఐ ఆంక్షల కారణంగా పేటీఎం ఒక్కసారిగా ఇబ్బందు ల్లో పడింది. పర్యవేక్షణ లోపాలు, నిబంధనల అతిక్రమణ వంటి కారణాలతో ఆర్‌బీఐ..పేటీఎం పేమెంట్స్ బ్యాంకు కార్యకలాపాలను శాశ్వతంగా ముగించేయాలని ఆదేశించింది. ఇందుకు సంబంధించి ముందు ఫిబ్రవరి 29ని డెడ్‌లైన్‌గా విధించిన ఆర్‌బీఐ ఆ తరువాత కస్టమర్ల సౌకర్యార్థం తుది తేదీని మార్చి 15 వరకూ పొడిగించింది.

గూగుల్‌ని గట్టిగా టార్గెట్ చేసిన ఫేక్ బ్యాచ్

ఈ మధ్య అసత్యాలు ప్రచార చేయడం ఓ హాబీగా మారిపోయింది. పెరుగుతున్న సాంకేతికను అందిపుచ్చుకొని లేనిదాన్ని ఉన్నట్లుగా సృష్టించడం, ప్రజలను ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించడం అలవాటైపోయింది. అసలు నిజం ఏంటో తెలియక సగటు పౌరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. తాజాగా గూగుల్ కి సంబంధించి ఇటువంటి వార్తలే నెట్టింట వైరల్ గా మారాయి.

ఆగస్టు 1 నుంచి టెక్ దిగ్గజం గూగుల్ తన జీమెయిల్ సర్వీసును నిలిపివేస్తున్నట్లు ఉన్న ఒక ఈమెయిల్ సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. జీమెయిల్ వినియోగిస్తున్న 2 బిలియన్ యూజర్లకు చేదు వార్త అని %శ% పోస్టులో దర్శనం ఇచ్చింది. ఆ తేదీ నుంచి జీమెయిల్ ద్వారా మెయిల్స్ పంపడం లేదా స్వీకరించడం చేయలేమని అందులో రాసి ఉంది. ఆ ముందు రోజు వరకే మెయిల్ యాక్సెస్ తో పాటు డౌన్లోడ్ చేసుకోవచ్చని ప్రచారం జరుగుతోంది.

అయితే చాలామంది దీనిని నిజమేనని భావిస్తున్నారు. కానీ వాస్తవం ఏమిటంటే.. గూగుల్ గత కొన్ని నెలలుగా పాత మరియు వినియోగంలోలేని జీమెయిల్ ఖాతాలను తొలగించడం ప్రారంభించింది. దీనిని అదనంగా తీసుకుని పలు ఫేక్ న్యూస్‌లను కొందరు పనికట్టుకుని సోషల్ మీడియాలో వ్యాపింప చేస్తున్నారు. టెక్నాలజీని ఉపయోగించుకుని ఆ మెయిల్ మార్కింగ్ చేసి వాడుకలో లేనివే కాకండా అన్ని ఖాతాలపై ఈ ప్రభావం ఉంటుంది అన్నట్లు సృష్టించారు.

వారానికి మూడు రోజులు ఖచ్చితంగా ఆఫీసులకు రావాల్సిందే

కాగ్నిజెంట్ సీరియస్ నిర్ణయం.. కంగారులో టెక్కీలు..

నెలలు గడుస్తున్న కొద్ది అంతర్జాతీయంగా ఆర్థిక పరిస్థితులు టెక్ రంగంలో దిగజారుతున్నాయి. ఈ పరిస్థితులు పరోక్షంగా దేశంలోని టెక్ కంపెనీలు కొత్త నియామకాలను పూర్తిగా నిలిపివేశాయి.

దేశీయ ఐటీ సేవల కంపెనీలు కొత్త ప్రాజెక్టులు దాదాపు తగ్గిపోవటంతో పైప్‌లైన్‌లో ఉన్న వాటిని కాపాడుకునే పనిలో ఉన్నాయి. ఈ క్రమంలో దేశీయ టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను ఆఫీసులకు రప్పిస్తూ పనిలో నాణ్యతను పెంచే పనిలో ఉన్నాయి. ఇప్పటికే టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో కంపెనీలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హెూమ్ విధానాన్ని తొలగిస్తున్నట్లు 2023లోనే ప్రకటించాయి. టీసీఎస్ ఏకంగా లక్షల మంది ఉద్యోగులను ఆఫీసులకు తిరిగి రావాల్సిందేనని చెప్పగా.. హైక్స్ కూడా దీనికి లింక్ చేసింది. తాజాగా ఈ బాటలోనే మరో టెక్ దిగ్గజం కాగ్నిజెంట్ కూడా వచ్చి చేరింది. తమ ఉద్యోగులు ఇకపై వారానికి మూడు రోజులు ఖచ్చితంగా ఆఫీసులకు రావాల్సిందేనని మెయిల్ ద్వారా సమాచారం పంపింది. తాజాగా ఉద్యోగులకు ఇచ్చిన ఆదేశాలను చూస్తుంటే టెక్ కంపెనీలు ఎంత ఒత్తిడిలో వ్యాపారాలను కొనసాగిస్తున్నాయో అర్థమౌతోంది. యూఎస్ కేంద్రంగా పనిచేస్తున్న కాగ్నిజెంట్ ఇండియాలో 2.45 లక్షల మంది ఉద్యోగులను కలిగి ఉంది. కాగ్నిజెండ్ భారతీయ వ్యాపార విభాగంలోని ఉద్యోగులందరూ తప్పనిసరిగా ఆఫీసులకు తిరిగి రావాల్సిందేనని సీఈవో రవి కుమార్ మెమో ద్వారా ఉద్యోగులకు తెలిపారు.

కాగ్నిజెంట్ నిర్ణయంతో కరోనా మహమ్మారి తీసుకొచ్చిన వర్క్ ఫ్రమ్ హెూమ్ విధానానికి స్వస్తి పలికింది. కంపెనీ ఉద్యోగుల మధ్య మెరుగైన సహకారాన్ని

పెంపొందించటంతో పాటు, కంపెనీ సంస్కృతిపై అవగాహన, టీమ్ బిల్డింగ్ పెంపొందించటం తాజా నిర్ణయం వెనుక కారణంగా చెబుతోంది. అయితే చాలా మంది టెక్కీలు ఫ్లెక్సిబిలిటీ, వర్క్ లైఫ్ బ్యాలెన్స్ వంటి అంశాల్లో స్వేచ్ఛను కోల్పోతామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

భారత టెక్కీలను ఆకట్టుకునేందుకు కంపెనీలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా టైర్-2 నగరాల్లో తమ ఆఫీసులను ఓపెన్ చేస్తున్నాయి. కంపెనీలు ప్రస్తుతం ఉద్యోగులను తిరిగి ఆఫీసులకు తీసుకొస్తున్నందున పనితీరు మెరుగుపడు తుందని పరిశోధనా సంస్థ అన్‌ఎర్త్‌ఇన్‌సైట్ వ్యవస్థాపకుడు గౌరవ్ వాసు అన్నారు. రానున్న రెండు-మూడు త్రైమాసికాల్లో టెక్ కంపెనీల ఆపరేటింగ్ మార్జిన్ సైతం మెరుగుపడి సానుకూల ప్రభావాన్ని చూస్తాయని ఆయన అంచనా వేస్తున్నారు.

జాతీయం అంతర్జాతీయం

33 మంది సిట్టింగ్ ఎంపీలకు సీట్లు నిరాకరించిన బీజేపీ

న్యూఢిల్లీ: కేంద్రంలో మరోసారి అధికారమే లక్ష్యంగా బీజేపీ ముందుకు సాగుతున్నది. సుదీర్ఘ కసరత్తుల అనంతరం 195 మందితో తొలి జాబితాను ప్రకటించింది. అందులో ప్రధాని మోదీ మంత్రివర్గంలోని 34 మందికి మరోసారి అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. అయితే మొదటి జాబితాలో 33 మంది సిట్టింగ్ లకు టికెట్లు నిరాకరించింది. వారిలో మాజీ మంత్రి హర్షవర్ధన్‌తోపాటు ఎప్పుడూ వివాదాల్లో ఉండే సాధ్వి ప్రగ్యా ఠాకూర్, ప్రస్తుత మంత్రులు మీనాక్షి లేఖి, జాన్ బర్లా కూడా ఉన్నారు. ఢిల్లీలో ప్రకటించిన ఐదు స్థానాలకుగానూ నలుగురు సిట్టింగ్ ఎంపీలకు మరోసారి పోటీకి అకాశం ఇవ్వలేదు. అదేవిధంగా అస్సాంలో 11 సీట్లకు అభ్యర్థులను ప్రకటించగా ఐదుగురు కొత్తవారు. ఇక ఛత్తీస్‌గఢ్‌లో నలుగురు, గుజరాత్‌లో ఐదుగురు, జార్ఖండ్‌లో ఇద్దరు, మధ్యప్రదేశ్‌లో ఏడుగురు చొప్పున ఉన్నారు.

రెండోసారి పాకిస్థాన్ ప్రధానిగా షెహబాజ్ షరీఫ్

- ఇటీవలి ఎన్నికల్లో పీఎంఎల్-ఎన్, పీపీపీ కూటమి విజయం
- నేడు పాక్ పార్లమెంటులో ప్రధాని ఎన్నికకు ఓటింగ్
- షెహబాజ్ షరీఫ్ కు 201 మంది సభ్యుల మద్దతు

పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్) పార్టీ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ (72) వరుసగా రెండోసారి పాకిస్థాన్ ప్రధానమంత్రిగా ఎన్నిక య్యారు. పాకిస్థాన్ పార్లమెంటులో షెహబాజ్ షరీఫ్ కు 201 మంది సభ్యుల మద్దతు లభించింది. ప్రధాని అయ్యేందుకు 169 మంది సభ్యుల మద్దతు అవసరం కాగా, ఆయనకు అంతకంటే ఎక్కువ మంది మద్దతు పలికారు. ఇటీవల పలు వివాదాల నడుమ పాక్ లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించారు. ఫిబ్రవరి 8న పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీకి ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పీఎంఎల్-ఎన్, పీపీపీ కూటమి విజయం సాధించింది.

ప్రధాని నియామకం కోసం ఇవాళ పాక్ పార్లమెంటులో ఓటింగ్ జరిగింది. అందులో అత్యధికులు షెహబాజ్ షరీఫ్ నాయకత్వాన్ని బలపరిచారు. ఈ ఓటింగ్ లో ఇమ్రాన్ ఖాన్ పీటీఐ పార్టీ అభ్యర్థి ఉమర్ అయూబ్ ఖాన్ కు కేవలం 92 మంది సభ్యుల మద్దతు లభించింది. పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీలో మొత్తం సీట్ల సంఖ్య 336. ఇటీవలి ఎన్నికల్లో షెహబాజ్ సోదరుడు, పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కూడా గెలిచినప్పటికీ, కూటమి మాత్రం ప్రధానిగా షెహబాజ్ అభ్యర్థిత్వాన్ని బలపరిచింది.

'రాజీనామా చేస్తున్నా..': కలకత్తా హైకోర్టు జడ్జి

కోల్‌కతా: కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ సంచలన నిర్ణయం తీసుకున్నారు. న్యాయమూర్తిగా తాను రాజీనామా చేయనున్నట్లు ప్రకటించారు.

ఆదివారం ఆయన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించా రు. అయితే, రాజకీయాల్లోకి రావాలని భావిస్తున్నా రా? అని మీడియా అడిగిన ప్రశ్నకు స్పందించేందు కు నిరాకరించారు. పశ్చిమబెంగాల్‌లో విద్యకు సంబంధించి ఇటీవల ఆయన ఇచ్చిన తీర్పులు చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. 'మార్చి 5న రాజీనామా చేస్తున్నా. న్యాయమూర్తిగా సోమవారం నా ఆఖరి రోజు. నేను ఏ తీర్పూ చెప్పను' అని జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ వెల్లడించారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామక ప్రక్రియల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణపై విచారణ జరిపేందుకు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌లను ఆదేశిస్తూ ఇటీవల ఆయన పలు ఆదేశాలు జారీ చేశారు. ఇలాంటి చర్యలతో సమాజంలోని విభిన్న వర్గాల నుంచి అనేక ప్రశంసలు పొందారు. ఈ క్రమంలో పలు సందర్భాల్లో ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్రంలో అధికార పార్టీకి చెందిన కొంతమంది నాయకులకు అసంతృప్తిని కలిగించినట్లు వార్తలు వచ్చాయి.

వ్యక్తిగత కారణాలతో గత వారం రోజులుగా సెలవులో ఉన్న జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ.. మంగళవారం తన రాజీనామాను రాష్ట్రపతికి అందిస్తానన్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు తన రాజీనామాను సమర్పిస్తానని వెల్లడించారు. అనంతరం మీడియా సందేహాలకు సమాధానం ఇస్తానని చెప్పారు. జస్టిస్ గంగోపాధ్యాయ 2018 మే 2న కలకత్తా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు.

పార్లమెంట్ నడపడానికి కూడా అప్పు తీసుకుంటున్నాం

తీవ్ర రుణ సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితిని వివరించారు కొత్తగా ఎన్నికైన ప్రధాని షెహబాజ్ షరీఫ్. జాతీయ అసెంబ్లీని నడిపేందుకు అప్పులు తీసుకోవాల్సి వస్తోందని అన్నారు.

దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయటకు తీసుకువచ్చి 2030 నాటికి జీ-20 సభ్యత్వాన్ని సాధించేలా చేస్తానని ప్రమాణం చేశారు. పాకిస్తాన్ ముస్లిం లీగ్-నవాజ్, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ పార్టీల సంకీర్ణ ప్రభుత్వానికి షెహజాబ్ షరీఫ్ నాయకత్వం వహిస్తున్నారు. ఈ రోజు 336 మంది సభ్యులు ఉన్న పార్లమెంట్‌లో 201 ఓట్లను పొంది రెండోసారి ప్రధానిగా ఎన్నికయ్యారు.

క్రికెట్ చూస్తూ రైలు నడపడంతోనే ప్రమాదం

ప్రమాదానికి కారణం లోకో పైలెట్ : రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

దాదాపు ఐదు నెలల తర్వాత ఆంధ్రప్రదేశ్ రైలు ప్రమాదానికి గల కారణాలను రైల్వే మంత్రి అశ్విని వైష్ణ వెల్లడించారు. 29 అక్టోబర్ 2023న ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లా కంటకపల్లి ప్రాంతంలో రెండు ప్యాసింజర్ రైళ్లు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఆ ప్రమాదంలో 14 మంది చనిపోయారు. 50 మందికి పైగా ప్రయాణికులు గాయపడ్డారు. శనివారం రైలు ప్రమాదానికి గల కారణాల గురించి రైల్వే మంత్రి మాట్లాడుతూ, రైలు డ్రైవర్ మరియు కో-డ్రైవర్ తమ మొబైల్ ఫోన్‌లలో క్రికెట్ మ్యాచ్ చూస్తున్నారని చెప్పారు. అదే ఈ ప్రమాదానికి కారణం అని స్పష్టం చేశారు. దేశంలో కొనసాగుతున్న రైలు ప్రమాదాల నేపథ్యంలో 2023లో జరిగిన రైలు ప్రమాదానికి కారణాన్ని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. లోకో పైలట్లు తమ మొబైల్ ఫోన్లలో క్రికెట్ మ్యాచ్ చూడడం వల్లే రైలు ప్రమాదం జరిగిందని మంత్రి వెల్లడించారు. 2023 అక్టోబర్‌లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రైలు ప్రమాదంలో రెండు ప్యాసింజర్ రైళ్లు ఢీకొన్నాయి. ప్రమాద సమయంలో ఒకదానికి లోకోపైలట్, అసిస్టెంట్ లోకో పైలట్ స్మార్ట్‌ఫోన్‌లో క్రికెట్ మ్యాచ్ చూస్తున్నారని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ శనివారం తెలిపారు. కొత్త టెక్నాలజీ వల్ల డ్రైవర్, కో-డ్రైవర్ ఫోకస్ కోల్పోయే అవకాశం ఉండదని రైల్వే మంత్రి తెలిపారు. వారి దృష్టి మరే ఇతర వాటి పైకి వెళ్లినా వెంటనే..సాంకేతికత వారిని అప్రమత్తం చేస్తుందని చెప్పారు. కొత్త టెక్నాలజీ వల్ల లోకో పైలెట్ రైలు కదలికలపై పూర్తి అప్రమత్తంగా ఉండగలడని వివరించారు. రైళ్లలో భద్రత, భద్రతా చర్యలపై తాము మరింత దృష్టి సారిస్తున్నామని రైల్వే మంత్రి తెలిపారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి ప్రమాదానికి గల కారణాలను విశ్లేషించి నిర్మూలించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

గతేడాది ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ప్రమాదంపై సీఆర్ఎస్ (కమీషనర్లు ఆఫ్ రైల్వే సేఫ్టీ) విచారణ జరిపింది. అదే సమయంలో లోకో పైలట్ల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని దర్యాప్తు నివేదిక చెబుతోంది. విచారణ నివేదికను వారు ఇంకా బహిరంగపరచలేదు. అయితే ప్రాథమిక విచారణ అనం తరం రాయ్‌గఢ్ ప్యాసింజర్ రైలు డ్రైవర్, కో-డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలిసింది.

మేం మీ కీలు బొమ్మలం కాదు..

చైనాకు స్పష్టం చేసిన తైవాన్

తైవాన్ : మా విదేశాంగ మంత్రి జోసఫ్ వూని భారత ఆంగ్ల మీడియా ఇంటర్వ్యూ చేస్తే చైనాకు అభ్యంతరం దేనికని తైవాన్ ప్రశ్నించింది. భారత్, తైవాన్ దేశాలు పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనాలో అంతర్భాగాలు కావని ఘాటుగా వ్యాఖ్యానించింది. చైనాకు తాము కీలు బొమ్మలం కాదని స్పష్టం చేసింది. పత్రికా స్వేచ్ఛ భారత్, తైవాన్ రెండు దేశాల ప్రజాస్వామ్యాల్లో ఉన్నదని తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన చేసింది.

అంతేగాక, చైనా పొరుగు దేశాలను వేధించడం మానుకుని, తమ ఆర్థిక వ్యవస్థ కుంగిపోతుండటంపై ఆందోళన చెందాలని తైవాన్ హితవు పలికింది. ఇదిలావుంటే తైవాన్ నేషనల్ డేను ఏ విధంగా కవర్ చేయాలో 2020లో చైనా దౌత్యకార్యాలయం భారత మీడియాకు పాఠాలు చెప్పింది. ఈ

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
04.03.2024

ముకాస రాష్ట్ర కార్యవర్గానికి సన్మానం

కరీంనగర్ బ్యూరో (జనంసాక్షి):మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర సమావేశము గత కొద్ది రోజుల క్రితం హైదరాబాద్లో నిర్వహించారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యవర్గములో అవకాశం పోందిన వారిని ఆదివారం కరీంనగర్ లోని ఓ ఫంక్షన్ హాల్లో వారికి సన్మానం చేసి నియామక పత్రాలు అందజేశారు. కరీంనగర్ జిల్లా నుండి ఉపాధ్యాక్షులుగా కామినేని మధుసుదన్, రాష్ట్ర కార్యదర్శులుగా ఏబూసి శ్రీనివాస్, దూలూరి జగన్మోహన్. అర్గనైజింగ్ సెక్రటరీగా అట్టపల్లి శ్రీనివాస్, మహిళ రాష్ట్ర కార్యదర్శిగా జే. సుమ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పోకల మధు, బొమ్మడి విజయకుమార్, రాజన్న సిరిసిల్లా జిల్లా నుండి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూగురి మహేశ్, కార్యదర్శులుగా గడిల ప్రవీణ్, ఎడ్ల చంద్రశేఖర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహను, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పల ప్రసాద్, జగిత్యాల జిల్లా నుండి రాష్ట్ర . కార్యదర్శిగా పాముల సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎర్రం చందనకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ముస్కు లక్ష్మి నారాయణ,గండ్ల వేణుగోపాల్ లకు నియమకపత్రాలు అందజేయడంతో పాటు శాలువతో ఘనంగా సత్కరించారు.మున్నూరు కాపు జర్నలిస్టు పోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, భాజపా నాయకులు విట్టల్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

మహా శివరాత్రి జాగరణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 3 (జనం సాక్షి):కామారెడ్డి పట్టణంలోని అంగడి బజార్ లో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే మహా శివరాత్రి జాగరణ మహోత్సవం కార్యక్రమం ఏర్పాట్ల సందర్భంగా ఆదివారం భూమి పూజా కార్యక్రమము నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మహా శివరాత్రి జాగరణ మహోత్సవం కార్యక్రమం శివరాత్రి రోజు నిర్వహిస్తున్నామని, కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు హిందూ బంధువులు ఈ జాగరణ మహోత్సవాన్ని విజయవంతం చేయాలనీ అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పుజలు, లింగోద్భవం అన్ని కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. గత సంవత్సరం కన్నా ఎక్కువ సంఖ్యలో జనాలు వచ్చినా ఎవ్వరికీ ఇబ్బందులు కాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు.

శృతి మించుతున్న నేతల బూతుపురాణం

(జనంసాక్షి ప్రతినిధి జగిత్యాల):

ఒకరేమో ఒరేయ్ సాలే అంటడు..మరొకరు రండ అంటడు... ఇంకొకరేమో పికనీకి అంటాడు.. కోసి కారం పెడుతాం... లుచ్చా..తాట తీస్తాం.. పాతిపెడతం. అడ్డంగా నరికేస్తాం.. అంతు చూస్తాం. ఇవి ఇప్పటి రాజకీయ నాయకుల నోట వెలువడే తీట మాటలు. రాజకీయ నాయకులు రోజుకో బూతు పదాన్ని తెచ్చి రాజకీయ ప్రసంగాల్లో చేర్చుతున్నారు రాష్ట్రం లొ గత పది ఏళ్ల నుంచి ఈ రాజకీయ భాష స్వైర విహారం చేస్తుంది. ఒకరిని చూసి ఇంకొకరు మర్యాదస్తుల మధ్య, చట్టసభల్లోనూ, పబ్లిక్ మీటింగులో రెచ్చిపోతున్నారు. ఈ లోకోత్తర సంవాదాన్ని అనుకూల పత్రికలు పతాక శీర్షికలో ప్రచురిస్తున్నాయి. సమాజ హితమే పరమావధిగా పని చేయాల్సిన రాజకీయ నాయకులు పరుష పదజాలంతో భావితరాలకు రాజకీయ భవిష్యత్తును గందరగోళం లోకి నెట్టుతున్నారు. రాజకీయమంటే బూతులు తిట్టుకోవడం కోట్లు కుప్పేసుకోవడం మే ఎజెండా గా మారింది. రాజకీయపరమైన అంశాలను మాట్లాడడం పక్కన పెట్టి బుద్ధి బలాన్ని పాతరేస్తూ ప్రజాహితం మర్చిపోయి తొడలు కొట్టి సవాళ్లు విసురుకుంటున్నారు. రాష్ట్రంలో ఇప్పుడున్న రాజకీయ నాయకుల్లో రాష్ట్రంపై పూర్తిగా అవగాహన ఉన్న నాయకులను వేళ్ళ మీద లెక్కపెట్టొచ్చు. పత్రికా స్వేచ్ఛను నమిలి మింగిన ఓ నాయకుడు రాష్ట్రాన్ని ఆర్థిక నేరగాళ్లతో నింపేశాడు. లక్షలాదిమంది ఆర్థిక దోపిడీదారులతో దండు కట్టి అనేక మోసపూరిత నేరలకు పాల్పడుతుంటే

తప్పును తప్పనిసరిగా చెప్పిన మీడియా ప్రతినిధులను తీరొక్క బాధలకు గురిచేస్తున్నారు . మేధావుల, జర్నలిస్టుల గొంతు నొక్కేశారు. ప్రతి మీడియా సమావేశంలో ఓ అపర భగీరథుడు అని పిలిపించుకునే నాయకుడు జర్నలిస్టులను అవమానపరచకుండా సమావేశాన్ని ముగించిన దాఖలాలు లేవు. చివరికి ఓ సీనియర్ జర్నలిస్టు పేరు సోషల్ మీడియాలో మీ.మ్స్ గా మిగిలిపోయిందంటే ఎస్థాయిలో దాడి జరిగిందో అర్థం చేసికోవచ్చు. దశాబ్దానికి పైగా పండ్లు బిగబట్టి పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టులపై ఇష్టానుసారంగా నోరు పారేసుకున్న నాయకులకు ఏ భాషలొ సమాధానం చెప్పిన తక్కువే.మేధావులు సైతం ఓ మూర్ఖుడు చెప్పే అబద్ధాలు నిజాలుగా రాసే స్థాయికి దిగజార్చడం రాష్ట్రమనగడకే విగాదం కలిగింది. వేల కోట్ల ప్రజాధనం లూటీ చేసిన ఓ రాజకీయ కుటుంబానికి పైనుంచి కింది వరకున్న బ్రోకర్లు దోపిడీ దార్లు ఆ కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్నారు. రాష్ట్రానికి జారగాల్సిన నష్టం జరిగి పోయింది. మేధావి వర్గం ఎందుకు ప్రశ్నించలేదని అడిగే అవకాశం .ఎవరికీ లేదు. రాజ్యాంగంలో ఓటరు పరిణితి చెందకపోతే.. డబ్బు మద్యానికి అలవాటు పడితే ఇలాంటి రాజకీయ నాయకులే రాష్ట్రాన్ని పరిపాలిస్తారనేది రాష్ట్ర ప్రజల ముందున్న దృశ్యం. రాష్ట్రంలో మేధావి వర్గం గోకులంలో సీతల మారిపోయారు. కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లొసుగులు ఉన్నాయి అని ప్రాజెక్టు ప్రారంభం నుంచి సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి తో పాటు ఇతర మీడియా సంస్థలు మేధావులు కూడా తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. కాలేశ్వరం ప్రాజెక్టుకు డిజైన్ వేసిన అపర మేధావి రాష్ట్ర ప్రజలను సెంటిమెంటుతో రెచ్చగొట్టి ఆయన వెనకాల ఉన్న ఆర్థిక నేరగాలని ఉసిగొలిపి ప్రాజెక్టు వ్యతిరేకులను రాష్ట్ర ద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నం చేసి సక్సెస్ అయ్యారు. పంచ్ డైలాగులు అసభ్యకరమైన మాటలతో రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ సాగిన పరిపాలన అసలు రూపం ఇప్పుడిప్పుడే బయట పడుతుంటే అమాయక ప్రజలు నిస్తేజమై చూస్తున్నారు. పిట్ట కథలకు మురిసిపోయిన జనాలకు నెత్తిలో పిడుగు పడిందని ఇప్పుడిప్పుడే అర్థమవుతుంది. కోటి ఎకరాల మాగాణ నా తెలంగాణ ఒకప్పుడు. కోటి స్కాం ల తెలంగాణ నేడు. ప్రజాస్వామ్యంలో ఓటరు పరిణితి చెందక పోవడం పొలిటికల్ లీడర్ల చేతిలో ఉన్న మీడియా సంస్థలు అనుకున్న అబద్ధాలను పతాక శీర్షిక లో అచ్చు వేసుకుని ప్రజలను గందరగోళం లోకి నెట్టితిన్నారు.

అంగన్వాడిల్లో సీసీ కెమెరాలు సరికాదు

నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంగన్వాడి సెంటర్ లో సీసీ కెమెరాలు పెట్టడాన్ని వెంటనే ఉపసంహరిం చుకోవాలని సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్ లో కనీస సౌకర్యాలు లేకపోవడం బాధాకరమని, అంగన్వాడి సెంటర్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి సీసీ కెమెరాలు పెడతామని చెప్పడాన్ని తీవ్రంగా సిఐటియుగా ఖండిస్తుందన్నారు. రాష్ట్రంలో 70 వేల అంగన్వాడి టీచర్లు ఆయాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మూడేళ్ల నుంచి బిల్స్ లేవని, కనీసం పిల్లలకు పెట్టడానికి బియ్యం, గుడ్లు, నూనెలు, ఇవన్నీ పిల్లలకు పౌష్టిక ఆహారం పెడదామంటే అంగన్వాడి సెంటర్లో లేవు కానీ అంగన్వాడి సెంటర్లో సీసీ కెమెరా పెడతానని సీఎం రేవంత్ చెప్పడం సరైనది కాదన్నారు. సిగ్గుమాలిన చర్య ఇలాంటి చర్యలు మానుకోకుంటే ఈ ప్రభుత్వం పైన అంగన్వాడి టీచర్ ఆయాల ఈ పోరాటం ఉధృతం అవుతుందని హెచ్చరించారు.

కేకేను విమర్శిస్తే సహించం

ముస్తాబాద్(జనంసాక్షి):

ముస్తాబాద్ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు. ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ. కనిమేని చక్రధర్ రెడ్డి మాట్లాడుతూ దుబాయిలో జైల్ శిక్ష అనుభవిస్తున్న బాధితులను ఇటీవల విడుదల చేశారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, దానికి ఒత్తసు పలికే కొందరు ఎర్నలిస్ట్ చేస్తున్న ప్రచారల్లో వాస్తవాలు ఏంటి.నిజానికి దుబాయ్ లో శిక్ష అనుభవిస్తున్న బాధితులను విడుదల చేయాలని కేకే మహేందర్ రెడ్డి 2013లోనే దుబాయిలో అడ్వకేట్ అనురాధ తో మాట్లాడుతూ లీగల్ గా ఎలా ఫైట్ చేద్దాం అనే ఆలోచనలు చేస్తూ బాధితులకు న్యాయ పరంగా తనవంతు కృషి తను చేస్తూ బాధిత కుటుంబాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరుగింది.గల్ఫ్ బాధితుల పక్షాన నేపాల్ కి వాళ్ల కుటుంబ సభ్యులతో మాట్లాడి వాళ్ళు 15లక్షలు దాకా డిమాండ్చేయగా.మహేందర్ ఆ ఏర్పాటు ప్రయత్నాల్లో ఉన్నప్పుడు సిరిసిల్ల కు శాసన సభ్యులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న కేటీఆర్ ఒక విలేకరి మిత్రుడు ద్వారాతెలుసుకున్న సమాచారంతో బాధితుల పక్షాన నేపాల్ కు వెళ్లి వాళ్ళకి డబ్బులు ఇచ్చి బయటకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేసింది వాస్తవమే అయినప్పటికీ అది కేటీఆర్ బాధ్యత అనేది కూడా బిఆర్ఎస్ నాయకులు గుర్తు పెట్టుకోవాలి. కేకే మహేందర్ రెడ్డి ఎలాంటి పదవులు ఆశించకుండా ప్రజల కోసమే పనిచేస్తూ సిరిసిల్ల ప్రజలకు తనకు తోచిన సాయం చేస్తూ ఆపదలో ఆదుకుంటూ ప్రజల వెంట ఉంటున్న ఏకైక నాయకుడు ఎవరంటే కేకే మహేందర్ రెడ్డి అలాంటి నాయకుడిని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఇక ఊరుకునే ప్రసక్తే లేదని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి. కొండం రాజిరెడ్డి. గజ్జెల రాజు. దీటీనర్సింలు. రామ్ రెడ్డి రమేష్ . భాను. శేఖర్. మామిండ్ల ఆంజనేయులు. కనమేని శ్రీనివాస్ రెడ్డి. ముచ్చర్ల శ్రీనివాస్. నరేష్. మచ్చ కొండయ్య. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

కృత్రిమ నీటికొరత సృష్టిస్తే ఖబర్దార్

జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మల్యాల సుజిత్ కుమార్

కరీంనగర్ మేయర్, ఎమ్మెల్యేకి హెచ్చరిక

కరీంనగర్ బ్యూరో, మార్చి 03 (జనం సాక్షి) :కరీంనగర్ పట్టణం లో చాలా ప్రాంతాల్లో నీటి సరఫరా ని తగ్గించడం జరిగిందని, ఇది కేవలం తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసే కుట్రలో భాగ మేనని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ ఆరోపించారు. నగరంలో ఆదివారం రోజు కాంగ్రెస్ నాయకులు దొంతి గోపి, కూడల శిరీష్ లతో కలిసి ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ... కరీంనగర్ నగర మేయర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్వార్థపూరితంగా ఆలోచిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేయాలనే ఉద్దేశంతో నగర ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, నగరంలో తాగునీటి సరఫరాని చాలా ప్రాంతాల్లో తగ్గించడం అలాగే స్మార్ట్ సిటీ పనుల్లో చెడిపోయినటువంటి నీటి సరఫరా పైపులని బాగు చేయకపోవడం దీని ద్వారా తాగునీరులో పారిశుద్ధ్య మురుగునీరు కలవడం వీటన్నింటిని బూచిగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజల్లో చులకన చేసే కుట్రను చేస్తున్నారని అన్నారు. అలాగే ఎంపీగా ఉన్నటువంటి బండి సంజయ్ ఏ రోజు కూడా మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కాకుండా నగర ప్రజల సమస్యలను ఏ రోజు కూడా పట్టించుకోకుండా, వాటిపై పర్యవేక్షణ చేయకుండా

తన సోమరితత్వాన్ని ఇంకా కొనసాగిస్తూనే ఇప్పుడు మళ్లీ ఎంపీగా పోటీ చేయడానికి సిద్ధమవుతున్నాడని, ఆయనని ఏమాత్రం కరీంనగర్ ప్రజలు నాయకునిగా ఎన్నుకోవడానికి సిద్ధంగా లేరని తెలిపారు. ఈ బిజెపి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ కరీంనగర్ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే, రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కరీంనగర్ ప్రజలకు త్రాగునీరు సరఫరాని ప్రతిరోజు ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండా ప్రజలతో కలిసి ఉద్యమాన్ని చేస్తామని, అలాగే ముట్టడి కార్యక్రమాలని చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా మేయర్, ఎమ్మెల్యే, ఎంపీ తమ విధులను నిస్వార్థంగా నిర్వర్తించి కరీంనగర్ నగర ప్రజల అందరికీ సమానమైన అభివృద్ధిని అందించాలని హితవు పలికారు.

కష్టపడితే విజయం దక్కుతుంది

జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి దళిత బిడ్డ ఎంపిక

జేఎల్, పీజీటీ, టీజీటీ ఉద్యోగాలను సాధించిన రవీందర్

హుజూరాబాద్, మార్చి 3 (జనంసాక్షి)

:ప్రభుత్వ కొలువు ప్రతీ ఒక్కరి కల. ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడంతో పాటు సమాజంలో గౌరమర్యాదలతో కూడిన ఉద్యోగం, అందుకే ఈ కొలువు సాధించడానికి చాలా మంది ఉద్యోగార్థులు పోటీ పడతారు. అయితే క్రమశిక్షణతో నిరంతరం కష్టపడితే ఎవరికైనా విజయం దక్కుతుందని నిరూపించాడు పేదింటి దళిత బిడ్డ మెట్టుపల్లి రవీందర్. అలుపెరగని విక్రమార్కుడిలా ముందుకు సాగుతూ గురుకుల ల విద్యాసంస్థలో జేఎల్. పీజీటీ, టీజీటీ రాష్ట్ర స్థాయిలో టాప్ 10 ర్యాంకు సాధించి ఉద్యోగాలను పొందాడు. మెట్టుపల్లి మొగిలి కనకలక్ష్మి దంపతుల చిన్న కుమారుడు రవీందర్ పాఠశాల విద్యాభ్యాసాన్ని కమలాపూర్ మండలం అంబాల ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్ విద్యను వరంగల్ ఏవివి కళాశాలలో, వరంగల్లోని ఎల్బి కళాశాలలో డిగ్రీ, పీజీ, హుజూరాబాద్ జనార్దన్ రెడ్డి కళాశాలలో అంబేద్కర్ యూనివర్సిటీలో ఎంఎస్సీ సైకాలజీ, ఎంఏ (పొలిటికల్ సైన్స్), ఎంఏ (హిస్టరీ) విద్యను అభ్యసించారు. పీజీ డిప్లొమా ఇన్ సైకలాజికల్ కౌన్సిలింగ్లో చదివి ఎంఏ పొలిటికల్ సైన్స్లో గవర్నర్ తమిళసై సౌందరరాజన్ చేతుల మీదుగా రెండు బంగారు పతకాలను సైతం అందుకుంటున్నాడు. ప్రస్తుతం హుజూరాబాద్ కోర్టులో సీనియర్ న్యాయవాదిగా పని చేస్తున్న రవీందర్ గురుకుల విద్యాసంస్థలో జేఎల్, పీజీటీ, టీజీటీ ఉద్యోగాలను సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు. గ్రామస్తులు, పలువురు న్యాయవాదులు అభినందిస్తున్నారు. ఉద్యోగం సాధించాలనే స్వయం కృషి, పట్టుదల ముందు పేదరికం అడ్డుకాదని రవీందర్ నిరూపించాడని కొనియాడుతున్నారు.

పోలియోరహిత సమాజాన్ని నిర్మిద్దాం

కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీచైర్ పర్సన్ కనుమల్ల విజయ, కలెక్టర్ పమేలా సత్పతి, మేయర్ సునీల్ రావు

కరీంనగర్ బ్యూరో, మార్చి 03 (జనంసాక్షి) :

ఐదేళ్ల లోపు చిన్నారులకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని, తద్వారా అందరం కలిసి పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దామని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ పేర్కొన్నారు. ఆదివారం కరీంనగర్ లోని మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర మేయర్ వై సునీల్ రావుతో కలిసి జడ్పీ చైర్ పర్సన్ విజయ ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ విజయ, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ... పోలియో వ్యాధిని రూపుమాపేందుకు అందరూ సహకరించాలని పేర్కొన్నారు. పిల్లలందరికీ తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. మూడు రోజులపాటు వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డిప్యూటీ వైద్యాధికారి జువేరియా, డీఐఓ సాజిదా, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా మాస్ మీడియా అధికారి రంగారెడ్డి, మాతా శిశు ఆరోగ్య కేంద్రం సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ నవీన, అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విజిటర్ల షెడ్డును ఆధునీకరించండి:జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.

మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఉన్న విజిటర్ల షెడ్డును ఆధునీకరించాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. ఆదివారం షెడ్డును కలెక్టర్ పరిశీలించి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆసుపత్రికి వచ్చే

రోగుల కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడకుండా ఇందులో షెల్టర్ ఏర్పాటు చేయాలని సూచించారు. బెడ్లు, కుర్చీలు, లాకర్ సదుపాయం కల్పించాలని రాత్రిపూట రోగుల కుటుంబ సభ్యులు ఉండేలా ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. వారం రోజుల్లో ఈ మేరకు చర్యలు తీసుకోవాలని చిన్నపిల్లల వార్డుల్లోకి ఎప్పుడు పడితే అప్పుడు రోగుల కుటుంబ సభ్యులను పంపించవద్దని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రిని నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని పేర్కొన్నారు.

శ్రామిక మహిళా దినోత్సవ సదస్సు జయప్రదం చేయండి..

గోదావరిఖని(జనంసాక్షి):ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యు) పెద్దపెల్లి జిల్లా సమావేశం స్థానిక ఐఎఫ్టీయు కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యు) పెద్దపల్లి జిల్లా అధ్యక్షురాలు కే.జ్యోతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రామిక మహిళలు శ్రమదోపిడీకి, రాజ్యహింసకు వ్యతిరేకంగా చేసిన పోరాటాల ఫలితంగా ఈ నెల 8న స్త్రీలందరికీ విముక్తి ఉద్యమాల దినంగా నమోదైందన్నారు.దీన్ని పాలకులు వేడుకల దినంగా మార్చారన్నారు.ఈ దేశంలో కార్మిక,ఆదివాసి,దళిత, బహుజన మహిళలకు తమ త్యాగాలతో పోరాటాల దినంగా నిలబెడుతున్నారన్నారు.ఈ దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతున్నారని పితృస్వామ్య అణచివేత, కుటుంబ హింస, లైంగిక వేధింపులకు, హిందుత్వ కార్పొరేట్ శక్తుల దోపిడీకి వ్యతిరేకంగా దీర్ఘకాలంగా పోరాడుతున్నారని జ్యోతి పేర్కొన్నారు.ఈ తరుణంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మహిళలపై జరుగుతున్న హింసకు,అత్యాచారాలకు, హత్యలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సందర్భంగా ఈ నెల 6న గోదావరిఖని ఐఎఫ్టీయు కార్యాలయంలో ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యు) పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగే మహిళా సదస్సులో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జ్యోతి పిలుపునిచ్చారు.పీఓడబ్ల్యు జిల్లా నాయకురాలు డి.బుచ్చమ్మ,ఈ.మంగ,కళ్యాణి, శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లపై స్పష్టత ఇవ్వండి

ఎంపీ బండి సంజయ్ ప్రశ్నించారు. ఇవాళ కరీంనగర్ జిల్లా హుజూరాబాద్లో ప్రజాహిత యాత్ర నిర్వహించారు. యాత్రలో భాగంగా పట్టణంలోని పలు వీధుల గుండా తిరిగారు. పలు వార్డుల్లో ఎంపీ ల్యాడ్స్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ బండి సంజయ్ మాట్లాడుతూ పేద ప్రజలకు నియోజకవర్గానికి 3500 ఇండ్లు కట్టిస్తారా? లేదా గత ప్రభుత్వంలో సాదాసీదాగా కట్టిన రెండు పడకల గదులను కేటాయిస్తారా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులు ఎన్ని, ఈ ప్రభుత్వంలో ఎన్ని ఇళ్లను నిర్మించి ఇస్తారని అడిగారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు హామీలను చూసి మోసపోయి ఓటేశామని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒక్క మహాలక్ష్మి పథకం అమలుకే రూ.50,000 కోట్లు అవసరమని, మిగతా ఆరు గ్యారంటీలను అమలు చేయాలంటే రూ.5 లక్షల కోట్లు కావాలని బండి సంజయ్ పేర్కొన్నారు. గత ప్రభుత్వమే రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని దివాళ తీయించిందని, మరి ఆరు గ్యారంటీల అమలుకు డబ్బు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. లోక్సభ ఎన్నికల కోడ్ రాకముందే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్యారెంటీల అమలుకు రేషన్ కార్డులకు లింక్ పెడుతున్నారని ధ్వజమెత్తారు. వంద రోజుల్లో గ్యారెంటీలను అమలు చేయకపోతే ప్రజల చేతిలో పరాభవం తప్పదని హెచ్చరించారు."రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇళ్లను ఏ ప్రాతిపదికన ఇస్తారో ప్రజలకు చెప్పాలి. పేద ప్రజలకు నియోజకవర్గానికి 3500 ఇళ్లు కట్టిస్తారా? లేదా గత ప్రభుత్వంలో సాదాసీదాగా కట్టిన రెండు పడకల గదులను కేటాయిస్తారా? రాష్ట్రంలో ఒక్క మహాలక్ష్మి పథకం అమలుకే రూ.50,000 కోట్లు అవసరం. మిగతా ఆరు గ్యారంటీలను అమలు చేయాలంటే రూ.5 లక్షల కోట్లు కావాలి. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, హామీలను చూసి మోసపోయి ఓటేశామని ప్రజలు భావిస్తున్నారు".

ఐక్య ఉద్యమాలతోనే కాపులకు రాజ్యాధికారం

బీజేపీ రాష్ట్ర నాయకులు విఠల్

కరీంనగర్ బ్యూరో ఫిబ్రవరి 4 (జనంసాక్షి):

ఐక్య ఉద్యమాలతోనే కాపులు రాజ్యాధికారాన్ని సాధించుకోవచ్చని దీనికోసం మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందని బీజేవి రాష్ట్ర నాయకులు విఠల్ అన్నారు. ఆదివారం కరీంనగర్ లోని శుభమంగల్ కన్వెన్షన్ హాల్లో తెలంగాణ మున్నూరు కావు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్రకార్యవర్గ ఆత్మీయ సత్కార కార్యక్రమానికి ఫోరం జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ పటేల్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చింతకుంట విఠల్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో మున్నూరు కావులు పాత్ర కీలకమైందన్నారు. నీరు, నిధులు, నియమాకాలు వస్తాయన్న ఆశతో ఉద్యమాన్ని ప్రాణాలు పణంగా పెట్టి పోరాడితే సాధించుకున్న రాష్ట్రన్ని అదోగతి చేసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కావులు మౌనంగా ఉన్నంత వరకు ఎలాంటి రాజ్యాధికారిన్ని సాధించుకునే పరిస్థితి ఉండదన్నారు. పాలక వర్గాలు కాపుల దగ్గరకు వచ్చి ప్రాధయ వడాల్సిన పరిస్థితి కల్పించలన్నారు. ఎక్కువ జనభా ఉన్న బీసీలు ఎన్నో సార్లు అధికారంలోకి వచ్చే పరిస్థితి ఉన్న అగ్రవర్ణలతో పెద్దరికం వల్ల చేజారిపోయిందన్నారు. ముఖ్యమంత్రి స్థాయి పద వులను కూడా వదులుకున్న సందర్భలు ఉన్నాయని మున్నూరుకావులు ఇదే తరహాలో ఐక్యంగా ఉంటే రానున్న మూడేళ్లలో బలమైన శక్తిగా మారే అవకాశం

ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వాల శ్రీనివాస్ మాట్లాడుతూ... సామాజిక చైతన్యాన్ని తీసుకచ్చినప్పుడే కావులు బలవడుతారని, కావులను మరో ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. ఐక్యంగా

తొలి విజయం కోసం గుజరాత్

అగ్రస్థానంపై కన్నేసిన ఢిల్లీ

మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) రెండో సీజన్‌లో మూడు మ్యాచ్‌లు ఆడి హ్యాట్రిక్ ఓటములు నమోదుచేసిన గుజరాత్ జెయింట్స్ తొలి విజయం కోసం పడరాని పాట్లు పడుతోంది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ వైఫల్య ప్రదర్శనలతో విసుగు తెప్పిస్తున్న ఆ జట్టు.. నేడు ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. మరో రెండు రోజుల్లో టోర్నీ ఢిల్లీకి షిఫ్ట్ కాబోతున్న నేపథ్యంలో గుజరాత్‌కు బెంగళూరులో ఇదే ఆఖరి మ్యాచ్. చిన్నస్వామి స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో గుజరాత్ సారథి బెత్ మూనీ టాస్ గెలిచి మొదట ఫీల్డింగ్ ఎంచుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ మొదట బ్యాటింగ్‌కు రానుంది. పాయింట్ల పట్టికలో గత సీజన్ మాదిరిగానే అట్టడుగున ఉన్న గుజరాత్‌కు ఈ సీజన్‌లో ఢిల్లీతో ఇదే తొలి మ్యాచ్. కాగా రెండో సీజన్‌లో భాగంగా ఆడిన తొలిమ్యాచ్‌లో ఓడినా తర్వాత పుంజుకున్న ఢిల్లీ.. వరుసగా రెండు మ్యాచ్‌లలో గెలిచి నేడు హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తోంది. పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉన్న ఆ జట్టు ఈ మ్యాచ్‌లో గెలిస్తే అగ్రస్థానాన్ని కైవసం చేసుకోవచ్చు. షఫాలీ వర్మ, మెగ్‌లానింగ్, అలీస్ క్యాప్సీలు మంచి టచ్‌లో ఉండగా రోడ్రిగ్స్ తడబడుతోంది. ఆల్ రౌండర్ మరిజన్నె కాప్ ఆ జట్టు విజయాలలో కీలకపాత్ర పోషిస్తోంది. ఈ మ్యాచ్‌లో గెలిచి ఢిల్లీలోకి అడుగుపెట్టాలని క్యాపిటల్స్ ప్రణాళికలు రచిస్తోంది.

చరిత్ర సృష్టించిన ఆస్ట్రేలియా టీనేజర్..

వరుసగా రెండో ట్రోఫీ అతడిదే

ఆస్ట్రేలియా టీనేజర్ అలెక్స్ డి మినౌర్, మెక్సికన్ ఓపెన్‌లో చరిత్ర సృష్టించాడు. వరుసగా రెండో ఏడాది కూడా ట్రోఫీ విజేతగా నిలిచాడు. దాంతో, 2012 తర్వాత మెక్సికన్ ఓపెన్ ట్రోఫీని నిలబెట్టుకున్న తొలి ఆటగాడిగా మినౌర్ రికార్డు నెలకొల్పాడు. మెక్సికోలోని అకాపుల్కోలో ఆదివారం జరిగిన ఫైనల్లో మూడో సీడ్ ఆటగాడైన మినౌర్ తన తడాఖా చూపించాడు. వరుస సెట్లలో ఆధిపత్యం చెలాయించిన ఆసీస్ కుర్రాడు.. కాస్పెర్ రూడ్‌పై 6-4, 6-4తో విజయం సాధించాడు. దాంతో, మెక్సికన్ ట్రోఫీని రెండు సార్లు ముద్దాడిన నాలుగో ఆటగాడిగా మినౌర్ రికార్డుల్లోకెక్కాడు. 'అకాపుల్కో నాకు రెండో ఇల్లుతో సమానం. నిరుడు నా ప్రదర్శనతో నిరాశకు గురయ్యా. అయితే.. ఏడాది తర్వాత మళ్లీ ఇక్కడకు వచ్చి టైటిల్ నిలబెట్టుకున్నా. ఇది నిజంగా గొప్ప ఫీలింగ్' అని మినౌర్ తెలిపాడు.

నిరుడు భారీ సుడిగాలి మెక్సికో సిటీని అతలాకుతలం చేసింది. ఆ నగరంలో తీవ్ర ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఏకంగా 52 మంది ప్రాణాలు కోల్పయారు. దాంతో, నిర్వాహకులు మెక్సికన్ ఓపెన్‌ను రద్దు చేశారు. కానీ, తమ ప్రజల ముఖాల్లో సంతోషం చూసేందుకు టోర్నీ నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. చివరకు వాళ్లు అనుకున్నట్టుగానే టోర్నీ బాగా సక్సెస్ అయింది. ఫైనల్లో ఓడిన కాస్పర్ రూడ్ తొలి ఏటీపీ 500 టైటిల్‌ను మిస్ అయ్యాడు.

90 ఏండ్ల జైలుశిక్ష

రేప్ కేసులో ఎన్‌బీఏ ఆటగాడికి రషీద్ బైర్డ్‌కు కోర్టు సంచలన తీర్పు

ఎప్రముఖ నటుడు, అమెరికాలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన నేషనల్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ (ఎన్‌బీఏ) లో ఆడిన మాజీ ఆటగాడు రషీద్ బైర్డ్‌కు లాస్ ఏంజెల్స్ కోర్టు షాకిచ్చింది. సెలబ్రిటీ ముసుగులో పలువురిపై అత్యాచారానికి పాల్పడ్డ కేసులలో అతడికి 90 ఏండ్ల జైలు శిక్ష విధిస్తూ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మూడున్నరేండ్లుగా పోలీసుల కస్టడీలోనే ఉన్న రషీద్‌కు తాజాగా జైలు శిక్ష ఖరారైంది.

ఎన్‌బీఏలో లాస్ ఏంజెల్స్ డి-ఫెండర్స్ తరఫున 2008-2009 సీజన్‌లో ఆడిన ఈ 39 ఏండ్ల మాజీ ఆటగాడు.. అదే ఏడాది విల్ ఫెరెల్ నటించిన బాస్కెట్‌బాల్ కామెడీ చిత్రం 'సెమీ ప్రో'లో నటించాడు. లాస్ ఏంజెల్స్ తరఫున 22 మ్యాచ్‌లు ఆడిన రషీద్.. ఓ మహిళతో సెలబ్రిటీ అన్న ముసుగులో ముందు నమ్మకస్తుడిగా నటించి తర్వాత తనను లైంగికంగా వేధించాడని, పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డట్టు ఫిర్యాదులో పేర్కొంది. 2005లో వాషింగ్టన్‌లో రషీద్ తనపై లైంగికదాడికి పాల్పడ్డట్టు బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. ఈ కేసులో అతడు 2010లో ఒకసారి అరెస్ట్ కూడా అయ్యాడు. ఆ తర్వాత 2019లో మరో మహిళను లైంగికంగా వేధించినట్టు ఫిర్యాదు రావడంతో లాస్ ఏంజెల్స్ పోలీసులు అతడిని 2020లో కస్టడీలోకి తీసుకున్నారు. సుదీర్ఘకాలం విచారణ జరిగిన ఈ కేసులో ఎట్టకేలకు లాస్ ఏంజెల్స్ కోర్టు ఇటీవలే విచారణను పూర్తిచేసి అతడికి 90 ఏండ్ల జీవిత ఖైదు ఖరారుచేసింది.

పంత్ రీఎంట్రీ కన్ఫమ్ చేసిన దాదా

టీమిండియాతో పాటు ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్యాన్స్‌కు భారత క్రికెట్ జట్టు మాజీ సారథి సౌరవ్ గంగూలీ గుడ్‌న్యూస్ చెప్పాడు. 15 నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై పూర్తిస్థాయిలో కోలుకున్న యువ వికెట్ కీపర్ రిషభ్ పంత్ త్వరలోనే రీఎంట్రీ ఇవ్వనున్నాడన్న విషయాన్ని దాదా స్పష్టం చేశాడు. మరో రెండురోజుల్లోనే పంత్.. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో ఫిట్‌నెస్ టెస్టుకు హాజరుకానున్నాడని.. అది క్లీయర్ అయితే రాబోయే సీజన్‌లో అతడి రోల్‌పై క్లారిటీ వస్తుందని దాదా అన్నాడు.

ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్‌కు డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా ఉన్న గంగూలీ శనివారం ఓ జాతీయ పత్రికతో మాట్లాడుతూ... 'రోడ్డు ప్రమాదం నుంచి దాదా పూర్తిస్థాయిలో కోలుకున్నాడు. మార్చి 5న అతడు ఎన్‌సీఏలో ఫిట్‌నెస్ టెస్టుకు హాజరుకావాల్సి ఉంది..' అని అన్నాడు. మార్చి 22 నుంచి ఐపీఎల్-17 మొదలుకావాల్సి ఉండగా ఈ సీజన్‌లో పంత్ కేవలం బ్యాటింగ్‌కే పరిమితమవుతాడా..? లేక వికెట్ కీపింగ్ కూడా చేస్తాడా..? అన్నదానిపై ఇంకా క్లారిటీ లేదు. అయితే ఈ విషయంలో కూడా అతడి ఫిట్నెస్ టెస్టు తర్వాతే స్పష్టత వస్తుందని గంగూలీ అన్నాడు.

'ముందైతే పంత్‌ను ఫిట్‌నెస్ టెస్టు క్లీయర్ చేయనివ్వండి. ఆ తర్వాతే అతడు సారథిగా ఉంటూ బ్యాటర్‌గా బరిలోకి దిగుతాడా..? లేక వికెట్ కీపింగ్ చేస్తాడా..? అన్నదానిపై మాకు స్పష్టత వస్తుంది. పంత్ ఇప్పుడిప్పుడే పూర్తిస్థాయిలో కోలుకుంటుండగా అతడిని వచ్చీ రావడంతోనే అదనపు బాధ్యతలు పెట్టి ఒత్తిడికి గురిచేయడం సరికాదు. అతడికి సుదీర్ఘమైన కెరీర్ ఉంది. దానిని దృష్టిలో పెట్టుకుని మేం నిర్ణయం తీసుకుంటాం. మా జట్టు (ఢిల్లీ క్యాపిటల్స్)లో కుమార్ కుషాగ్ర, రికీ భుయ్, షై హోప్, ట్రిస్టన్ స్టబ్స్‌ల రూపంలో వికెట్ కీపర్లు ఉన్నారు..' అని తెలిపాడు. ఇదిలాఉండగా ఐపీఎల్-17 తొలి విడత షెడ్యూల్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్ తొలి మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. మార్చి 23న ఈ మ్యాచ్ జరగాల్సి ఉంది. పంత్ రీఎంట్రీ మ్యాచ్ ఇదే అవనుందని వార్తలు వస్తున్నాయి.

గాల్లోకి ఎగిరి సిక్సర్‌ను అడ్డుకుంది..

మహిళల ప్రీమియర్ లీగ్ రెండో సీజన్‌ను విజయంతో ఆరంభించిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మళ్లీ డీలా పడింది. వరుసగా ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ చేతిలో పరాజయం పాలైంది. శనివారం చిన్నస్వామి స్టేడియంలో ఆతిథ్య జట్టు 7 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడింది. అయితే.. ఈ మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ శ్రేయాంక పాటిల్ తన అద్భుత ఫీల్డింగ్‌తో ఆకట్టుకుంది. సోఫీ డివైన్ వేసిన ఆరో ఓవర్లో ఆఖరి బంతికి ముంబై ఓపెనర్ హేలీ మాథ్యూస్ మిడాన్‌లో భారీషాట్ ఆడింది. అందరూ ఆ బంతి సిక్సర్ వెళ్లింది అనుకున్నారు. కానీ, పరుగెత్తుతూ వెళ్లిన శ్రేయాంక సిక్సర్ వెళ్లాల్సిన ఆ బంతిని ఒంటి చేత్తో అడ్డుకుంది. అయితే.. బ్యాలెన్స్ తప్పిపోయి కింద పడే సమయంలో తెలివిగా బంతిని మైదానంలో పడేసింది. దాంతో, మాథ్యూస్ నమ్మశక్యంకానట్టు షాక్‌లో ఉండిపోయింది. ప్రస్తుతం ఆ వీడియో ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది.

ఆ ఇద్దరి పోరాటంతో..

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ జట్టు ఏ దశలోనూ భారీ స్కోర్ దిశగా సాగలేదు. మూడో ఓవర్లోనే దేంజరస్ స్మృతి మంధానా(9)ను ఇసీ వాంగ్ వెనక్కి పంపింది. ఆ తర్వాత వచ్చిన సబ్భినేని మేఘన(11), సోఫీ డివైన్(9)లను సీవర్ బ్రంట్, ఇషాక్ వెనక్కి పంపారు. 33 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయిన ఆర్సీబీని అలీసా పెర్రీ(44), జార్జియా వరేహమ్(27)లు ఆదుకున్నారు.

మనీశ్ మల్హోత్రాతో కలిసి డ్యాన్స్ చేసిన

జాన్వీ కపూర్, సారా అలీఖాన్

అపర కుబేరుడు ప్రముఖ పారిశ్రామిక వేత్త ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ -రాధికా మర్చంట్‌ల ప్రీ వెడ్డింగ్ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. గుజరాత్‌లోని జామ్‌నగర్ వేదికగా జరుగుతున్న ఈ వేడుకల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయి సెలబ్రిటీలు హాజరయ్యారు. అయితే ఈ వేడుకల్లో స్టార్స్ అందరూ డ్యాన్స్‌లు చేస్తూ అతిథుల్లో జోష్ నింపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఖాన్ త్రయం (అమీర్ ఖాన్, సల్మాన్ ఖాన్, షారుఖ్ ఖాన్) నాటు నాటు పాటకు స్టెప్పులేసిన జోష్ నింపారు. అలాగే బాలీవుడ్ జంట దీపికా పదుకొణె, రణ్‌వీర్ సింగ్‌లు కూడా డ్యాన్స్ చేసి అలరించారు. ఇదిలావుంటే తాజాగా బాలీవుడ్ యువ కథానాయికలు జాన్వీ కపూర్, ఖుషీ కపూర్, అనన్య పాండే, సారా అలీఖాన్ కలిసి డ్యాన్స్ చేశారు. షారుఖ్ ఖాన్, అమితాబ్ బచ్చన్ నటించిన ఐకానిక్ మూవీ 'కభీ ఖుషీ కభీ గమ్'లోని 'బోలె చూడియాన్ బోలే కంగనా' పాటకు ఈ నలుగురు కలిసి డ్యాన్స్ చేశారు. ఇక వీరు డ్యాన్స్ చేస్తుండగా.. మధ్యలో ప్రముఖ బాలీవుడ్ ఫ్యాషన్ డిజైనర్ మనీశ్ మల్హోత్రా వచ్చి కాలు కదపడం విశేషం. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

ఇది సామాన్యుల కథ..

ఎమోషనల్‌గా 'షరతులు వర్తిస్తాయి

కీడా కోలా ఫేమ్ టాలీవుడ్ యువ నటుడు చైతన్య రావు, భూమి శెట్టి ప్రధానపాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. ఈ సినిమాకు కుమార స్వామి (అక్షర) దర్శకత్వం వహిస్తుండగా.. స్టార్ లైట్ స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్‌పై శ్రీలత, నాగార్జున సామల, శ్రద్ధ, శ్రీకుమార్ గుండా తదితరులు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా మార్చి 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ వేగం పెంచారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు 'పన్నెండు గుంజాల' సాంగ్, టీజర్ విడుదల చేయగా.. ప్రేక్షకుల వద్ద నుంచి మంచి ఆదరణ లభించింది. ఇప్పుడు తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఈ దేశంలో ఉన్న ఎనభై శాతం సామాన్యుల కథనే మన ఈ సినిమా అన్న డైలాగ్‌తో ట్రైలర్ మొదలవుతుంది.. కరీంనగర్ జిల్లాలో ఓ మధ్య తరగతి కుటుంబానికి చెందిన చిరంజీవి (చైతన్య రావు) తల్లి, తమ్ముడు, చెల్లి బాధ్యతలను భుజానికి ఎత్తుకొని బ్రతుకుతుంటాడు. అయితే అదే ప్రాంతానికి చెందిన విజయశాంతితో చిరంజీవికి పెళ్లి అవుతుంది. ఈ క్రమంలోనే అనుకోకుండా చిరంజీవి ఒక బిజినెస్‌లో మోసపోతాడు. అయితే చిరంజీవి మోసపోయిన బిజినెస్ ఏంటి. ఈ ప్రమాదం నుంచి చిరంజీవి ఫ్యామిలీ ఎలా బయటపడింది అనే కథాంశంతో ఈ సినిమా వస్తుంది. దిగువ మధ్యతరగతి కుటుంబ జీవితాల ఆధారంగా వచ్చి.. ఫుల్ ఎమోషనల్‌గా సాగిన ఈ ట్రైలర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.

'ఆ ఒక్కటీ అడక్కు' మ్యూజికల్ ప్రమోషన్

టాలీవుడ్ హీరో అల్లరి నరేష్ నటిస్తున్న తాజా చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. ఈ సినిమాకు మల్లి అంకం దర్శకత్వం వహిస్తుండగా.. ఫరియా అబ్దుల్లా కథనాయికగా నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మ్యూజికల్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ ఓ మేడం ఐయామ్ వెయిటింగ్ ఫర్ యూ అంటూ సాగే ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. పూర్తి పాటను మార్చి 04న రిలీజ్ చేయనున్నట్లు ప్రకటించారు. చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక ఈ సినిమాను నిర్మిస్తుండగా.. వెన్నెల కిషోర్, జామీ లివర్, వైవా హర్ష, అరియానా గ్లోరీ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు రచయిత - అబ్బూరి రవి, ఎడిటర్ - చోటా కె ప్రసాద్, డోప్ - సూర్య, సంగీత దర్శకుడు -గోపీ సుందర్, ఆర్ట్ డైరెక్టర్ - జె కె మూర్తి, సహ నిర్మాత - భరత్ లక్ష్మీపతి, దర్శకుడు- మల్లి అంకం. మార్చి 22 న ఈ సినిమా విడుదల కానుంది.

భర్తను మళ్లీ ఫాలో చేస్తున్న నయనతార

స్టార్ కపుల్స్ నయనతార, విగ్నేష్ శివన్ విడిపోతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయినా విషయం తెలిసిందే. రీసెంట్‌గా నయనతార తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ నుంచి విగ్నేష్ శివన్‌ని అన్ ఫాలో చేయడంతో వీరిద్దరు విడాకులు తీసుకోబోతున్నారని ప్రచారం జరిగింది. అయితే ఈ రూమర్స్‌కు తాజాగా చెక్ పెడుతూ నయనతార తిరిగి విఘ్నేశ్‌ను ఫాలో అవుతుంది. అలాగే, విఘ్నేశ్ ఆమె ఫొటోను ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేశారు. దీంతో ఈ వ్యవహారానికి ముగింపు పడింది. ఇక సాంకేతిక లోపం వల్ల ఇలా జరిగినట్లు సమాచారం. నయనతార, విగ్నేష్ శివన్‌లు ఏడేళ్లపాటూ ప్రేమించుకుని పెద్దల అంగీకారంతో 2022 జూన్‌లో పెళ్లి చేసుకున్నారు. ఇక పెళ్లికంటే ముందే సరోగసి ద్వారా ఇద్దరు పిల్లలకు తల్లి దండ్రులు అయ్యారు.

హిలేరియస్‌గా 'ప్రేమలు'

రీసెంట్‌గా మలయాళంలో బ్లాక్ బస్టర్ అయిన తాజా చిత్రం ప్రేమలు. హైదరాబాద్ బ్యాక్ డ్రాప్‌తో తీసిన ఈ మూవీ రూ.11 కోట్ల బడ్జెట్‌తో వచ్చి కేవలం 15 రోజుల్లోనే రూ.80 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇక ఈ సినిమాను తెలుగులో టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు రాజమౌళి కుమారుడు ఎస్.ఎస్ కార్తికేయ విడుదల చేస్తున్నారు.

తెలుగులోకి 'మంజుమ్మెల్ బాయ్స్'

మలయాళ సినీ ఇండస్ట్రీ ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉంది. ఈ నెలలో హ్యాట్రిక్ బ్లాక్‌బస్టర్లతో కళకళలాడుతోంది. ఇప్పటికే 'ప్రేమలు', 'భ్రమయుగం' వంటి సినిమాలతో బ్యాక్ టూ బ్యాక్ హిట్లు కొట్టిన మాలీవుడ్ తాజాగా మరో బ్లాక్ బస్టర్ అందుకుంది. గతవారం మలయాళంలో విడుదలైన చిత్రం 'మంజుమ్మెల్ బాయ్స్'. సర్వైవర్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ మూవీ ఫిబ్రవరి 22న విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. కేవలం రూ.5కోట్ల బడ్జెట్‌తో వచ్చిన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.55 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇదిలావుంటే.. తాజాగా ఈ చిత్రం తెలుగులోకి రాబోతుంది. ప్రస్తుతం ఈ సినిమా తెలుగుకు సంబంధించి డబ్బింగ్ కార్యక్రమాలు జరుగుతున్నాయని సమాచారం. ఇక ఈ మూవీని మార్చి 15న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. చిదంబర్ పీ పొదువల్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో శోభన్ షాహిర్ తో పాటు, శ్రీనాథ్ బాసి, బాలు వర్గీస్, గణపతి ఎస్, జూనియర్ లాల్, దీపక్, అరుణ్ ఇంకా అభిరాం ప్రధాన పాత్రల్లో నటించారు. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 2006లో తమిళనాడు కొడైకెనాల్‌లోని గుణ గుహలలో జరిగిన వాస్తవ సంఘటన ఆధారంగా రూపొందించబడింది. ఒక ఫ్రెండ్స్ గ్యాంగ్ గుణ గుహలను సందర్శించడానికి వెళ్లగా ఆ గ్యాంగ్‌లో ఒకరు ప్రమాదవశాత్తూ లోయలో పడిపోతాడు. అయితే అతడిని కాపాడేందుకు అతని స్నేహితులు చేసిన రెస్క్యూ ఈ సినిమా స్టోరీ. అప్పట్లో సంచలనం సృష్టించిన ఈ ఘటనపై సినిమా రావడంతో ప్రేక్షకులు కాసులు వర్షం కురిపిస్తున్నారు.

ప్రభాస్ కల్కి 2898 ఏడీ

గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ నటిస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ కల్కి 2898 ఏడీ. సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్ వీడియో నెట్టింట వైరల్ అవుతూ.. వ్యూస్ పంట పండి స్తోంది. తాజాగా ఈ సినిమా ట్రైలర్ అప్‌డేట్‌కు సంబంధించిన పుకారు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. లేటెస్ట్ టాక్ ప్రకారం ఏప్రిల్ మొదటి వారంలో కల్కి 2898 ఏడీ ట్రైలర్‌ను లాంఛ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. దీనిపై అధికారిక రావాల్సి ఉంది.

ఈ చిత్రంలో దీపికా పదుకొనే , దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. లెజెండరీ బాలీవుడ్ యాక్టర్ అమితాబ్ బచ్చన్‌తోపాటు కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సిల్వర్ స్క్రీన్‌పై ప్రభాస్-రాజేంద్రప్రసాద్ కాంబినేషన్ తొలిసారి కావడం విశేషం. రాజేంద్రప్రసాద్ మరి ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నారన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్, గ్లింప్స్ వీడియో నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది.

ఇప్పటికే లాంఛ్ చేసిన కల్కి 2898 ఏడీ టీజర్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో హాట్ టాపిక్‌గా మారుతోంది. ఈ చిత్రాన్ని 2024 మే 9న విడుదల చేస్తునన్నారు మేకర్స్. వైజయంతీ మూవీస్ బ్యానర్‌లో వచ్చి ట్రెండ్ సెట్టర్స్‌గా నిలిచిన జగదేకవీరుడు అతిలోక సుందరి, మహానటి సినిమాలు ఇదే రోజు రిలీజైన విషయం తెలిసిందే.

మరి సేమ్ డేట్‌న రిలీజవుతుండటంతో కలెక్షన్లు ఎలా ఉండబోతున్నాయంటూ తెగ ఎక్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నారు అభిమానులు. ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్లు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు కల్కి 2898 ఏడీ రైడర్స్ (యూనిఫార్మ్‌డ్ విలన్ ఆర్మీ) కాస్ట్యూమ్స్ మేకింగ్, అసెంబ్లింగ్ వీడియో సినిమాపై నెట్టింట వైరల్ అవుతున్నాయి.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
04 మార్చి 2024

టీయూజేఎస్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన ఎంఎం రహమాన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న కోర్ కమిటీ సభ్యులు

ఎంఎం రహమాన్ (అధ్యక్షులు)

ఎండీ మునీర్ (ఉద్యమ జర్నలిస్టుల సంఘం ప్రధాన సలహాదారులు)



కందుకూరి రమేశ్‌బాబు (ఉపాధ్యక్షులు)

పసునూరి రవీందర్ (ఉపాధ్యక్షులు)

సాధిక్ పాషా (ఉపాధ్యక్షులు)

కాజీపేట నరేందర్ (జాయింట్ సెక్రెటరీ)

ఏ.శ్రీకాంత్ (జాయింట్ సెక్రెటరీ)

సప్తగిరి (జాయింట్ సెక్రెటరీ)

టి.రమేశ్‌బాబు (ప్రధాన కార్యదర్శి)

పి.సురేశ్ (ఢిల్లీ ప్రతినిధి)

సీహెచ్.జనార్దన్(జాయింట్ సెక్రెటరీ)

అబ్బాస్ (ఆర్గనైజింగ్ సెక్రెటరీ)

యాటకర్ల మల్లేశ్ (కోశాధికారి)

సుమబాల, జాయింట్ సెక్రెటరీ/మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్

ఉద్యమ స్ఫూర్తితో.. ఉద్యమ జర్నలిస్టుల సంఘం ముందుకు..

యువ జర్నలిస్టులతో కలిసి హక్కులు, సంక్షేమం కోసం కృషి

- టీయూజేఎస్ కోర్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు
- నూతన కార్యవర్గం ఏర్పాటు.. అధ్యక్షుడిగా ఎంఎం రహమాన్, ప్రధాన కార్యదర్శిగా టి.రమేష్‌బాబు
- చీఫ్ అడ్వైజర్‌గా ఎండి మునీర్, ఢిల్లీ ప్రతినిధిగా పి.సురేష్
- మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా బి.సుమబాల ఎన్నిక
- మహాత్మాగాంధీ హౌజింగ్ సొసైటీ ఏర్పాటుకు తీర్మానం

హైదరాబాద్ బ్యూరో, మార్చి 3 (జనంసాక్షి) : అన్నివర్గాల జర్నలిస్టులకు ప్రత్యామ్నాయ శక్తిగా తెలంగాణ ఉద్యమ జర్నలిస్టు సంఘం (టీయూజేఎస్) ఆవిర్భవించిందని, రాబోయే రోజుల్లో పాత్రికేయుల వృత్తికి గౌరవం పెంచేవిధంగా ఈ సంఘం పనిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు ఎంఎం రహమాన్ ఉద్ఘాటించారు. తెలంగాణ ఏర్పడిన పదేళ్లలో ఉద్యమ జర్నలిస్టులు ప్రభుత్వపరంగా ఎలాంటి గుర్తింపునకు నోచుకోలేకపోయారని, ఆనాటి ఉద్యమ స్ఫూర్తితో యువ జర్నలిస్టులను కలుపుకొని వారి హక్కులు, సంక్షేమం కోసం తమ సంఘం పనిచేస్తుందని స్పష్టం చేశారు. వచ్చే రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పురస్కరించుకుని జర్నలిస్టుల ప్రతిభా పాటవాలను ప్రపంచానికి చాటే పలు కార్యక్రమాలతో ముందుకెళ్తూ.. ఉద్యమ జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఈ సంఘాన్ని మరింత విస్తృతం చేయాలని తీర్మానించినట్టు పేర్కొన్నారు.

ఇటీవలే ఏర్పడిన తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం (టీయూజేఎస్) నూతన కార్యవర్గం ఏర్పాటైంది. హైదరాబాద్ నగరం నాంపల్లిలోని టీజీఓస్ కార్యాలయంలో ఆ సంఘం కోర్ కమిటీ సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. టీయూజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంఎం రహమాన్, ప్రధాన కార్యదర్శిగా తాటికొండ రమేశ్ బాబు, కోశాధికారిగా యాటకర్ల మల్లేశ్, ఉపాధ్యక్షులుగా కందుకూరి రమేశ్ బాబు, సాదిక్ పాషా, పసునూరి రవీందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాయింట్ సెక్రటరీలుగా కాజీపేట నరేందర్, జనార్దన్, బి సుమబాల, సప్తగిరి, ఏ.శ్రీకాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అబ్బాస్ ఎన్నికయ్యారు. ఉద్యమ జర్నలిస్టుల సంఘం ప్రధాన సలహాదారుగా ఎండి మునీర్, ఢిల్లీ ప్రతినిధిగా పి.సురేష్‌ను కార్యవర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. అలాగే న్యాయ సలహాదారులుగా బార్ కౌన్సిల్ సభ్యులు బన్నూరు కొండారెడ్డి, హైకోర్టు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ ను సంఘం నియమించుకుంది.

'నమస్తే' నోటీసులపై ఖండన

తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలంగా వ్యవహరించిన కందుకూరి రమేశ్ బాబుకు నమస్తే తెలంగాణ యాజమాన్యం వంద కోట్ల రూపాల పరువు నష్టం దావా వేస్తూ నోటీసులు పంపడాన్ని టీయూజేఎస్ నూతన కార్యవర్గం ఖండించింది. ఉద్యమ పత్రికగా చెప్పుకునే నమస్తే తెలంగాణ సాటి ఉద్యమకారుడి భావ ప్రకటనా స్వేచ్ఛను హరించే ప్రయత్నం చేయడం సరికాదని పేర్కొంది. సదరు నోటీసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని కార్యవర్గం డిమాండ్ చేసింది. ఈ విషయంలో కందుకూరి రమేశ్‌బాబుకు, నోటీసులు ఎదుర్కొన్న మిగితా జర్నలిస్టులందరికీ పూర్తిగా మద్దతునివ్వాలని పిలుపునిచ్చింది.

మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా సుమబాల

తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా బి.సుమబాల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహిళా జర్నలిస్టులను యూనియన్‌లోకి ఆహ్వానిస్తున్నట్టు పేర్కొన్న ఆమె.. అన్ని అంశాల్లో వారికి పూర్తి మద్దతుగా ఉంటామని తెలిపారు. మహిళా జర్నలిస్టుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూనే అన్ని కార్యక్రమాల్లో వారి భాగస్వామం ఉండేలా కృషి చేస్తామని చెప్పారు.

టీయూజేఎస్ సభ్యత్వం షురూ..

ఉద్యమ జర్నలిస్టుల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం రోజున ప్రారంభించగా.. తొలి సభ్యత్వాన్ని ప్రధాన కార్యదర్శి రమేష్‌బాబు అధ్యక్షుడు రహమాన్‌కు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు చేపట్టనున్నట్టు ప్రధాన కార్యదర్శి టి.రమేష్‌బాబు వెల్లడించారు. ఉమ్మడి జిల్లా యూనిట్‌గా సభ్యత్వ కార్యక్రమం కొనసాగించాలని, కన్వీనర్, కో కన్వీనర్లను నియమించాలని సమావేశంలో తీర్మానించారు.

కోర్ కమిటీలో కీలక నిర్ణయాలు

జర్నలిస్టుల వృత్తి గౌరవం పెంచే లక్ష్యంతో అడుగేసిన టీయూజేఎస్ కోర్ కమిటీ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు జరిగాయి. అందరి అభిప్రాయాల మేరకు భవిష్యత్ కార్యాచరణను నిర్దేశించుకుంది. ఉద్యమ కాలంలో పనిచేసిన జర్నలిస్టులతో పాటు వృత్తిలో చురుగ్గా పనిచేస్తున్న పాత్రికేయులందరినీ కలుపుకొని కార్యాచరణను ప్రకటించింది. జర్నలిస్టులపై దాడులను ఎదుర్కోవాలని, వృద్యాప్య పెన్షన్, ఇతర సౌకర్యాలు వంటి అంశాలను సమావేశంలో సుదీర్ఘంగా చర్చించింది. ఇప్పటివరకు వివిధ కారణాలతో మృతిచెందిన జర్నలిస్టుల కుటుంబాల జాబితాను రూపొందించి తగిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలని తీర్మానించింది. వీటితో పాటు రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా మహత్మాగాంధీ హౌజింగ్ సొసైటీని ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

ఉచిత బస్సు ప్రయాణం ఎట్లుందీ?

- ఆర్టీసీ బస్సులో ప్రయాణికులతో పొన్నం ముచ్చట్లు
- త్వరలోనే మరో వెయ్యి బస్సులు వస్తున్నాయ్
- హామీలన్నీ నెరవేరుస్తాం : మంత్రి పొన్నం

హైదరాబాద్, మార్చి 3 (జనంసాక్షి) : ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ఎట్లుందని మహిళా ప్రయాణికులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ నుండి మహబూబ్ నగర్ వెళ్తుండగా ఆర్టీసి బస్సులో ఆకస్మికంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రయాణించారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులతో ముచ్చటించారు. నారాయణపేట్ బస్సులో వెళ్తున్న ప్రయాణికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నందిగామ నుండి షాద్‌నగర్ వరకు ఆయన బస్సు ప్రయాణం చేశారు. మంత్రి వెంట దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూధన్‌రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు అందుతున్న ఉచిత ప్రయాణం గురించి, ఆదా అవుతున్న డబ్బులు తదితర వివరాలు మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం వచ్చిన 90 రోజుల్లోపు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఆర్టీసి లో ఉచిత ప్రయాణం, 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ, 500 కే గ్యాస్ , 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి హామీలు నెరవేర్చిందన్నారు. ఇదే నెలలో ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభిస్తున్నామని ప్రయాణికులతో తెలిపారు. బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులు పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే మరో వెయ్యి కొత్త బస్సులు వస్తున్నాయని ఎవరికి ఇబ్బందులు ఉండవని హామీ ఇచ్చారు. ఆర్టీసి కండక్టర్ తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. బాండ్స్ అమలు చేస్తున్నామని త్వరలోనే పీఆర్సీ అమలుకు చర్చిస్తున్నామని, ఆర్టీసి లో ఉద్యోగ నియామకాలు చేపడుతున్నామని తెలిపారు.

పర్యావరణ సమతుల్యత లోపిస్తే మానవ మనుగడ ఉండదు

- అందరూ బాధ్యతగా మెలగాలి
- అటవీ, పర్యావరణం, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్ బ్యూరో, మార్చి 3 (జనంసాక్షి) : పర్యావరణ సమతుల్యత లోపిస్తే మానవ మనుగడ అసాధ్యమని అటవీ, పర్యావరణం, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా అటవీ, పర్యావరణం, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ రాష్ట్ర ప్రజలకు తన సందేశాన్ని ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న పర్యావరణ మార్పులను దృష్టిలో పెట్టుకుని, వన్యప్రాణుల మనుగడ, రక్షణ చర్యలపై అవగాహన కల్పిస్తూ ప్రతీ యేటా మార్చి 3 న ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం జరుపుకుంటున్నామని, సాంకేతిక అభివృద్ధి, కొత్త ఆవిష్కరణలను వన్యప్రాణుల రక్షణ కోసం వాడాలనే సంకల్పంతో ఈ యేడు ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని (వరల్డ్ వైల్డ్ లైఫ్ డే) జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. జీవ వైవిధ్యం, అన్ని ప్రాణుల మనుగడే సమతుల్యమైన ప్రకృతికి జీవనాధానమని, అభివృద్ధి పేరిట అడవులు, ఇతర జంతుజాలం పట్ల మనుషుల వైఖరిలో విపరీతమైన మార్పులు వస్తున్నాయని తెలిపారు. దీంతో వన్యప్రాణుల మనుగడపై తీవ్ర ఒత్తిడి చోటు చేసుకుంటోందని, మనతో పాటు రానున్న తరాలకు కూడా నివాసయోగ్యమైన పరిసరాలు కావాలంటే అన్ని జీవరాసుల మనుగడ, సహజీవన సూత్రాన్ని కొనసాగించాలని సూచించారు. జంతువులు, పక్షులు, వృక్ష జాతులతో కూడిన పర్యావరణ రక్షణ అందరి సంకల్పం కావాలని పేర్కొన్నారు. మనుషులు, జంతువుల మధ్య సంఘర్షణ పెరుగుతోందని, జంతు ఆవాసాల్లో మనుషుల చొరబాట్ల వల్లే ఈ సమస్య వస్తోందని, దీనిని వీలైనంతగా తగ్గించటం మనందరిపైనున్న బాధ్యతని తెలిపారు. మనుషుల నిర్లక్ష్యంతో జరుగుతున్న అటవీ అగ్ని ప్రమాదాలను నివారించాలని సూచించారు. అటవీ మార్గాల్లో ప్రయాణాల్లో ప్రతీ ఒక్కరూ అప్రమత్తతతో వ్యవహ రించాలని, ఎండాకాలం జంతువులు, పక్షుల నీటి వసతికి వీలైనంతగా అందరూ సహకరించాలని కోరారు. అటవీ నేరాల అదుపుకు, వన్యప్రాణుల వేట, స్మగ్లింగ్ నివారణకు ప్రతీ ఒక్కరూ ప్రభుత్వ యంత్రాంగానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పర్యావరణ సమతుల్యత, జంతుజాలం, మనుషుల జీవనం పరస్పర ఆధారాలని, ఇందులో ఏ ఒక్కటి లోపించినా మిగతా వాటి జీవనంపై ప్రభావం పడుతుందన్న విషయాన్ని అందరూ గ్రహించాలని, బాధ్యతగా మెలగాలని ఆకాక్షించారు.

7న రాజన్న సిరిసిల్ల జిల్లాలో సీఎం రేవంత్ పర్యటన

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి3 (జనంసాక్షి) : ఈ నెల 7 న సిరిసిల్ల, వేములవాడల్లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస అన్నారు. ఆదివారం సాయంత్రం సీఎం సభ స్థలిని జిల్లా కలెక్టర్, ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి అయన పరిశీలించరు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ నెల 7 న సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల వేములవాడలో పర్యటిస్తారని, వేములవాడలో జరుగనున్న మహా శివరాత్రి జాతర సందర్భంగా 7 న స్వామి వారికి సిఎం పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు.ధార్మిక, కార్మిక క్షేత్రల అభివృద్ధి మా ధ్యేయమన్నారు.విద్య, వైద్యం, రోడ్లు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని, ముంపు గ్రామాలలో ఉపాధి కోసం పరిశ్రమల కోసం ప్రత్యేక దృష్టి సారించి,రాజన్న సిరిసిల్ల జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సిద్దంగా ఉన్నమన్నారు. ఉమ్మడి జిల్లాలోని మంత్రుల సహకారంతో ముందుకు వెళ్తామన్నారు.

నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ

జోగిపేట్/ఆందోల్, మార్చి 3 (జనంసాక్షి) : బాలల జీవితం నిండుగా, సంపూర్ణంగా కొనసాగేందుకు రెండు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఆదివారం సంగారెడ్డి జిల్లాలోని జోగిపేట ఏరియా ఆసుపత్రిలో జ్యోతి ప్రజ్వలన చేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్న పిల్లలకు చుక్కల మందు వేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పుడే పుట్టిన పిల్లల నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు, తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని పిలుపునిచ్చారు. పోలియో డ్రాప్స్ వేసేందుకు మొబైల్ టీంలు ట్రాన్సిట్ పాయింట్లలో చుక్కల మందు పంపిణీ జరుగుతుందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ద్వారా ప్రతి ఇంట్లో ఉన్న చిన్నపిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. బస్టాండ్ లో, రైల్వే స్టేషన్లో పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి పోలియో చుక్కలను వేయాలని వైద్యధికారులను మంత్రి ఆదేశించారు.అనంతరం, ఎంఆర్ఎఫ్ సంస్థ తన సి ఎస్ ఆర్ ఫండ్స్ నుండి అందించిన 3 అంబులెన్స్ లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ జేడీ సుధీర, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా వైద్యాధికారి గాయత్రి, డి ఐ ఓ శశాంక్, డి సి హెచ్ సంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య,ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రమేష్, ఎంఆర్ఎఫ్ ప్రతి నిధులు బివియన్ పాటిల్, షిబు శ్యామ్, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేదరికాన్ని జయించి.. ఉద్యోగం సంపాదించి..

బాసర, మార్చ్ 03(జనం సాక్షి) : బాసర మండలంలోని సాలాపూర్ గ్రామానికి చెందిన వాగ్మారే గంగాధర్ పేదరికం జయించి వ్యవసాయ కుటుంబం నుంచి ఉస్మానియా అధ్యాపకుడిగా ఉద్యోగం సాధించి మొదటి ప్రయత్నంలోనే రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించారు.గ్రామీణ నైపథ్యం కలిగిన యువకుడు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి భౌతిక శాస్త్రంలో పీహెచ్డీ పట్టాను సాధించాడు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గురుకుల ఫలితాల్లో డిగ్రీ కళాశాల అధ్యాపకుడిగా నియమితులయ్యారు. అదేవిధంగా జూనియర్ లెక్చరర్ గా సైతం ఉద్యోగాన్ని సంపాదించారు. విద్యను అభ్యసిస్తూనే పార్ట్ టైం ఉద్యోగాన్ని సైతం చేశారు. మొదటి ప్రయత్నంలోనే రెండు ఉద్యోగాలు సంపాదించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.లక్ష్యసాధనకై నిరంతరంగా శ్రమిస్తే విజయం సాధించొచ్చని నిరూపించారు.వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చి ఉన్నత ఉద్యోగాన్ని సాధించడం గర్వకారణంగా ఉందని తెలిపారు. మిత్రులు శ్రేయోభిలాషులు గ్రామస్తులు అభినందించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105